జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం, 03 మార్చి 2025 | సంపుటి: 17 | సంచిక: 359 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , ఫాల్గుణ మాసము , ఉత్తరాయణము , శిశిర రుతువు, సూర్యోదయం : 06:33 AM , సూర్యాస్తమయం : 06:29 PM. దిన ఆనందాది యోగము : మాతంగ యోగము , ఫలితము: వాహన లాభం ,పెద్దల దర్శన భాగ్యము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

నేడు ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు

తెలంగాణలో ఇటీవలె ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరిగింది. ఎప్పటిలాగే ఈసారి కూడా ఎన్నికలను బ్యాలెట్ పేపర్ విధానంలో నిర్వహించిన విషయం తెలిసిందే. తెలంగాణలో రెండు టీచర్స్, ఒక గ్రాడ్యుయేట్ స్థానానికి ఎన్నిక నిర్వహించారు. ఈ ఓట్ల లెక్కింపు మార్చి3న ప్రారంభం కానుంది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ

మిగతా1 2లో..

బాబ్లీ నుంచి నీటి విడుదల

సుప్రీం ఆదేశాల మేరకు నీటిని వదిలిన మహారాష్ట్ర

బాబ్లీ ప్రాజెక్టు నుంచి నీరు విడుదల అయింది. తెలంగాణ నీటి అవసరాల కోసం మహారాష్ట్రలో గోదావరి నదిపై నిర్మించిన బాబ్లీ ప్రాజెక్టు గేట్లను శనివారం తెరిచారు. మహారాష్ట్ర, తెలంగాణ మధ్య కుదిరిన ఒప్పందం మేరకు

మిగతా 2లో..

ఎట్టి పరిస్థితుల్లోనూ రెస్క్యూ ఆపరేషన్ ఆపకండి

ఈ ఘటనను కేస్ స్టడీగా తీసుకొని పురోగతి సాధించాలి

మృతదేహాలను తీసేంతవరకు శ్రమించాలి

సహజ సంఘటనపై ప్రభుత్వంపై బురద చల్లడం సరైనది కాదు

మృతుల కుటుంబాలకు ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటాం

మీడియా సమావేశంలో రేవంత్ రెడ్డి

రెస్క్యూ ఉన్నత అధికారులతో సీఎం సమీక్ష సమావేశం

టన్నెల్ వద్ద సందర్శించి పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి

ఏజెన్సీలకు కొన్ని సూచనలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి

నాగర్ కర్నూల్ మార్చ్ 2 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమల పెంట సమీపంలోని ఎస్ఎల్బీసీ టన్నల్లో గత నెల 22వ తేదీన సొరంగం ప్రదేశం వద్ద ఆదివారం సాయంత్రం సందర్శించి, ఉన్నత అధికారులతో మంత్రులతో కలిసి సొరంగం లోపల వెళ్లి అన్ని కోణాల్లో పరిశీలిస్తూ, ఉన్నత రెస్క్ బృందాలతో ఘటనకు సంబంధించి అన్ని విషయాలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. అనంతరం సొరంగం వద్ద ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశంలో ఘటనకు సంబంధించి అన్ని కోణాల్లో జరిగిన ఘటనపై ఉన్నత ఎన్ డి ఆర్ ఎఫ్ ,జిఎన్ఆర్ఐ , 11 ఏజెన్సీల ఉన్నత అధికారులు జరిగిన సంఘటనపై సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. సమీక్షలో భాగంగా ఎన్ డి ఆర్ ఎఫ్ ఆర్మీ ఎన్ జి ఆర్ ఐ వివిధ ఏజెన్సీ ప్రతినిధులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సొరంగంలో రెస్క్యూ ఆపరేషన్ ఆపకూడదని ఆదేశించారు, మధ్యలో వెళ్ళిపోతే ఇన్ని ఏజెన్సీలను రప్పించడం సాధ్యం కాదని కేంద్ర ప్రభుత్వం సహాయంతో ఇన్ని ఏజెన్సీలో వచ్చి ఈ సొరంగంలో రెస్క్యూ చేస్తున్నారని వివరించారు. ఈ ఘటనకు సంబంధించి అన్ని ఏజెన్సీల అధికారులు దీని కేస్ స్టడీగా తీసుకుంటూ ఈ ఆపరేషన్లో పురోగతి సాధించాలని సంబంధిత ఏజెన్సీ అధికారులకు సూచించారు. సొరంగంలో జరిగిన ఘటనపై అన్ని కోణాల్లో సహాయక చర్యల గురించి ఆలోచించి, మృతదేహాలను వెలికి తీసేంతవరకు విశ్రమించకూడదని పేర్కొన్నారు.

మిగతా 12లో..

పాలమూరును పసిడి పంటల జిల్లాగా మారుస్తా

చదువుతో పాటు సంస్కారాన్ని ఇచ్చింది వనపర్తి

వనపర్తి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టే విధంగా అభివృద్ధి

ఐదేళ్ల క్రితం వనపర్తిలో గెలిచిన ఎమ్మెల్యే రాజకీయాలను కలుషితం చేశారు

వాళ్లకిహౌబిడ్డలు చలాకీ కాల్చి వాత పెట్టాలి

తెలంగాణలో మోడీ రెండు బోడి ఉద్యోగాలు ఇచ్చారు

పాలమూరును పసిడి పంటల జిల్లాగా మారుస్తా

వనపర్తి బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి

ప్రజల్లోకి టిఆర్ఎస్ నేతలు వస్తే నిలదీయండి

కేటీఆర్, హరీష్ సంస్కారహీనంగా మాట్లాడుతున్నారు

మార్చి 31 లోగా రైతు భరోసా జమ పూర్తి చేస్తాం

ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి లోగా స్వయం ఉపాధి పథకాలకు 6,000 కోట్లు

తెలంగాణ రైజింగ్ ను కెసిఆర్ కుటుంబం అడ్డుకోలేదు

వనపర్తి సభలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క

నిరంతరం మహిళల సాధికారిక పట్ల ఆలోచిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క

వనపర్తి ప్రతినిధి, మార్చి 02(ప్రజా జ్యోతి):

పాలమూరు ప్రాజెక్టులు అన్ని పూర్తి చేసి పాలమూరు పసిడి పంటల జిల్లాగా మారుస్తా అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి నియోజకవర్గం పాలిటెక్నిక్ మైదానంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ వనపర్తి తో నాకు అనుబంధం ఉంది.. వనపర్తి నాకు చదువుతో పాటు సంస్కారాన్ని ఇచ్చింది..హౌవనపర్తి నుంచి సర్వం నేను నేర్చుకున్న.. రాజకీయాల్లో నేను రాణించడం లో వనపర్తి పాత్ర ఉంది..వనపర్తి ప్రాంతంలో ఎన్నటికి తెగిపోని బంధం నాది..హౌవనపర్తి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టే విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా..హౌ తెలంగాణ రాష్ట్రంలో వనపర్తికిహౌప్రత్యేక గుర్తింపు ఉంది.ఐదేళ్ల క్రితం వనపర్తి లో గెలిచిన ఎమ్మెల్యే రాజకీయాలను కలుషితం

- మిగతా 2లో

పుట్టినిల్లు మనుగడకై కార్మిక సంఘాల ఆరాటం!

-కనుమరుగు అవ్వద్దనే తాపత్రయం

-డైరెక్టర్ పి అండ్ పి కి వినతులు

-కార్మికులను బదిలీ చేయవద్దంటూ సూచనలు

-జెకె 5 ఓసి కొనసాగించలంటున్న నేతలు!

-పూసపల్లి ఓసిని త్వరితగతిన ప్రారంభించాల్సిందేనని డిమాండ్

-మార్చి 31తో జెకె5 ఓసి బంద్!

-కార్మికులను కాపాడుకునే పనిలో సంఘాలు

-ఇల్లందు కనుమరుగు అవ్వనివ్వమంటున్న నేతలు

-సియం దృష్టికి తీసుకెళ్లైనా ఇల్లందు కాపాడుతామని ధీమా

-యాజమాన్యం ఎలా స్పందిస్తుందోనన్న ఉత్కంఠ!

ఇల్లందు, మార్చి 2, ప్రజాజ్యోతి:

1886లో బొగ్గు పుట్టిన ఇల్లందు నేడు భూగర్భ గనులు, ఉపరితల గనులు లేక చరిత్ర నుంచి కనుమరుగయ్యే ప్రమాదం వచ్చిందనే చెప్పొచ్చు. ఒకప్పుడు పదుల సంఖ్యలో భూగర్భ గనులతో 10వేలకు పైగా కార్మికులతో కళకళలాడిన ఇల్లందు ఏరియా నేడు చరిత్ర పుట్టల్లోకి ఎక్కే పరిస్థితి నెలకొంది. ప్రస్తుతానికి ఇల్లందు ఏరియాకు ఉన్న జెకె 5 ఓసి సైతం మార్చి 31తో బంద్ కావడం కొంత బాధపడాల్సిన విషయమే. పూసపల్లి ఓసి కోసం గత అధికారుల మాదిరిగా ప్రస్తుత అధికారులు అంతలా ఆసక్తి చూపడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. గత కొన్ని నెలల క్రితం పూసపల్లి ఓసికి ఒకేఒక్క

మిగతా 12లో..

ఉగాది నుంచి గద్దర్ అవార్డులు

ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వెల్లడి

కళాకారులను, వాగ్గేయకారులను తమ ప్రభుత్వం ఎప్పుడూ గౌరవిస్తూనే ఉంటుందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన భక్త రామదాసు జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. గానం అనేది అందరికీ వచ్చే భాగ్యం కాదన్న భట్టి విక్రమార్క మధుర గాయకులుగా ఉన్నందుకు గర్వపడాలని అన్నారు. ఉగాదికి గద్దర్ పేరిట ప్రభుత్వం సినీ కళాకారులకు

మిగతా 12లో..

రెండున్నర సంవత్సరాల్లో మామునూరు విమానాశ్రయం పూర్తి చేస్తాం

- కేంద్ర మంత్రి కె. రామ్మోహన్ నాయుడు

చరిత్రాత్మకమైన ఓరుగల్లు పట్టణానికి విమాన సేవలను ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోంది- కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి

2 మార్చి 2025 :

వరంగల్ (మామునూరు) ఎయిర్‌పోర్టు క్లియరెన్స్ శుభవార్తను తెలంగాణ రాష్ట్ర ప్రజలతో పంచుకోవడం సంతోషంగా ఉందని, భూసేకరణ పూర్తయిన రెండున్నరేళ్లలో నిర్మాణం పూర్తి చేస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ కె. రామ్మోహన్ నాయుడు అన్నారు. వరంగల్ ఎయిర్‌పోర్టుకు క్లియరెన్స్ రావాలన్నది ఇక్కడి ప్రజల చిరకాల వాంఛ అని, తన హయాంలో ఇది జరగడం సంతోషంగా ఉందని అన్నారు. కవాడిగూడలోని కేంద్ర ప్రభుత్వ సముదాయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి తో పాటు రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కె. రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ వరంగల్ ఎయిర్‌పోర్టు గతంలో ఆసియాలోనే అతిపెద్ద ఎయిర్‌పోర్టుగా ఉండేది అని,

మిగతా 12లో..

మయావతి సంచలన నిర్ణయం

ఆకాశ్ ఆనంద్‌ను పార్టీ పదవుల నుంచి తొలగింపు

బహుజన సమాజ్ పార్టీ చీఫ్ మయావతి సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన మేనల్లుడు, బీఎస్పీ జాతీయ సమన్వయకర్త అయిన ఆకాశ్ ఆనంద్‌ను ఆ బాధ్యతల నుంచి తప్పించారు. గతంలో ఇదే ఆకాశ్ ఆనంద్‌ను తన రాజకీయ వారసుడిగా మాయావతి ప్రకటించిన విషయం తెలిసిందే. కానీ, తాజాగా ఆమె తీసుకున్న నిర్ణయం ఆ పార్టీతో పాటు దేశ

మిగతా 12లో..

ఉత్తరాఖండ్‌లో సంభవించిన హిమపాతం

మంచు గుట్టల్లో నిరంతర రెస్క్యూ

ఉత్తరాఖండ్‌లో మంచు తుఫాన్‌లో చిక్కుకుపోయిన వారిని కాపాడే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. తెల్లవారుజామున భారీగా మంచు కురుస్తున్న సమయంలో అవలాంచ్ కారణంగా దేశంలోని మొట్టమొదటి గ్రామం మాణా సమీపంలోని మంచు కొండల్లో 55 మంది చిక్కుకుపోయారు. వీళ్లంతా బార్డర్ రోడ్స్ ఆర్గనైజేష్ కోసం పనులు చేస్తున్న కార్మికులే. వారిని

మిగతా 12లో..

ఈనెల 6న మంత్రివర్గ సమావేశం

- ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పంపిణీపై చర్చ
- బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులపై సమీక్ష
- బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రణాళిక
- పలు కీలక అంశాలపై చర్చించే అవకాశం

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 6న సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగనుంది. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. ముఖ్యంగా బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదంపై ప్రధానంగా సమాలోచనలు జరగనున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించేందుకు రెండు ప్రత్యేక బిల్లులను ఆమోదించనున్నట్లు సమాచారం. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లు.. అలాగే.. విద్య, ఉద్యోగాల్లో బీసీ రిజర్వేషన్ల కోసం మరో బిల్లు తీసుకురానున్నట్లు పేర్కొంటున్నారు. ఈ రెండు బిల్లులను కేబినెట్ ఆమోదించనున్నారు. అదే విధంగా, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేందుకు మరో బిల్లును కూడా మంత్రివర్గం ఆమోదించే అవకాశం ఉంది. బీసీ రిజర్వేషన్ల బిల్లులు అసెంబ్లీలో ఆమోదం పొందిన అనంతరం ముఖ్యమంత్రి సహా మంత్రివర్గ సభ్యులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రతిపక్ష నేతలతో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలవాలని ప్రభుత్వం యోచిస్తోంది. అలాగే, రాష్ట్రంలో నిర్వహించిన రెండో విడత కులగణన సర్వే ఫలితాలను

మిగతా 12లో..

సిటీ బస్సుల్లో క్యూ ఆర్ కోడ్ స్కానింగ్‌తో ప్రయాణం

తెలంగాణ ఆర్టీసీ కీలక నిర్ణయం

తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో అందరని కాదు కానీ.. కొంత మంది కండక్టర్స్ చిల్లరకొట్టుడు వ్యవహారం మొత్తం వ్యవస్థకే మచ్చ తీసుకొస్తోంది. ఎవరైనా బస్సు ఎక్కి పెద్ద నోటు ఇస్తే.. చిల్లర ఉన్నా లేదూ అన్నట్టు అత్యవసర ప్రయాణం చేసేవారినీ నిర్దాక్షణ్యంగా బస్సులోంచి కిందికి దింపేసే ఘటనలు కోకొల్లలు. కొంత మంది కండక్టర్స్ చిల్లర వ్యవహారం వల్ల ఆర్టీసీ అభాసుపాలవుతోంది. కొంత మంది కండక్టర్స్ చిల్లర లేకపోతే.. టికెట్ వెనకాల తర్వాత ఇస్తామంటూ రాసి ఇస్తుంటారు. కొంత మంది కండక్టర్స్ ప్రమేయం లేకుండా.. తమ దిగాల్సిన స్టాప్ రావడంతో హడావుడిగా దిగేస్తుంటారు. దీంతో చిల్లర తీసుకోవడం మరిచిపోతుంటారు. కొంత మంది ప్రయాణికులు ఆయా బస్సు డిపోల దగ్గర వెళ్లి మిగిలిన చిల్లర తీసుకున్న సందర్భాలున్నాయి. ఒక్కో సారి ప్రయాణికులు.. మరోసారి కండక్టర్స్ వల్ల చిల్లరకు పెద్ద ప్రాబ్లెమ్ అవుతోంది. ఒక్కోసారి కండక్టర్స్ దగ్గర నిజంగానే చిల్లర ఉండవు. ఇలాంటి సందర్భాల్లో ఈ

మిగతా 12లో..

సంపాదకీయం

సవాలక్ష కొర్రీలతో రైతులు ఆగం

రకరకాల వాగ్దానాలు..రకరకాల పథకాలు...రైతులను ఆదుకునేందుకు మద్దతు ధరలు..ఇలాంటి ప్రకటనలతో ప్రభుత్వాలు ప్రకటనలు గుప్పించి అధికారంలోకి వస్తున్నా..అన్నదాతల విషయంలో ఏ ప్రభుత్వం కూడా ముందుచూపుతో వ్యవహరించడం లేదు. దీనికంతటికి ఈ దేశంలో సమగ్ర వ్యవసాయ విధానం లేదు. ఏ పంటలు పండించాలి..ఏ పంటలు ఎగుమతి చేయాలన్న దానిపై పాలకులకు అవగాహన లేకుండా పోతోంది. రైతుల నుంచి సమాచారం వచ్చినా పట్టించుకోవడం లేదు. ప్రధానంగా మనదేశంలో వరి,గోధుమ, జొన్నలు లాంటి తృణధాన్యాలతో పాటు, వాణిజ్య పంటలకు కూడా అవకాశం ఉంది. మన నేతలు అన్ని పంటలకు అనువుగా ఉన్నాయి. ప్రధానంగా వాణిజ్య పంటలను విపరీతంగా పండించే ఛాన్స్ ఉంది. మిర్చి, పసుపు, పత్తి, అల్లం వెల్లుల్లి లాంటి పంటలను కూడా ఎగుమతులు చేసేలా పండించుకునే వీలుంది. రైతులు చెమటోడ్చి ఈ పంటలను ఏటా పండిస్తూనే ఉన్నారు. అయినా పంటల దిగుబడి రాగానే మద్దతు ధరల పేచీ..ఎగుమతుల విధానంలో పేచీ...ఇలా సవాలక్ష కొర్రీలతోరైతులను ఆగం చేస్తున్నారు. ఇంతెందకు ఇటీవల ఎపిలో మిర్చి పండించిన రైతులకు ప్రభుత్వాలు చుక్కలు చూపుతున్నాయి. తెలంగాణలో మిర్చితో పాటు పత్తి, పసుపు పంటలకు సకాలంలో గిట్టుబాట ధరలు రావడం లేదు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ గురించి కబుర్లు చెబుతున్న సిఎం చంద్రబాబు నాయుడు మిర్చి సేకరణ విషయంలో పూర్తిగా విఫలం అయ్యారు. తెలంగాణలోనూ అదే పరిస్థితి. పండించిన పంటలను కొనుగోలు చేసి, పేదలకు తక్కువ ధరలకు అమ్మడం కూడా ఓ రకంగా ఆదుకోవడమే అవుతుంది. ఎగుమతులను పెంచుకోవడం ద్వారా రైతులకు అండగా నిలవవచ్చు. కానీ అలా జరగడం లేదు. రూపాయికే కిలో బియ్యం ఇస్తున్న ప్రభుత్వం ఈ దండగమారి పథకాన్ని ఎత్తేయడం లేదు. ఉపాధిహామీతో పనికిరాని పనులు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. ఉచిత పథకాలతో కూలీలు కూడా దొరకడం లేదని సుప్రీం జడ్జి వ్యాఖ్యానించినా మొద్దు నిద్ర వీడడం లేదు. తమ భద్రతకు వేలకోట్లు ఖర్చు చేస్తున్న నాయకులు రైతుల కోసం మాత్రం బిచ్చం వేసినట్లుగా వ్యవహరిస్తున్నారు. తాజాగా ఎపిలో మిర్చి రైతులు గిట్టుబాటు ధరలు లేక ఆందోళన చెందుతున్నారు. తెలంగాణలో కూడా ఇప్పుడు మిర్చి బాగా పండింది. నిజానికి వ్యవసాయాధారిత పరిశ్రమలను పెట్టి పంటలను కొనుగోలు చేసి, మిర్చి పౌడర్‌ను తక్కువ ధరలకు ప్రజలకు అందించవచ్చు. దీంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. మార్కెట్లో డబ్బు చెలామణి అవుతుంది. ప్రభుత్వం, ప్రైవేట్ రంగంలో ప్రోత్సాహకాలతో పంటలను అమ్మించే ప్రయత్నం చేయవచ్చు. దిగుమతులు తగ్గించి, ఎగుమతులు పెంచితే విదేశీ మారకం పెరగగలదు. కానీ అలా చేయడం లేదు. ఎపిలో పీకల్లోతు కష్టాల్లో ఉన్న మిర్చి రైతులను బేషరతుగా ఆదుకోవడానికి బదులుగా కేంద్ర ప్రభుత్వం అనేక ఆంక్షలు పెట్టడం, రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూడడం కూడా తప్పే. ఇలాంటి సందర్భంలో ఎలా ఆదుకోవాలన్న ఆలోచన లేకుండాపోతోంది. లక్షల రూపాయలు పెట్టుబడి పెడితేగాని మిర్చి సాగు సాధ్యం కాదు. నారు నాటినప్పటి నుండి పంట చేతికివచ్చేంతవరకు మిర్చి రైతుది దినదిన గండం బతుకే! చీడ, పీడలు, తెగుళ్ల బెడద ప్రతిరోజూ వెంటాడుతున్నది. వీటన్నింటిని అధిగమించి యార్డు దాకా తెచ్చిన సరుకుకు నామమాత్రపు ధర కూడా పలకకపోతే సాగు చేసిన రైతు పరిస్థితి ఏమిటన్న ఆలోచన చేసేదెవరు. ఆదుకోవాలని కోరితే పండిన పంటలో పావు వంతే కొంటామనడం ఏ విధమైన ఊరడంపో అర్థం కాదు. మిగిలిన పంటను ఎవరికి అమ్ముకోవాలన్నది వారే చెబితే బాగుండేది. గత ఏడాది గరిష్టంగా క్వింటాకు 28 వేల రూపాయలు ధర పలికితే, ఇప్పుడు కేవలం 11,781 రూపాయల రేటు ఎలా నిర్ణయించారు. దీనికి ప్రాతిపదిక ఏమిటన్నద ఇపాలకులు వివరించాలి. అది కూడా నెలరోజుల వరకే కొంటామని చెప్పడం మరీ దారుణం. ఈ తరహా విధానాలు మిర్చి రైతాంగానికి పెనుశాపంగా మారాయి. కేంద్ర ప్రభుత్వం మద్దతుగా ప్రకటించిన 11,781 రూపాయలను ప్రామాణికంగా తీసుకుని గత ఏడాది ధరలతో పోలిస్తే ఎకరాకు రెండు లక్షల రూపాయల నష్టం వస్తుందని రైతులు లెక్కలు వేసి చెబుతున్నారు. ఇంత ఘోరంగా పరిస్థితులు ఉంటే, రాష్ట్రంలో ఏ రైతు కూడా కష్టాల్లో లేరని ఉభయ సభల నుద్దేశించి చేసిన ప్రసంగంలో గవర్నర్ చేత రాష్ట్ర ప్రభుత్వం చెప్పించడం మరీ దారుణం! ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో నెలకొన్న వాస్తవ పరిస్థితులను ప్రభుత్వం గుర్తించాలి. తక్షణం నాఫెడ్, మార్క్‌ఫెడ్‌లను రంగంలోకి దించి రైతాంగం కోరుతున్నట్లు క్వింటాకు కనీసం 20 వేల రూపాయల చొప్పున చెల్లించి, మొత్తం పంటను కొనుగోలు చేయాలి. అన్ని రకాల షరతులను ఎత్తివేయాలి. దీనికోసం అవసరమైతే కలిసివచ్చే శక్తులను కలుపుకుని కేంద్రంపై ఒత్తిడి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం కావాలి. పాలక కూటమికి రాజకీయంగా ఇబ్బంది అనుకుంటే రైతులను, అన్ని రాజకీయ పార్టీలను సమీకరించి కేంద్రం వద్దకు వెళ్లాలి. ఢిల్లీ పాలకుల మెడలు వంచి మిర్చి రైతులకు న్యాయం జరిగేలా చూడాలి. ఒకసారి రైతు ఈ ధరకు పావు వంతు సరుకును అమ్మిన తరువాత మిగిలిన సరుకుకు ఎంత ధర పలుకుతుందో తెలియంది కాదు. ట్రేడర్లు అంతకన్నా తక్కువకే కొంటారు తప్ప ధరలు పెంచరు. నెలరోజుల గడువు ముగిసిన తరువాత మార్కెట్‌కు వచ్చే సరుకు పరిస్థితి ఏమిటన్న ఆలోచన కూడా చేయరంటే...వీరికి పంటలపై ఎలాంటి అవగాహన ఉందో తెలుసుకోవచ్చు. ఉదయం లేచింది మొదలు మార్కెట్ ఎకానమి సూత్రాలను వల్లించే కేంద్ర ప్రభుత్వ పెద్దలకు మార్కెట్ ఒడిదుడుకులు, పంటల గురించి అవగాహన లేదనుకోవాలి. లాభాల పంటను, రైతులకు నష్టాల మంటను మిగల్చడం కాక మరోటి కాదు. ఆర్థికంగా రాష్ట్రం అనేక కష్టాలు ఎదుర్కుంటుంటే వర్కింగ్ కేపిటల్‌ను ఏర్పాటు చేసుకోవాలనడం, ఖర్చులో సగభాగాన్ని రాష్ట్రమే భరించాలని కేంద్రం షరతులు పెట్టడం మరింత దుర్మార్గం. ఇంత నిర్దయగా కేంద్రం వ్యవహరించినా, రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు పెదవి విప్పడానికి సైతం సిద్ధపడకపోవడం బాధాకరం! తెలుగు ప్రజల ఆత్మగౌరవ నినాదంతో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ తీరు, రైతులను ఆదుకనేలా లేదు. సొంతంగా పంటల కొనుగోలు విధానాలు అవలంబించాలి. గుంటూరు మిర్చి యార్డు నుండి చైనా, శ్రీలంక, బంగ్లాదేశ్, ఇండోనేషియా, థారులాండ్‌లకు మిర్చి ఎగుమతులు అత్యధికంగా జరుగుతాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం నుండి 1.79 లక్షల టన్నుల మిర్చిని చైనా దిగుమతి చేసుకుంది. వీటి విలువ 4,123 కోట్ల రూపాయలు! అయితే, అమెరికాతో అంటకాగే విధానాల్లో భాగంగా చైనాతో పాటు పలు ఇతర దేశాలకు చేసే ఎగుమతులపై కేంద్ర ప్రభుత్వం అనేక ఆంక్షలు పెట్టింది. ఫలితంగా ఎగుమతుల మార్కెట్ భారీ స్థాయిలో క్షీణించి, నిల్వలు పేరుకుపోయాయి. రైతాంగం ఆందోళన నేపథ్యంలో చైనాతో ఆర్డర్లను పునరుద్ధరించడానికి రాష్ట్ర మార్కెటింగ్ అధికారులు ప్రయత్నించినప్పటికీ కేంద్రం నుండి సానుకూల స్పందన రాలేదని చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కళ్లు తెరవాలి. సమగ్ర పంటల విధానం అవలంబించాలి. ఎగుమతులు దిగుమతులపై సమీక్షించాలి. అప్పుడే వ్యవసాయరంగం పురోగమించగలదు.

కేబిఆర్ పార్క్ చుట్టూ నిర్మాణ కార్యకలాపాలను నిలువరించండి

హైకోర్టులో అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి కేసు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సొంత పార్టీలో మొన్నటి వరకు అణిగిమణిగి ఉన్న నేతలు ఒక్కసారిగా తమ గొంతు విప్పుతున్నారు. అంతేకాదు రేవంత్ రెడ్డి తీరుపై బహిరంగంగానే విమర్శలు ఎక్కుపెడుతున్నారు. తాజాగా కాంగ్రెస్ పార్టీకే చెందిన అల్లు అర్జున్ మామ చంద్ర శేఖర్ రెడ్డి.. రేవంత్ రెడ్డికి బిగ్ షాక్ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి కలల ప్రాజెక్టు పై హైకోర్టులో అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి కేసు వేశారు. కేబిఆర్ పార్క్ రోడ్డు విస్తరణను వ్యతిరేకిస్తూ తన ఇంటిని కూల్చొద్దని ఆయన హైకోర్టుకు వెళ్లారు. పర్యావరణ పరంగా అత్యంత సున్నితమైన కేబిఆర్ పార్క్ చుట్టూ నిర్మాణ కార్యకలాపాలను నిలువరించాలని తన పిటిషన్ లో కోరారు. చంద్రశేఖర్ రెడ్డి ఇప్పటికే ఈ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ కోర్టులో నాలుగు పిటిషన్లు పెండింగ్ లో ఉన్నాయి. కేబిఆర్ విస్తరణ ప్రాజెక్టులో తన ఇంటిని సంరక్షించాలని కోరుతూ ప్రజావాణిలోనూ దరఖాస్తు చేశారు కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి. ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో తాజాగా హైకోర్టులోనూ పిటిషన్లు దాఖలు చేశారు. కేబీఆర్ పార్క్ విస్తరణలో భాగంగా కాంగ్రెస్ సీనియర్ నేత జానా రెడ్డి ఇంటితో పాటు సినీనటుడు ఏపీ ఎమ్మెల్యే బాలకృష్ణ తో అల్లు అరవింద్ గీతా ఆర్ట్స్ ఆఫీస్ తో పాటు పాటు పలువురు సినీ ప్రముఖుల ఇల్లు కూడా కేబిఆర్ పార్క్ ప్రాజెక్టు పరిధిలోనేఉన్నాయి. కేబిఆర్ పార్క్ చుట్టూ అంటే ఇటు జూబ్లీ చెక్ పోస్ట్ నుంచి రోడ్ నెంబర్ 12 బంజారా హిల్స్ నుంచి విరంచి హాస్పిటల్ సర్కిల్ వరకు పెద్ద ఎత్తున ఒక 6 %ఎఎ% పరిధిలో ఆ చుట్టుపక్కల ట్రాఫిక్ నివారించేందుకు ప్రభుత్వం కొంత ఆ రోడ్డును ఎక్స్పాన్షన్ చేయాలనుకుంటుంది. కేబిఆర్ చుట్టుపక్కల అంతాకూడా రోడ్లను వైండింగ్ చేయాలనే ఆలోచనలోఉంది. ఈ రోడ్ వైడనింగ్ కార్యక్రమాన్ని ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. గత కొన్నేళ్లుగా ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. ట్రాఫిక్ జామ్ అవ్వడం వల్ల పెద్ద ఎత్తున సమయం వృధా అవుతుందని అనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కేబిఆర్ పార్క్ చుట్టూ రోడ్ వైండింగ్ కార్యక్రమాన్ని చేపట్టింది.

పాలమూరును పసిడి పంటల జిల్లాగా మారుస్తా

మొదటిపేజీ తరువాయి..

చేశారు.. వనపర్తి లో అనేక విద్యాసంస్థలకు కాంగ్రెస్ ప్రభుత్వాలే పునాది వేశాయి..వనపర్తిలో నేను నేర్చుకున్న రాజకీయ చైతన్యం తోనే తెలంగాణ ముఖ్యమంత్రి గా మీ ముందు నిలబడ్డ.25 లక్షల 50 వేల రైతులకు 22 వేల కోట్ల రుణమాఫీ జరిగిందా లేదా గుండెలపై చేయి వేసుకొని చెప్పాలి..బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటై ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయి..మా ప్రభుత్వం ఏర్పడగానేహా 7625 కోట్ల రూపాయల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో వేశాం.రాష్ట్రంలోహా విద్యుత్ వినియోగం 16 వేల మెగావాట్ల కు పైగా పెరిగినాహా కక్కడాహా విద్యుత్ కోతలు లేకుండా చూస్తున్నాం.రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.మహిళలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం..హాయాభై లక్షల పేద కుటుంబాలకు 200 యూనిట్లు లోపు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం..యాభై లక్షల కుటుంబాలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం.బీఆర్ఎస్ ,బీజేపీ వాళ్లకిహా డబిడ్డలు చలాకీ కాల్చి వాత పెట్టాలి..హా10 యేళ్లలో కేసీఆర్ ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు కాని ఆయన కుటుంబంలో అందరికీ ఉద్యోగాలు వచ్చాయి.బీఆర్ఎస్, బీజేపీ వాళ్ల కు ఆడబిడ్డలు గుణపాఠం చెప్పాలి.150 కోట్ల మంది ఆడబిడ్డలు ఆర్టీసీ లోహా ఉచిత ప్రయాణం చేశారు..దాని కోసం 4500 కోట్ల రూపాయలు చెల్లించాం.స్వయం సహాయక సంఘాలను కేసీఆర్ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది.. సున్నా వడ్డీ, పావలా వడ్డీ రుణాలు ఇవ్వలేదు..వనపర్తి సాక్షి గా ఈ రోజు 1000 కోట్ల రూపాయల రుణాలను ఆడబిడ్డలకు ఇచ్చాం...రాష్ట్రంలో 65 లక్షల స్వయం సహాయక సంఘాలహా మహిళలను కోటీశ్వరులను చేయాలని ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయి.స్వయం సహాయక సంఘాలను ఆదుకునే బాధ్యత నాదే..హా పాటెక్ సిటీ శిల్పారామం పక్కనే స్వయం సహాయక మహిళల కోసం 150 స్టాల్స్హా ర్పాటు చేశాం.ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థల పక్కనే మహిళా సంఘాలకు మూడున్నర ఎకరాల స్థలం ఇస్తారని ఎప్పుడైనా ఊహించారా.అదానీ, అంబానీ లే కాదు స్వయం సహాయక మహిళలు కూడా సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసేలా ప్రోత్సహిస్తున్నాం..1000 బస్సులను స్వయం సహాయక మహిళలతోహా కొనుగోలు చేయించిహా ఆర్టీసీ కి అద్దెకు ఇచ్చేలా చేశాం..ప్రభుత్వ పాఠశాల్లోహా దువుకునే విద్యార్థిని విద్యార్థులకు బట్టలు కుట్టే పనిని స్వయం సహాయక మహిళలకు కల్పించాం..ప్రభుత్వ పాఠశాలను నిర్వహించే బాధ్యత ను స్వయం సహాయక సంఘాలకు మహిళలకు ఇచ్చాం...రాష్ట్రంలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల ను మహిళల పేరుతో ఇస్తున్నాం..హా తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగులు క్రియాశీలకంగా పనిచేశారు..హా10 యేళ్లలో కేసీఆర్ నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు కాని ఆయన కుటుంబంలో అందరికీ ఉద్యోగాలు వచ్చాయి..ఇందిరమ్మ రాజ్యం లో మొదటి ఏడాదిలోనే 55,163 ఉద్యోగాలు ఇచ్చాం...

ప్రభుత్వం వచ్చిన యేడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇవ్వడం దేశ చరిత్రలో ఇదే మొదటి సారి..హా

22 వేల టీచర్లకు ప్రమోషన్లు, 35 వేల టీచర్లకు బదిలీలు చేసి వారి సమస్యలు పరిష్కరించాం..

పదేళ్ల పాటు కేసీఆర్ ఫామ్ హౌస్ లో పడుకుని ప్రజల గురించి ఆలోచించలేదు..పదేళ్లలో ప్రాజెక్టులు కడితే మా పాలమూరు ప్రజలు ఎందుకు వలస పోతున్నారు..వలసలు పోతున్న పాలమూరు ప్రజల గురించి కేసీఆర్ ఏనాడైనా ఆలోచన చేశారా..పదేళ్లలో పాలమూరును ఎందుకు పూర్తి చేయలేదు.. బీమా,కల్వకుర్తి, నెట్టంపాడు ఎందుకు పూర్తి చేయలేదు..? .ఆర్డీఎస్ ఎందుకు ఎండిపోయింది..?ఎస్ ఎల్ బీసీ పదేళ్ల పాటు పడాగ పెట్టడం తో కుప్పకూలిపోయింది.. ఈ పాపం కేసీఆర్ ది కాదా..?హా ఆంధ్రావాళ్లు రాయలసీమకు నీళ్లు తరలించుకుపోతుంటేహా గుడ్లప్పగించి కుంటు కేసీఆర్ హా మోడలేదా..?హా ప్రగతి భవన్ కు జగన్ ను పిలిచిహా ంచభక్ష పరమాన్నంహా

పెట్టి రాయలసీమ ఎత్తిపోతలకు పునాది రాయి వేసింది కేసీఆర్ కాదా..? రోజమ్మ ఇంటికి పోయి రొయ్యల పులుసు తిని రాయలసీమ రతనాల సీమ చేస్తానని కేసీఆర్ అనలేదా..?.మహబూబ్ నగర్ ప్రజలు నిన్ను గుండెల్లో పెట్టుకొని ఎంపీ గా గెలిపించుకుంటే కేసీఆర్ ఏం చేశావు..?హా పాలమూరు ద్రోహి కేసీఆర్.. కృష్ణా జలాలు ఆంధ్రా తరలించుకు పోతున్నారంటే దానికి కారణం కేసీఆర్ దుర్మార్గం వల్లనేహా.. కృష్ణా జలాల కేటాయింపులో తెలంగాణ కు అన్యాయం జరిగేలా సంతకం పెట్టిన దుర్మార్గుడు కేసీఆర్.. ఆ సంతకమే తెలంగాణకు యమపాశంగా మారింది.. పాలమూరు రుణం తీర్చుకోవడానికి తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యాను.. పాలమూరు ను పడాగ పెట్టింది కేసీఆరే.. నమ్మినందుకు నట్టేట ముంచాడు..హా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి యేడాది కాకముందే మమ్మల్ని దిగిపోమనిహా బీఆర్ఎస్ సన్నాసులు అంటున్నారు.. పదేళ్ల పాటు అధికారాన్ని అనుభవించి బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని దోచుకున్నారు..హా పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయితే ఓర్వ లేకపోతున్నారు...మా పాలమూరు బిడ్డలకు పరిపాలించే శక్తి లేదా..?హా పాలమూరు వాళ్లదిహా మాయకత్వంహా కాదు మంచితనం.. తిక్క రేగితే దొక్క చీల్చి దోలు కడతంహా జాగ్రత్తకేసీఆర్ నువ్వు చెప్పేహా హరికథలు, పిట్టకథలు నడవుహా తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదినది పాలమూరు బిడ్డ జిల్లెల చిన్నారెడ్డి..హా నా కష్టాలు పడి వరంగల్ కు ఎయిర్ పోర్టు తీసుకువస్తే కిషన్ రెడ్డి నేనే తీసుకువచ్చానని చెపుతున్నాడు.. మెట్రో విస్తరణ అనుమతులు , మూసీ నది ప్రక్షాళనకు నిధులు , రీజనల్ రింగ్ రోడ్డు కు అనుమతులు , పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు నీటి కేటాయింపులు, కాళేశ్వరానికి నీటి కేటాయింపులు రాకుండా కిషన్ రెడ్డి అడ్డుకున్నాడు.. తెలంగాణ ఏదైనా వస్తే తన ఖాతాలో కిషన్ రెడ్డి వేసుకుంటున్నాడు..హా 12 యేళ్ల మోదీ 24 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి.. మోదీ తెలంగాణలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చాడో కిషన్ రెడ్డి లెక్కపెట్టి చెప్పాలి... తెలంగాణలో మోదీ రెండు బోడిహా ఉద్యోగాలు ఇచ్చాడు..కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు మంత్రి పదవులు ఇచ్చారు.. సికింద్రాబాద్ లో వరదలు వచ్చి కొట్టుకుపోతే కేంద్రం చిల్లి గవ్వ కూడా ఇవ్వలేదు..కిషన్ రెడ్డి కడుపు నిండా అసూయ, కుళ్ళు పెట్టుకుని కాళ్లలో కట్టెలు పెడుతున్నాడుహా.హా హైదరాబాద్ కు కేంద్ర మంత్రి వచ్చి సమీక్ష చేస్తే కిషన్ రెడ్డి ఎందుకు హాజరుకాలేదు..?హా ఢిల్లీ నుంచి కేంద్ర మంత్రి వస్తేహా గొల్లిలో ఉన్న నువ్వు ఎందుకు సమీక్షకు రావు..? నీ దుర్బుద్ధి తెలంగాణ ప్రజలకు తెలుసు..కిషన్ రెడ్డి కడుపు నిండా కుళ్లు పెట్టుకున్నాడు.. రాష్ట్రానికి కావాల్సిన ప్రాజెక్టులు, నిధులపైనహా అన్ని పార్టీల ఎంపీలతో భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహిస్తారు..హా అందరం కలిసి కేంద్రం దగ్గరకు వెళ్లి రాష్ట్రానికి కావాల్సిన నిధులు అడుగుదాం..హా నిర్మలా సీతారామన్ తమిళనాడుకు మెట్రో తీసుకువెళ్లింది. కేంద్ర మంత్రిహా శోభా బెంగళూరు కి మెట్రో తీసుకెళ్లింది..సొంత రాష్ట్రం తెలంగాణ కు కిషన్ రెడ్డి ఎందుకు మెట్రో తీసుకురాడం లేదు..?ఎంత కాలం భయపెడతవు కిషన్ రెడ్డి.. చావు మళ్లీ మళ్లీ రాదు.. చావుకు మేం భయపడం నాకు భేషజాలు లేవు.. నేను స్వయంగా నీ ఇంటికి వచ్చి తెలంగాణ సమస్యలను వివరించాను..హా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో నదుల ప్రక్షాళన చేస్తే కేంద్రం వేల కోట్ల నిధులు ఇస్తోంది..హా మూసీ ప్రక్షాళన కు ఎందుకు కిషన్ రెడ్డి నిధులు తీసుకురావడం లేదు..కిషన్ రెడ్డిహా ఎందుకు పాములా బుస కొడుతున్నవు..ఎందుకు పగ పడుతున్నవు..?తెలంగాణ కు ఏదో ఒకటి చేయాలని మోదీ సానుభూతి తో ఉన్నాడు.. కిషన్ రెడ్డి పగతో ఉన్నాడు.. సైంధవుడిలా అడ్డుపడుతున్నాడు..తన మిత్రుడు కేసీఆర్ అధికారం పోయిందని కిషన్ రెడ్డి బాధపడుతున్నాడు..

నేను తెలంగాణను అభివృద్ధి చేయవద్దా..?పాలమూరు అభివృద్ధి కిహా ఎవరూ అడ్డుపడినా సహించనన్నారు. పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన కెసిఆర్ ప్రజా సమస్యలను పరిష్కరించలేని సన్యాసి అని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మండిపడ్డారు. వనపర్తి లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన అనంతరం జరిగిన సభను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గడిని దాటి బయటికి రాలేని కెసిఆర్ తో పాటు కేటీఆర్, హరీష్ లు తమ ప్రభుత్వంతో పాటు ముఖ్యమంత్రిని, మంత్రులను పాలన చేతకాని సన్నాసులు అంటూ వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పదేళ్లపాటు రాష్ట్రాన్ని దోచుకున్న వాళ్లు ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించటం మానుకోవాలని హెచ్చరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను చేపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న బి ఆర్ఎస్ నేతలను గ్రామాలకు వస్తే ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు ఆనాడు మీ పాలనలో ఎందుకు చేయలేదని బి ఆర్ఎస్ నాయకులను ప్రశ్నించాలని ప్రజలను కోరారు. దేశం మొత్తం తెలంగాణ వైపు చూసేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనను సాగిస్తుందని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి పనులు చేపట్టిందని తెలిపారు. గడి నుంచి ఏనాడు బయటికి రాని పెద్దమనిషి తో పాటు కేటీఆర్ హరీష్ లు సభ్యత సంస్కారం లేకుండా మాట్లాడడం బాధాకరమన్నారు. పదేళ్లపాటు దోచుకోవడానికి అలవాటు పడిన బిఆర్ఎస్ నేతలు, తాము అభివృద్ధి చేస్తుంటే జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. పదేళ్లు పాలించిన మీరు దళితులకు మూడు ఎకరాలు ఎందుకు ఇవ్వలేకపోయారు, లక్ష రూపాయల రుణమాఫీ ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు.

మార్చి 31 లోగా రైతు భరోసా జమ....

గత బిఆర్ఎస్ పాలకులు రైతు బంధు పేరిట మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. అప్పటి ప్రభుత్వం ఒక సీజన్లో రైతుబంధు ఎగవేసిన తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత 7,660 కోట్ల రైతుబంధును జమ చేసిందన్నారు. అప్పటి ప్రభుత్వం సీజన్ కు ఎకరాకు 5,000 ఇస్తే తమ ప్రభుత్వం ఎకరాకు 6,000 చొప్పున సంవత్సరానికి రెండు పంటలకు అదనంగా 2,000 కలిపి 12,000 చెల్లిస్తుంది అని తెలిపారు. ఇప్పటికే రెండో విడత రైతు భరోసాను ప్రారంభించామని 9,660 కోట్ల రైతు భరోసా నిధులను మార్చి 31 లోగా జమ చేస్తామని తెలిపారు. దళిత కు మూడు ఎకరాల భూమి ఇస్తామన్న ఆ సన్యాసి మాట తప్పడమే కాకుండా దళితులను మోసం చేశారన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం కోసంఆరోగ్యశ్రీని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచడం జరిగిందనిఅన్నారు. గృహ జ్యోతి కింద గ్యాస్ సిలిండర్ రూ .5,00 లకె ఇస్తున్నామని ఇందుకు సంబంధించి పౌరసరఫరాల శాఖకు 4,440 కోట్లను ఇప్పటికే చెల్లించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు కోతలు ఉంటాయని బి ఆర్ఎస్ నేతలు వ్యాఖ్యలు చేశారని, గత 15 సంవత్సరాలలో ఎప్పుడూ లేనివిధంగా ప్రస్తుతం 16 వేల మెగావాట్ల డిమాండ్ ఉన్నప్పటికీ రెప్పపాటు కూడా కరెంటు సరఫరాలో ఒక్క క్షణం ట్రిప్ కాకుండా నాణ్యమైన విద్యుత్ ని ఇస్తున్నామన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ కోసం 14,870 కోట్ల ను డిస్కంకు రైతుల పక్షాన ప్రభుత్వం డబ్బులు చెల్లించిందన్నారు. పేద మధ్యతరగతి ప్రజల కోసం 200 యూనిట్లను ఉచితంగా ఇస్తున్నామని, ఇందుకుగాను ప్రభుత్వం డిస్కంకు 1,689 కోట్లను చెల్లించిందన్నారు. రైతులు వేసిన పంటలు పకృతి వైపరీత్యాలతో దెబ్బతింటే రైతులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఇన్సూరెన్స్ రైతుల తరపున 1,514 కోట్లు కట్టామన్నారు. సన్న రకాలకు 500 రూపాయలు బోనస్ చొప్పున చెల్లిస్తున్నామని, ఇందుకు గాను 1,804 కోట్లు రైతులకు చెల్లించామన్నారు. గత 10 ఏళ్ల బి ఆర్ఎస్ పాలనలో రెసిడెన్షియల్ స్కూల్ లకు కాస్మెటిక్స్ డైట్ చార్జీలను ఒక్క రూపాయి ఇవ్వలేదని, తమ ప్రభుత్వం పెద్ద మనసుతో 40 శాతం పెంచిందన్నారు. ఆనాటి ప్రభుత్వంలో ఉన్న సన్నాసులు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. రెసిడెన్షియల్ స్కూల్ కు సంబంధించి ఏ ఒక్క భవనం నిర్మించలేదని, తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా 60 ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసి ఒక్కొక్క స్కూల్కు రూ. 2,00 కోట్లను మంజూరు చేసి నిర్మించడం జరుగుతుందని, ఇది తమ ప్రభుత్వ నిబద్ధత అని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం నిత్యం 18 గంటల పాటు పనిచేసి సంపాదించిన ప్రతి పైసాను ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం ఖర్చు చేస్తుందన్నారు

వనపర్తి నుంచే కొత్త పథకం ప్రారంభం ....

వనపర్తి నియోజకవర్గం అత్యంత రాజకీయ చైతన్యవంతమైన ప్రాంతమని, ఈ ప్రాంతం నుంచి రాష్ట్ర ప్రభుత్వం కొత్త పథకాన్ని ప్రారంభిస్తుందన్నారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు పాలన చేసి ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ కార్పొరేషన్లకు ఒక్క రూపాయి నిధులు కేటాయించలేదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అప్పటి ఇందిరమ్మ ప్రభుత్వాలు అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేసిందని, కార్పొరేషన్లకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించేది అని గుర్తు చేశారు. దురదృష్టవశాత్తు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో మాత్రం నాటి ప్రభుత్వం కార్పొ

నేడు యదావిధిగా ప్రజావాణి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో మార్చి 2, (ప్రజా జ్యోతి) : ప్రజా సమస్యల సత్వర పరి ష్కారం కోసం ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మం దిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని నేడు సోమవా రం 3 న యథావిధిగా నిర్వ హించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆది వారం ఒక ప్రకటనలో తెలిపా రు. జిల్లాలో ని వివిధ గ్రామాల ప్రజలు యదావిధిగా తమ అర్జీ లను సమర్పించు కోవచ్చని పే ర్కొన్నారు.

నిరుపేద గిరిజన ఆడబిడ్డ ఉన్నత చదువు కొరకై ఆర్థిక సహాయం

- చేసిన గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ బొమ్మెన హరీష్ గౌడ్

బెల్లంపల్లి, మార్చి 02(ప్రజా జ్యోతి) : నెన్నెల గ్రామం నిరు పేద కుటుంబానికి చెందిన ఎలి గేటి అరుణ గోపాల్ కూతురు ఎలిగెటీ అభినయ ఎంతో కష్టపడి ఎంసెట్ లో ర్యాంక్ సాధించి టాప్ కాలేజీలో సీటు పొంది బీటెక్ సెకండియర్ (ఈ సీ ఈ)చదువుతుంది,ప్రాజెక్టు వర్క్ కొరకై ల్యాబ్ టాబ్ అవసరం కాగా ఆర్థిక సహాయం కొరకై బొమ్మెన హరీష్ గౌడ్ ని కలువగా తన వంతు ఆర్థిక సహాయం కింద 5000/- ఇవ్వగా వారి స్నేహితుడు అభినవ్ 2000/- రూపాయలు ఆందజేయటం జరిగింది.

మందమర్రి జనరల్ మేనేజర్ దేవేందర్ క్షమాపణలు చెప్పాలి

బెల్లంపల్లి, మార్చి 02 (ప్రజాజ్యోతి) : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో సిపిఐ కార్యాలయంలో సిపిఐ పట్టణ మరియు మండల పార్టీ ఆధ్వర్యంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారా యణ మాట్లాడుతూ మంద మర్రి సింగరేణి జనరల్ మేనేజర్ దేవేందర్ సింగరేణి కార్మికుని సమస్యపై వెళ్లిన తమ పార్టీ కార్యవర్గ సభ్యుడు బెల్లంపల్లి నియోజకవర్గ సహాయ కార్యదర్శి నిస్వార్థపరుడు అయినటువంటి కామ్రేడ్ దాగం మల్లేష్ పట్ల తీవ్రమైన అనుచిత వ్యాఖ్యలు చేయడంపై మండిపడ్డారు, బేషరతుగా జనరల్ మేనేజర్ దేవేందర్ గారు దాగం మల్లేష్ కి క్షమాపణలు చెప్పాలని లేనియెడల మండలాల్లో పట్టణంలో రాస్తారోకోలు చేస్తామని మరియు జిఎం కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి కొంకుల రాజేష్, బికేఎంయు జాతీయ సమితి సభ్యులు అక్క పెల్లి బాపు, బి కే ఏం యు జిల్లా కార్యదర్శి గుండా చంద్రమాణిక్యం, నాయకులు రత్నం రాజం, రాం కొమురయ్య, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

బెల్లంపల్లి, మార్చి 02(ప్రజాజ్యోతి) : బెల్లంపల్లి పట్టణంలోని వానివికేతన్ ఉన్నత పాఠశాల 2001 -2002 పదవ తరగతి బ్యాచ్ చెందిన విద్యార్థుల పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని ఆదివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు, విద్యార్థులు కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒకరికొకరు ఎక్కడ స్థిరపడ్డారో అడిగి తెలుసుకున్నారు. అప్పటి గురువులను శాలువాతో ఘనంగా సత్కరించారు.

బాసర క్షేత్రంలో భక్తజన సందడి

- అక్షరాభ్యాస పూజల కోసం క్యూ లైన్‌లో బారులు తీరిన భక్తులు

బాసర మార్చి 2 (ప్రజా జ్యోతి) : బాసర ప్రసిద్ధ పుణ్యక్షేత్రం చదువుల తల్లి కొలువైన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారి సన్నిధిలో భక్తుల సందోహం నెల కొంది. తెలుగు రాష్ట్రాల్లో నుండె కాక మహారాష్ట్ర కర్ణాటక నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. సెలవు దినం ఆదివారం కలిసి రావడంతో భక్తులు పోటెత్తారు. పవిత్రమైన గోదావరి నదిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి నది తీరాన గల శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు చిన్నారుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయ అధికారులు అర్చకులు ఉదయం నుండి భక్తులు అమ్మవారి అక్షరాభ్యాస దర్శన పూజలకు క్యూలైన్లో బారులు తీరారు. అమ్మవారి దర్శనానికి రెండు గంటల సమయం పట్టడంతో భక్తులు చిన్నారులు . అక్షరాభ్యాస పూజల కోసం గంటకు పైగా సమయం పట్టింది. వేల సంఖ్యలో వచ్చిన భక్తులకు క్యూలైన్లలో మంచినీరు అందించారు అమ్మవారి చెంత దుర్గాబాయి దేశ్ముఖ్ హాస్పిటల్ హృదయ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ వరుణ్ రెడ్డి కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. వీరి కుమారునికి ఆలయ ప్రధాన అర్చకులు సంజీవ్ పూజారిచే అక్షరాభ్యాస పూజలు జరిపించారు. అక్షరాభ్యాస పూజలు జరిపిస్తే చిన్నారులు ఉన్నత విద్యావంతులు అవుతారని భక్తులను దీంతో వేల సంఖ్యలో భక్తులు తమ చిన్నారులకు ఆలయ సన్నిధిలోని అక్షరాభ్యాస మండపాలలో వేద మంత్రోచ్చారణలతో అక్షరాభ్యాస పూజలు జరిపించి అమ్మ వాళ్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి అన్నదాన సత్రంలో భక్తులు అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు

శ్రామ్నేర్ దీక్షా శిబిరము నీ విజయవంతం చేయండి

వాంకిడి, మార్చ్ 02(ప్రజా జ్యోతి : కొమురం భీమ్ జిల్లా ఆసిఫాబాద్ వాంకిడి మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం, బౌద్ధ మహాసభ, సిద్ధార్థ యువజన సంఘం, రమాబాయి మహిళా మండలి ఆధ్వర్యంలో ఈ నెల 3 నుండి 7 వరకు నిర్వహించే జిల్లా స్థాయి బౌద్ధ దమ్మ దీక్షా శిబిరమును జిల్లా బౌద్ధ బాంధవులు అధిక్యలో పాల్గొని విజయవంతం చేయా లని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కార్ అన్నారు. ఆదివారం జేత్వాన్ బుద్ధ విహార్‌లో వివిధ దళిత సంఘాల నాయ కులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వాంకిడి మండల కేంద్రంలో దాదాపు ఆరు సంవత్సరాల తర్వాత పెద్ద ఎత్తున బౌద్ధ దమ్మ దీక్ష శ్రామినేర్ శిబిర్ నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి భారతీయ బౌద్ధమసభ జాతీయ ప్రధాన కార్యదర్శి, నాగపూర్ బౌద్ధ విహార్ బదంతే బంతే ధర్మసారథి ఆధ్వర్యంలో దాదాపు వారం రోజులు ఈ శిబిరం కొనసాగుతుందని ఇందులో వాంకిడి మండలంలోని చుట్టుపక్కల గ్రామాల యువకులు మేధా వులు పాల్గొంటున్నారని అదేవిధంగా జిల్లాలోని ఇతర మండలాలకు చెందిన బౌద్ధ బాంధవులు యువకులు మేధావులు ఈ శిబిరంలో పాల్గొని విజయ వంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వారం రోజులపాటు బుద్ధుడి చరిత్ర, బుద్ధుడి ఆచార విచరాలను బోధించడంతో పాటు, జీవితంలో ఆచరించే బౌధమత సూత్రాలను ధ్యానం విభజన అష్టాంగ మార్గాలను తమ దీక్షను విపులంగా వివరించ బడుతుందని అదేవిధంగా దేశ మహానుభావుల జీవితాలపై ప్రత్యేక కథనా లతో నాటికల ప్రదర్శన ఏక పాత్రభినయం, వివిధ ప్రాంతాల నుంచి హాజరయ్యే జాతీయస్థాయి బహుజన నాయకుల ప్రబోధనలు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల భారతీయ బౌద్ధ మహాసభ అధ్యక్షులు జయరాం ఉప్రే, ఎస్ ఎస్ డి జిల్లా ఇంచార్జ్ దుర్గం సందీప్ సమాజా అధ్యక్షులు విలాస్ కోట్రాగడే, రాజేంద్రప్రసాద్ మహాత్మా, అంబేద్కర్ సంఘం నాయకులు దుర్గం శ్యామ్ రావు (దొండు జి), రోషన్,శివాజీ, ప్రతాప్, శ్యామ్ రావు లహుజి, లడ్డు, నాగశేన్, దుర్గం చింటూ, పోచాలు,కిషన్, సురేందర్, జాడే సత్యవాన్,శ్రీధర్,జాడే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రామగుండం కమీషనరేట్ ఘనంగా మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాదరావు జయంతి వేడుకలు

- రాష్ట్ర రాజకీయాల్లో అజాత శత్రవుగా చిరస్మరణీయుడు శ్రీపాద రావు

బెల్లంపల్లి, మార్చి 02(ప్రజాజ్యోతి) : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలు రామగుండం పోలీస్ కమీషనరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథి హాజరైన రాముండం పోలీస్ కమిషనర్ శ్రీ. ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ....కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని మంథని ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలిచిన శ్రీపాదరావు స్పీకర్ గా పని చేశారు. కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన శ్రీపాదరావు సర్పంచ్ గా, సమితి ఉపాధ్యక్షుడిగా ఎల్ఎంబి బ్యాంకు చైర్మన్ గా బాధ్యతలు నిర్వర్తించారు. 1983 నుండి వరుసగా మూడుసార్లు మంథని ఎమ్మెల్యేగా గెలిచారు. 1999 ఏప్రిల్ 13న మహదేవపూర్ మండలం అన్నారం సమీపంలో అప్పటి పీపుల్స్ వార్ నక్సలైట్లు హత్య చేశారు. సర్పంచ్ స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదిగి, శాసనసభ్యుడిగా, శాసన సభాదిపతిగా పదవి చేపట్టి పదవికే వన్నె తెచ్చారని అన్నారు. రాష్ట్రానికి ఎనలేని సేవచేశారని గుర్తు చేశారు. రాష్ట్ర రాజకీయాల్లో అజాత శత్రవుగా పేరుగాంచడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, ఆర్ఐ లు వామన మూర్తి, శ్రీనివాస్, సంపత్, సిసి హరీష్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సోన్ పెల్లిలో అగ్ని ప్రమాదం

- ఓ ఇళ్లు పూర్తిగా దగ్ధం
- సర్వం కోల్పోయి నిరాశ్రయులైన ఓ పేద కుటుంబం

సిరికొండ మార్చి 2, (ప్రజా జ్యోతి) : ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని సోన్ పెల్లి గ్రా మంలో ఆదివారం మిట్ట మ ధ్యాహ్నం షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ అగ్ని ప్రమాదంలో ఓ పేదో డి కుటుంబం పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం వాగ్మారే మాదవ్ అనే వ్యవసా య కూలీకి చెందిన కుటుంబ సభ్యులు గ్రామంలో వివాహం శుభకార్యాలు ఉండడంతో అందరూ అక్కడికి వెళ్ళారు. పెళ్లి వేడుకలు ముగిసిన తర్వా త ఇంటికి తిరిగి వచ్చి చూడ గా ఇళ్లు పూర్తిగా కాలి బూడిద అయింది. ఇంటి పక్కనే ఉన్న వారందరూ తమ ఇళ్ళను కా పాడుకోవ డానికి తాపత్రయ పడి వారి ఇళ్లను రక్షించుకు న్నారు. మాధవ్ కుటుంబ స భ్యులు ఈ విషయం తెలిసి వచ్చి చూసే సరికి ఇళ్లు పూ ర్తిగా దగ్ధం కావడం చూసి ఒక్క సారిగా కుటుంబ సభ్యులు అ వాక్కయ్యారు. ఇంట్లో ఉన్న వ స్తు సామాగ్రీలు అన్ని కాలి బూ డిద అయ్యాయి. తినడానికి, పడుకోడానికి, కనీసం ఒంటికి చుట్టుకోవడానికి గుడ్డ ఏమీ మిగల్లేదు. సర్వం అగ్ని ప్రమా దంలో కోల్పోవడం వల్ల ఆ కుటుంబ సభ్యులు నిరాశ్రయు లయ్యారు. తినుబండారాలు, కట్టబట్టలు కూడా కాలి బూడి ద అయ్యాయి. ఆ కుటుంబం లో చదువు కున్న వారి కుమా రుడు వాగ్మారే సిద్దార్థ్ కు చెంది న డిగ్రీ వరకు చదివి న దృవీక రణ పత్రాలు కూడా పూర్తిగా కాలి బూడిద అయ్యాయి. దీం తో ఆ కుటుంబానికి తీవ్ర నష్టం వాటిల్లింది. ప్రతి రోజూ కూలీ నాలీ చేసుకుంటూ పొట్ట గడు పుకునే ఆ కుటుంబం ఒక్క సా రిగా అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయింది. ఇంట్లో ఉన్న బీర్వ, ప్రీజ్, టీవీ, కూలర్ తది తర వస్తు సామాగ్రీలు అన్నీ కాలీ బూడిద అయ్యాయి. కేవ లం ఒంటి మీద ఉన్న బట్టలు మాత్రమే మిగిలాయి. ఈ మేర కు విషయం తెలిసిన వెంటనే సిరికొండ తహశీల్దార్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

పలువురు సహాయం : అగ్నిప్రమాదంలో ఇళ్లుతో సహా సర్వం కోల్పోయిన ఆకు టుంబంను ఆదుకోవడం కోసం పలువురు దాతలు ముందుకు వస్తున్నారు. సిరికొండ మండ లంలోని సోన్‌పల్లిలో జరిగిన అగ్నిప్రమాదంలో పూర్తిగా ఇళ్లు కాలిపోవడం తోపాటు సరుకు లు, వస్తుసామాగ్రీలు అన్ని కాలి బూడిద అయ్యాయి. దాదా పు రూ 2 లక్షల వరకు ఆస్థి న ష్టం సంభవించినట్లు బావిస్తు న్నారు. దీనికి చాలించి తక్షణ మే సహాయం కింద సిరికొండ మాజీ జెడ్పిటిసి సభ్యులు చం ద్రకళ రఘురాం, బిజెపి మండ ల అధ్యక్షుడు భోయిన్ వాడ్ అమోల్ నిత్యావసర సరుకుల ను, పలు వస్తు సామాగ్రీలు తో పాటు కొంత నగదు ఆ కుటుం బానికి అందజేసి అండగా నిలిచారు. వీరి సేవలను, సహాయంను పలువురు ప్రశం సించారు.

స్ఫూర్తి ప్రదాత దుద్దిల్ల శ్రీపాద రావు

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- ఘనంగా శ్రీపాదరావుజయంతి

ఆదిలాబాద్ బ్యూరో మార్చి 2, (ప్రజా జ్యోతి) : దుద్దిల్ల శ్రీపాద రావు ఆంధ్రప్రదేశ్ మాజీ అసెంబ్లీ స్పీకర్ జయం తి వేడుకలను అధికారికంగా ఆదిలాబాద్‌లో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సమావేశ మం దిరంలో శ్రీపాదరావు చిత్రపటా నికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతి వేడుకలు మా ర్చి 2 న తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం అధికారికంగా జరపాలని 2024 ఫిబ్రవరి 25 న నిర్ణయిం చిందన్నారు. 2025 మార్చి, 2 న అధికారికంగా రెండవ సారి శ్రీపాదరావు జయంతి యువ జనాభివృద్ధి శాఖ ఆధ్వర్యం లో నిర్వహించడం జరుగు తుందని అన్నారు. ఈ కార్య క్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. దీనికి ముందుగా చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీపాదరావు మార్చి 2, 1935న జయశంకర్ భూపాలపల్లి జిల్లా ధన్వాడలో జన్మించారని, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ గా పని చేశార న్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శాసనసభకు వన్నె తెచ్చిన స్వర్గీయ నేత శ్రీపాదరావు న్యాయవాదిగా ప్రజలకు మంచి సేవలు అందించారని, ఆయన రాజకీయ ప్రస్థానంలో మొదటిగా సర్పంచ్‌గా రెండు సార్లు ఎన్నికై తదుపరి మహాదే వపూర్ సమితి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారని, 1984 ఎన్నిక ల్లో మొదటి సారి మంథని నుంచి శాసన సభ్యులుగా పోటీ చేసి విజయం సాధించి 3 సార్లు శాసన సభ్యునిగా ఎన్నికైన ట్లు తెలిపారు. 1994లో ఓటమి పాలు అయినప్పటికీ ప్రజ ల మధ్యనే ఉంటూ ఎన్నో సేవ లు అందించడం అలాగే 1999 ఏప్రిల్ 13 న మహా దేవ పూర్ మండలం అన్నారం వెళ్లి వచ్చే అటవీ మార్గంలో ఆయన మృ త్యువాత పడ్డారని అన్నారు. ఆ మహనీయుని గురించి విద్యా ర్థులు తెలుసుకోవాలని, శ్రీ పా దరావు జీవితం నేటి తరానికి ఆదర్శమనీ, స్పీకర్‌గా అసెంబ్లీ ని నడిపించిన తీరు ఎప్పటికి మరువలేనిది అని, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి తన సేవ లను కొనియాడారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సూప రింటెండెంట్ శైలజ, పంచపూల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నిదాలకంటే-అన్నదానం గొప్పది

బెల్లంపల్లి, మార్చి 02(ప్రజాజ్యోతి) : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం ఆది వారం రోజున కాంట చౌరస్తా పల్లె టూరి బస్టాండ్ ప్రాంతంలో అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజెక్ట్ మరియు టెక్నో డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో...ఆకలి తీరుస్తూ పేరు చెప్పుకోని గుప్తా దాత పూర్తి సహకారంతో అన్నదాన కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు, దినసరి అడ్డ కూలీలకు, బాటసారులకు సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 317వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ, నారాయణ, యండి.యుసుఫ్,చెందుపట్ల లింగమూర్తి,నాగుల ప్రక్యాత్, దాసరి లక్ష్మణ్, ఏలురి నరేష్ పాల్గొన్నారు.

యువ నాయకుడి జన్మదిన వేడుకలు..

మందమర్రి, మార్చి 02 (ప్రజా జ్యోతి) : మందమర్రి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలి పిన పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకుడు రాయబారపు కిరణ్. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ శివచరణ్ రెడ్డి జన్మదినం పురస్క రించుకుని ఆదివారం ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలుపడం జరిగిందని అన్నారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ ను సమర్థవంతంగా ముందుకు తీసుకువెళ్లడంలో ఆదర్శవంతంగా నిలిచిన జక్కిడి శివ చరణ్ రెడ్డికి రాష్ట్ర యువత వెన్నంటే ఉంటుందనిఅన్నారు.

ఉత్సాహంగా రెండవ రోజు సాగిన బర్డ్స్ ఫెస్టివల్

రామకృష్ణాపూర్, మార్చి 2(ప్రజా జ్యోతి): బొక్కలగుట్ట సమీపంలో ఉన్న గాంధారి వనంలో ఆదివారం రెండోవ రోజూ బర్డ్స్ ఫెస్టివల్ ఉత్సాహంగా కొనసాగింది. అటవీశాఖ, వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్, నేచర్ కన్సర్వేషన్ ఫౌండేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మంచి ర్యాల (రాజీవ్ నగర్)లోని మోడల్ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్, నేచర్ కన్సర్వేషన్ ఫౌండేషన్ ప్రతినిధులు అమృత, సామాక్షి, సోహం, రాజ్ కుమార్ లు కలిసి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు గాంధారి వనంలో సంచరిస్తున్న వివిధ రకాల పక్షులపై అవగాహన కల్పించారు. వాటి జీవన విధానం, పర్యా వరణంలో పక్షుల పాత్రపై వివరించారు. ఈ సందర్భంగా మంచిర్యాల ఫారెస్ట్ డివిజనల్ అధికారి సర్వేశ్వర్ రావు బర్డ్స్ ఫెస్టివల్ జరుగుతున్న గాంధారి వనాన్ని సందర్శించి అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. విద్యార్థి దశ నుంచే పక్షుల గమనంపై ఆసక్తి పెంచుకొని వాటిని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఫారెస్ట్ రేంజ్ అధికారి రత్నాకరరావు, టీజీ ఎఫ్ డీసీ ప్లాంటేషన్ మేనేజర్ జి.సురేష్ కుమార్, డిప్యూటీ రేంజ్ అధికారి సంతోష్, ఫారెస్ట్ సెక్షన్ అధికారులు రామకృష్ణ, పోశెట్టి, సిబ్బంది పాల్గొన్నారు.

గోడ పత్రాలు ఆవిష్కరణ

మందమర్రి, మార్చి 02 (ప్రజాజ్యోతి) : మం దమర్రి క్రేజీ స్టార్స్ డాన్స్ ఆఫ్ ది ఇయర్ అవార్డు 2025 గోడ పత్రాలను పట్టణ ఎస్సై శివనీతి రాజశేఖర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ వివిధ రంగాలలో సేవలందిస్తూ రాణిస్తున్న వారిని గుర్తించి అవార్డులను ఇవ్వడం అభినందనీయ మని అన్నారు. అకాడమీ వ్యవస్థాపకులు అంతడుపుల నాగరాజు మాట్లాడుతూ క్రేజీ స్టార్స్ డాన్స్ అకాడమీ వార్షికోత్సవం పురస్కరించుకొని ఆయా రంగాల్లో రాణిస్తున్న ప్రతిభవంతులకి ఈ అవార్డులని అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి అతిథులుగా ప్రజా కవులు దరువు ఎల్లన్న, తీన్మార్ రవి, మాట్ల తిరుపతి, పల్లె నరసింహ,బోగే అశోక్, యూట్యూబ్ స్టార్స్ సౌజన్య, అమూల్య, స్నేహ, రౌడీ హరీష్, పూజ, తదితరులు రానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాండ్ల సంజీవ్, ఉపాధ్యక్షులు సకినాల శంకర్, క్రేజీ స్టార్స్ డాన్స్ అకాడమీ అధ్యక్షులు పులిపాక శ్రీనివాస్, ప్రోగ్రాం ఆర్గనైజర్స్ అంతర్పుల మధు, కలువల శ్రీనివాస్, ఉప్పులేటి రాజమౌళి, ఎనగందుల, రజినీకాంత్, సీనియర్ డాన్స్ మాస్టర్స్ రాకం సంతోష్, కొండపర్తి సది, సునార్కర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భీమన్న జాతర

బోథ్, మార్చ్ 2 (ప్రజా జ్యోతి) : బోథ్ మండలం లోని నారాయణ పూర్ గ్రామ సమీ పంలో ఆదివారం ధన్నూర్ భీమన్న జాతరను ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచే కాకుండా మండలం లోని పలు గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భీమన్నను దర్శించుకుని మొక్కులను తీర్చుకు న్నారు. ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గం ఇంచార్జి ఆడే గజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని భీమన్న కు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ దేవుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో పాడి పంటలతో కళకళలాడుతూ ఆనందంగా జీవనం సాగించాలని భగవంతుణ్ణి కోరుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఇదివరకే నాలుగు లక్షల రూపాయలతో షెడ్డు నిర్మించామని, సంవత్సరం ముగిసేనాటికి ఆలయ నిర్మాణా అభివృద్ధి కి తనవంతు సహాయసహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దోమల పెంట టన్నెల్ వద్దకు రానున్న సీఎం రేవంత్ రెడ్డి

– ఎస్ఎల్ బీసీ ఘటన సొరంగ మృతులకు ఎక్స్ గ్రేషియా అందేనా?

నాగర్ కర్నూల్ మార్చ్ 2(ప్రజా జ్యోతి ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమల పెంట గ్రామ సమీపంలో ఎస్ ఎల్ బి సి టన్నెల్ వద్ద గత నెల 22వ తేదీన సొరంగం లోపల పనుల నిమిత్తం పనులు చేపట్టుతుండగా ఊటనిల్లతో సొరంగం కూలిన చిక్కుబడిన ఎనిమిది మంది కార్మికులు మృతి చెందిన సంఘటన విషయం విధితమే, ఇదిలా ఉండగా సొరంగంలోపల 18 ఏజెన్సీల బృందాలు నిరంతరాయంగా రాత్రి పగలు సహాయక చర్యలు చేపట్టడం ద్వారా శుక్రవారం రోజు జులాజికల్ జిపిఆర్ రాడార్లతో పూర్తిగా సొరంగాన్ని స్కాన్ చేయగా వివిధ ప్రదేశాల్లో ఐదు ప్రాంతాలు ఒక ప్రదేశంలో మూడు మీటర్ల లోపల మరో ప్రదేశం టీబీఎం మిషన్ క్రింద ఏడు మీటర్ల లోపల మానవ మృతదేహాలు ఉన్నట్టు గుర్తించారు. కాగా శనివారం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, తెలంగాణ రాష్ట్రం సి ఎస్ తోపాటు స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ సొరంగం వంద సందర్శించి పరిశీలించారు. అనంతరం వివిధ ఏజెన్సీల అధికారులతో ఆ ప్రాంతంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి సొరంగం లోపల చేస్తున్న సహాయక చర్యల గురించి ఆరా తీశారు. అనంతరం ప్రభుత్వపరంగా సొరంగం లోపల చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులు మృతి చెందాలని ప్రభుత్వపరంగా ప్రకటించారు. ఆదివారం సాయంత్రం వరకు మృతదేహాలను తీసి అవకాశము ఉందని మీడియా ద్వారా మంత్రులు పేర్కొన్నారు. ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి వనపర్తి జిల్లాలో వివిధ అభివృద్ధి పనులు శంకుస్థాపన నిమిత్తం వస్తున్న నేపథ్యంలో సాయంత్రం ఎస్ఎల్బీసీ సొరంగం ప్రాంతానికి వస్తున్నట్లు ఉన్నత అధికారులు వివరించారు. అయితే మృతుల కుటుంబంలో ఆందోళన మొదలైంది ప్రభుత్వపరంగా ఎక్స్గ్రేషియా ప్రకటిస్తారా లేదా అన్న సంక్షోభంలో మృతుల కుటుంబాలు ఉన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటించిన అనంతరం పూర్తి వివరాలు తెలియ వస్తాయి.

ఎస్ఎల్ బిసి టన్నెల్ వద్ద పరిశీలించిన ఐజి

నాగర్ కర్నూల్ జిల్లా తమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలోని ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద తెలంగాణ రాష్ట్రం సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం సాయంత్రం వస్తున్నా నేపథ్యంలో ఆ ప్రాంతంలో ఐజి సత్యనారాయణ భారీ బలగాలను మొహరించి ప్రత్యేకంగా ఆ ప్రాంతాన్ని మొత్తం పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం

ఊర్కొండ మస్జిద్‌కు కూల్ వాటర్ ఫిల్టర్ అందజేత

జడ్చర్ల మార్చి 2 (ప్రజా జ్యోతి) నియోజకవర్గంలోని ఊర్కొండ మండల కేంద్రంలో మజీద్ కు రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాసాలు ఉంటున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ సమయంలో చల్లటి మంచినీరు తపలే అనే ఉద్దేశంతో మాదారం గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధ్యాప నిఖిల్ రెడ్డి సుమారు 25 వేల విలువగల కూల్ వాటర్ ఫిల్టర్ రంజాన్ తోఫా గా మజీద్ కు అందజేశారు. ఈ సందర్భంగా మజీద్ కమిటీ సభ్యులు గ్రామ ముస్లిం సోదరులు మాట్లాడుతూ రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు ఉంటున్న ముస్లింలకు ఇఫ్తార్ సమయంలో దాహార్తి తీర్చేందుకు కూల్ వాటర్ ఫిల్టర్ ను అందజేయడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపడుతున్న ధ్యాప నిఖిల్ రెడ్డి కు అంతా మంచే జరగాలని మస్జిద్ లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెద్దలు షబ్బీర్ ఆరిఫ్ జబ్బార్ రఫీ ఫక్రుద్దీన్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు ఆదినారాయణ రవి వాల్మీకి దయాకర్ భాస్కర్ రాజు కృష్ణయ్య రమేష్ తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్ల మార్చి 2 (ప్రజా జ్యోతి) నియోజకవర్గంలోని ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మిడ్జిల్ మండలం మసిగొండ్లపల్లి గ్రామానికి చెందిన మెకానిక్ వెంకటయ్య కుటుంబాన్ని మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సీ.లక్ష్మారెడ్డి ఆదివారం మసిగుండ్లపల్లి గ్రామంలోని మృతుడి ఇంటికి వెళ్లి వెంకటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు అదే గ్రామంలో ఇటీవలే మృతి చెందిన రాచలపల్లి చిన్న జంగయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మండలంలోని వివిధ శుభకార్యాలలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాండు యాదవ్ మాజీ ఎంపీపీ బరిగిర సుదర్శన్, మాజీ జెడ్పిటిసి శశిరేఖ బాలు, జంగారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, అమర్నాథ్ రెడ్డి, అశ్వక్, మతిన్, ప్రతాప్ రెడ్డి ,జంగయ్య, శ్రీకాంత్, శ్రీను, యాదయ్య, భీమ్ రాజ్, బంగారు ,శ్రీను, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కుమ్మేర ఆలయ అభివృద్ధికి కృషి

– ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

నాగర్కర్నూల్, మార్చి 2 ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ మండల పరిధిలోని కొమ్మెర గ్రామంలో వెలసిన శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేసి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజష్ రెడ్డి అన్నారు. ఆదివారం దేవాలయంలో నిర్వహించిన శివ పార్వతుల కల్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి గతంలోకూడా నిధులు మంజూరు చేయడం జరిగిందని, రాబోయే రోజులలో కూడా ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేయడంతో, పాటు గ్రామ అభివృద్ధికి కూడ నిరంతరం పాటుపడతానన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, మాజీ ఎంపీటీసీ సంతోష్ రెడ్డి, తుకారం రెడ్డి, కారుకొండ మాజీ ఎంపీటీసీ మిద్దెమల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దుద్దిళ్ళ శ్రీపాదరావు ఆశయాలను యువత అనుసరించి ముందుకు సాగాలి

జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

గద్వాల మార్చి 02 (ప్రజాజ్యోతి ప్రతినిధి): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు 88వ,జయంతి సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివారం ఐ.డి.ఓ.సి ఆవరణంలో దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకుని జిల్లా యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ దుద్దిళ్ల శ్రీపాద రావు గారి చిత్రపటానికి పుష్పమాలలు అర్పించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,దుద్దిళ్ల శ్రీపాద రావు ప్రజాసేవకు అంకితమై,రాష్ట్ర శాసన వ్యవస్థలో తనదైన ముద్ర వేశారన్నారు. శాసనసభ స్పీకర్గా ప్రజాస్వామ్య నియమ నిబంధనలను కాపాడటంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. శ్రీపాద రావు ఆశయాలను యువత అనుసరించి,సమాజ సేవలో అంకితభావంతో ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాస రావు, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి జితేందర్,బిసి సంక్షేమ అధికారి సరోజమ్మ, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం కుటుంబాలకు నిత్యవసర సరుకుల పంపిణీ

– ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై, సర్కుల పంపిణీ

నాగర్ కర్నూల్ మార్చ్ 2(ప్రజా జ్యోతి ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో జుబేదా ఇస్లామిక్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 12 లక్షల రూపాయల వ్యయంతో 5 00 పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ మాసానికి సరిపడా నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి సిద్దిఖ్, జుబేదా వెల్ఫేర్ సంఘం ప్రతినిధులతో కలిసి నిత్యవసర సరుకుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 500 కుటుంబాలకు రంజాన్ మాసంలో సరిపడే నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం నిజంగా అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో ఈ కార్యక్రమం చేపట్టుతున్నామని 12 సంవత్సరాల ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు వివరించారు. దీంతో పాటు పేద ముస్లిం మహిళలకు కుట్టు మిషన్ లో శిక్షణతో పాటు సర్టిఫికెట్స్ తో సహా వారికి మిషన్లను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ లాయర్ రాజేందర్ మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు మాజీ ఎంపీపీ రామనాథం , కాంగ్రెస్ నాయకులు గోపాల్ రెడ్డి , ముస్లిం మైనార్టీ నాయకులు కంట్రోల్ అహ్మద్ , మజీద్ ఇమాములు, అధ్యక్షుడు ఎండిసిద్దిఖ్, ఎండి ఖాజా, జహంగీర్ తదితరులు ఉన్నారు

బీజేపీ జాతీయ అధ్యక్షుడు ఎంపిక కసరత్తు

హైదరాబాద్ మార్చి 02 (ప్రజాజ్యోతి ప్రతినిధి): భారతీయ జనతా పార్టీకి త్వరలో కొత్త అధ్యక్షుడు రాబోతున్నాడన్న వార్తల నేపథ్యంలో..తదుపరి అధ్యక్షపీఠం ఎవరిని వరిస్తుందో అన్న చర్చ సాగుతోం. పార్టీకి విధేయకంగా ఉండడంతో పాటు సంఘ్, పరిషత్ అనుభవం ఉంటే అదనపు ఆకర్షణ కాగలదు. మరోవైపు పార్టీని నడిపించే సత్తా కూడా ముఖ్యం. వివిధ రాష్ట్రాలతో పరిచయం, అందరినీ కలుపుకుపోవడం వంటివికూడా మరీ ముఖ్యం. దీనికితోడు ఛరిష్మా కూడా అసవరం ఉంటుం. ప్రస్తుతం పార్టీలో సంస్థాగత ఎన్నికలు జరుగుతుండగా త్వరలోనే జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే పక్రియ చేపట్టనున్నట్లు తెలుస్తోం. మార్చి 15లోగా దీనిపై పార్టీ నూతన అధినేత పేరును ప్రకటించే అవకాశాలున్నట్లు తెలుస్తోం. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. దీంతో నడ్డా వారసుడెవరు అనేది ఆసక్తికరంగా మారిం. భాజపా రాజ్యాంగం ప్రకారం.. జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే పక్రియను ప్రారంభించే ముందు కనీసం సగం రాష్ట్ర యూనిట్లలో సంస్థాగత ఎన్నికలు పూర్తి చేయాలి. ఇప్పటివరకు 12 రాష్ట్రాల్లో ఆ పక్రియ పూర్తయ్యిం. జాతీయ అధ్యక్షుడి ఎన్నిక కోసం కనీసం మరో ఆరు రాష్ట్రాల్లో యూనిట్ చీఫ్‌లను ఎన్నుకోవాల్సి ఉంటుం. దీంతో భాజపా తమ కార్యాచరణను ముమ్మరం చేసిం. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తమిళనాడు, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, అస్సాం, గుజరాత్ రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రణాళికలు చేపట్టిం. మరోవైపు.. జాతీయఅధ్యక్షుడి పదవికి ప్రతిపాదిత పేర్లను సూచించాలని రాష్ట్ర ఇన్‌ఛార్జ్‌లను అధిష్ఠానం కోరిం. 2019లో భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత 2020లో జేపీ నడ్డా జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతేడాది లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా ఆయన పదవీకాలాన్ని పొడిగించారు. నడ్డా నాయకత్వంలో వివిధ రాష్ట్రాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ భాజపా సత్తా చాటిం. దీంతో మూడోసారి అధికారంలోకి వచ్చిన కాషాయ పార్టీ.. నడ్డాను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకొని ఆరోగ్యశాఖ బాధ్యతలు అప్పగించిం. ఈక్రమంలోనే పార్టీ అధ్యక్ష బాధ్యతలను మరో నాయకుడికి అప్పగించేందుకు సిద్ధమైం. అయితే, ఈ పదవికి ఎవరిని తీసుకోనున్నారనే ఇప్పుడు ఉత్కంఠగా మారిం. రేసులో పలువురి పేర్లు తెర పైకి వస్తున్నాయి. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, రాజస్థాన్ మాజీ సీఎం వసుంధర రాజే, పార్టీ జనరల్ సెక్రటరీ సునీల్ బన్సల్, మహారాష్ట్ర భాజపా అగ్రనేత వినోద్ తావడే పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అయితే బిజెపిలో పేర్లు ప్రచారంలో ఉన్నా...అప్పటికప్పుడు మళ్లీ కొత్త పేర్లు వస్తుంటాయి. అయితే శివరాజ్ సింగ్ చౌహాన్ పేరు ప్రముఖంగా వినపడుతోం.

బ్రాహ్మీ ముహూర్తం శుభదాయకం! (ఆధ్యాత్మికం)

హైదరాబాద్ మార్చి 02 (ప్రజాజ్యోతి ప్రతినిధి): బ్రహ్మ ముహూర్తం లేదా బ్రాహ్మీ ముహూర్తం అన్నది మన సంస్కృతిలో బాగా ప్రాచర్యం కలిగిన అంశం. దీనికి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. కశ్యప బ్రహ్మ, వినతల తనయుడు అనూరుడు. సూర్యుని సారధిగా తన పుత్రున్ని చూడాలన్న కోరికతో వినత తన అండం ముందుగా పగులగొట్టి సగం శరీరం ఉన్న అనూరుడిని బయటకు తెచ్చిం. బ్రహ్మ దేవుడు అనూరుడిని ,సూర్యునికి సారధిగా నియమించి , నీవు భూలోకంలో మొదటగా కనిపించిన కాలాన్నే బ్రహ్మ ముహూర్తం అంటారు. ఈ సమయంలో గ్రహాలు,నక్షత్రాలు ఎటువంటి చెడు చేయలేవని వరమిచ్చాడు. ఒక పనిని ప్రారంభించడానికి ఒక సమయాన్ని అనుకొంటూ ఉంటాం. అలా నిర్ణయించుకున్న సమయాన్ని ముహూర్తం అంటారు. ఏదైనా ఒక పని చేయాలనుకోన్నప్పుడు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా ఒక మంచి సమయాన్ని చూసుకొని దానిని మంచి ముహూర్తంగా నిర్ణఇస్తారు. తెల్లవారుజామును సూర్యోదయానికి ముందు ఉన్న కాలం మంచి ముహూర్తం అంటారు. తెల్లవారుజామును రెండు భాగాలుగా విభజించారు. తెల్లవారుజామున రెండు ఘడియల ముందు కాలాన్ని 48 నిమిషముల ముందు కాలాన్ని ఆసురీ ముహూర్తం అని ఆసురీ ముహూర్తానికి ముందు 48 నిమిషముల ముందు కాలాన్ని బ్రహ్మ ముహూర్తం అంటారు. ప్రతి దినం బ్రహ్మ ముహూర్తమున ప్రారంభించిన పనులు నిర్విరామంగా, ఎటువంటి ఆటంకము లేకుండా జరుగుతాయంటారు. ఎక్కువమం నూతన గృహప్రవేశంనకు ఈ సమయాన్ని ఎన్నుకుంటారు. ఈ సమయంలో పనులో చేస్తే మన మేధస్సుకు, భగవంతుని ఆశీస్సులు తోడవుతాయని అంటారు. ఆ సమయం ప్రశాంతంగా ఉంటుం. సత్వగుణ ఆవిర్భావానికి అనుకూలంగా ఉంటుం. రోజూ ఆ సమయంలో నిద్ర లేవడం ఉత్తమం. ధ్యానానికి, చదువుకోవడానికి ఆ రోజు చేయవలసిన సత్కార్యాలను నిర్ణయించుకోవడానికి అది ఉత్తమ కాలం. బ్రహ్మ ముహూర్తంలో ప్రారంబించాబోయే పనికి తిధి, వార, నక్షత్ర, దుర్ముహూర్త ములను చూసుకోవలసిన పని లేదు. మంచి పని చేయాల్సివచ్చినా , లేదా కొత్త గా ఏదైనా కొనిగోలు చేసి ఉపయోగించాల్సి వచ్చినా , ఆటంకాలు కలుగుతాయేమో అన్న సందేహం లేకుండా ప్రారంభించవచ్చు.

5 నుంచి ఇంటర్ పరీక్షలు

డిజిటల్ వాచీలు బ్యాన్

హైదరాబాద్ మార్చి 02 (ప్రజాజ్యోతి ప్రతినిధి): ఇదంతా హైటెక్ యుగం టెక్నాలజీ చేతిలో ఉంటే ఏదైనా చేయొచ్చు. అయితే టెక్నాలజీని మంచికి ఎంతగా వాడుతున్నారో చెడుకు కూడా అంతే సమానంగా, ఇంకో మాట చెప్పాలంటే ఓ మెట్టు ఎక్కువే వాడుతున్నారు. అయితే హైటెక్ కాపీయింగ్ అనేది ఈమధ్య మరీ పెరిగిపోయిం. పరికరాలతో కాపీయింగ్ సులువుగా చేసేస్తున్నారు. అసలు టెక్నాలజీ ఉపయోగించి ఆ కాపీయింగ్ ఎలా చేస్తున్నారో కనిపెట్టడం కూడా అంత సులువు కాదు. అందుకే పరీక్షల సమయం దగ్గర పడుతున్నప్పుడు, ఇటు పరీక్షలు నిర్వహించే వారికి, తల్లిదండ్రులకు కాపీయింగ్ పై పెద్ద టెన్షన్ ఏర్పడుతుం. ఇప్పుడు ఇంటర్ ఎగ్జామ్స్ కి టైం దగ్గర పడుతుం. విద్యార్థులందరూ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారు. మార్చి ఐదు నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ నిర్వహించేందుకు బోర్డ్ అని ఏర్పాట్లు చేసిం. అయితే ప్రభుత్వం కూడా పరీక్షలపై సమీక్ష నిర్వహించిం. సాధారణంగా పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, డిజిటల్ వాచీలు ఇవన్నీ పూర్తిగా బ్యాన్ చేశారు. ఇ ఎప్పటినుంచో అమల్లో ఉన్న అంశం. అయితే అన్ లాగ్ వాచ్ లు అదే మామూలు గడియారాలు చేతికి ధరించి ఎగ్జామ్స్ కు వెళ్ళవచ్చు అనేది గత సంవత్సరం వరకు ఉన్న నిబంధన. కానీ, ప్రస్తుతం టెక్నాలజీ పెరిగిపోవడంతో ఎవరు ఎక్కడ ఎలా టెక్నాలజీతో కాపీకి పాల్పడుతున్నారో అర్థం కాని పరిస్థితి ఉండటంతో అనలాగ్ వాచ్ లను కూడా ఎగ్జామ్ హాల్ లోకి అనుమతించకూడదని ప్రభుత్వం నిర్ణయించిం. తెలంగాణ సిఎస్ శాంతి కుమారి పరీక్ష ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా గతంలో ఇంటర్ విద్యార్థులకు చేతికి అనలాగ్ వాచ్ లను అనుమతించేవారు. ఇకనుంచి అవి కూడా బ్యాన్ చేయాలని సిఎస్ అధికారులకు సూచించారు. దీంతో మార్చి 5 నుంచి జరిగే ఇంటర్ ఎగ్జామ్స్‌కి చేతికి ఎటువంటి గడియారం పెట్టుకున్న పరీక్ష హాల్లోకి అనుమతించరు. అయితే మూడు గంటల పరీక్ష రాసేటప్పుడు విద్యార్థులు టైం చూసుకుంటూ దాని అనుగుణంగా ఎగ్జామ్ రాస్తుంటారు. అందుకోసమే విద్యార్థులకు సమయం తెలిసే విధంగా ప్రతి 30 నిమిషాలకు ఒకసారి అలారం మోగించాలని దాంతోపాటు ఇన్విజిలేటర్లు కూడా ప్రతి అరగంటకి టైం చెబుతూ ఇప్పటివరకు ఎంత టైం గడిచిపోయిం.. ఇంకా ఎంత సమయం మిగిలి ఉం.. అనే విద్యార్థులకు చెప్పబోతున్నారు.

జగనన్న మోసపోయాడు

హైదరాబాద్ మార్చి 02 (ప్రజాజ్యోతి ప్రతినిధి): జగనన్న మోసపోయాడు అంతే వైసీపీ నేత, మాజీ మంత్రి విడదల రజని సోషల్ మీడియాలో ఆసక్తికర పోస్టు పెట్టారు. జనం ఎవరూ జగనన్నను మోసం చేయలేదు, జగనన్న మోసపోయాడు అంతే అంటూ ఆ పోస్టులో పేర్కొన్నారు. పేదల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ప్రజా నాయకుడు జగనన్న అని కీర్తించారు. ఈ మేరకు విడదల రజని ఓ వీడియోను కూడా పంచుకున్నారు. ఆ వీడియోలో విడదల రజని కార్లో కూర్చుని ఉండగా... ఓ మహిళ కారు విండో వద్ద నిలుచుకుని మాట్లాడడం చూడొచ్చు. "మేం అందరం జగనన్నకే ఓటేశాం అక్కా... మేం మోసం చేయలేదు అక్కా... మాకు తెలిసిన వాళ్లుకూడా జగనన్నకే ఓటేశారు అక్కా... మేం ఎంతమందిని అడిగినా, మేం జగనన్నకే వేశాం అని చెప్పారు... ఈవీఎంలు మోసం చేశాయి కానీ, అన్నను జనం మోసం చేయలేదు అక్కా" అంటూ ఆ మహిళ పేర్కొనడం వీడియోలో ఉంది. కాగా, ఎక్కడ్నించి వచ్చారు అంటూ ఆ మహిళను విడదల రజని ప్రశ్నించగా.... చోడవరం అంటూ ఆమె బదులిచ్చింది.

జాతీయ స్థాయి మాథ్స్ పోటీల్లో విజేతగా ల్యాదల్ల 'వికాస్ స్కూల్' విద్యార్థి..

దామెర, మార్చి 02 (ప్రజాజ్యోతి):
జాతీయ స్థాయి మాథ్స్ పోటీల్లో ల్యాదల్ల 'వికాస్ స్కూల్' విద్యార్థి విజేతగా నిలిచాడు. ఆదివారం హైదరాబాద్ లో విశ్వం ఎడ్యుటెక్ వారు నిర్వహించిన జాతీయ స్థాయి అబాకస్ వేదిక్ మాథ్స్ పోటీల్లో దేశవ్యాప్తంగా ఏడు రాష్ట్రాల విద్యార్థులు పాల్గొనడం

జరిగింది. దామెర మండలం ల్యాదల్ల గ్రామంలోని వికాస్ హై స్కూల్ కు చెందిన బి అయాన్ రెండవ తరగతికి చెందిన విద్యార్థి స్టార్ జూనియర్ లెవెల్ వన్ లో మూడవ బహుమతి గెలుచుకోవడం జరిగింది. విశ్వం ఎడ్యుటెక్ సీఈవో సతీష్ మరియు ప్రశాంత్ బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అబాకస్ టీచర్ ప్రణయ, వికాస్ హై స్కూల్ హెడ్మాస్టర్ ఎండి అక్బర్, శ్రీజ, యాకూబ్ పాషా మొదలగు వారు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

హసన్ పర్తి, మార్చ్-02(ప్రజాజ్యోతి):
చారిత్రక నగరమైన వరంగల్ కు మామునూరు ఎయిర్ పోర్ట్ ను మంజూరు

చేయించిన సీఎం రేవంత్ రెడ్డికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు గ్రేటర్ పరిధిలోని 55 డివిజన్ భీమారం బస్టాండ్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య, కె ఆర్ నాగరాజు చిత్రపటాలకు పాలభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజితా వెంకటేశ్వర్లు చిత్రపటాలకు కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బూర సారంగపాణి, డివిజన్ అధ్యక్షుడు సంగాల ప్రేమ్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షుడు మార్క్ రాజ్,ఆకుల కుమార్, సంగాల చిట్టిబాబు, సంగాల ఇస్సాక్ , బూర నరేష్, సంగాల పరమేష్, సంగాల సుమన్,ఆకుతోట ప్రకాష్,అల్లం సన్నీ తదితరులు పాల్గొన్నారు.

చలివాగు ప్రాజెక్టు కాలువ నిర్మాణ పనులకి అక్రమ మొరం

చోద్యం చూస్తున్న అధికారులు

శాయంపేట ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి:
కోట్ల రూపాయల వ్యయంతో చలివాగు ప్రాజెక్టు కాలువ నిర్మాణ పనులు చేపట్టారు. అధికారుల అండదండలతో కాంట్రాక్టర్ అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా మొరం తవ్వకాలు జరిపి ప్రభుత్వానికి గండి పెడుతున్నాడు, అధికారులు చోద్యం చూస్తున్నట్టు ఉండిపోతున్నారే తప్ప ఇలాంటి వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం

లేదంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. చలివారు ప్రాజెక్టు కాల్వ పనులకి నాసిరకం మొరం పోస్తూ, నాసిరక కాంక్రీట్ తో సాగుతున్న పనులు నాణ్యత లోపిస్తుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి, చలివాగు ప్రాజెక్టు కింద వేల ఎకరాల భూములకు ఈ కాల్వ ద్వారా పొలాలకు నీరు అందిస్తారు. 10 కోట్ల రూపాయలతో చేపట్టిన నిర్మాణ పనులు అధికారుల పర్యవేక్షణ లేకపోవడం తో కాంట్రాక్టర్ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నాడని ప్రాజెక్టు నిర్మాణ కాలువ పనుల్లో నాణ్యత లోపిస్తే రైతులు నష్టపోతారని కోట్ల రూపాయలు నీళ్లపాలవుతాయని స్థానికుల అభిప్రాయాలు వెల్లువెత్తుతున్నాయి, ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే మరియు అధికారులు చొరవ తీసుకొని కాలువ పనుల్లో నాణ్యత లోపించకుండా తగు చర్యలు తీసుకోవాలని పలువురు భావిస్తున్నారు.

గొడవలు వద్దు.. రాజీ ముద్దు

జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

ముల్కనూర్, వంగర పోలీసుల పిలుపు

భీమదేవరపల్లి, మార్చి 2 ప్రజా జ్యోతి:

ఈనెల 8న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ సద్వినిని చేసుకోవాలని ముల్కనూర్, వంగర పోలీసులు పిలుపునిచ్చారు. వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవిత కాలం కొనసాగుతాయి. ఒక వేల ఇంతటితో కలిసుంటాము అని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే సమసిపోతాయి. మీరే తేల్చు కో%శీ%డి వివాదాలు కావాలా. రాజీలు కావాలా? ఈనెలతే 08న హన్మకొండ కోర్టులో "జాతీయ మెగా లోక్ అదాలత్" ఉంది కాబట్టి ... మీ పై కానీ, మీకు తెలిసిన వాళ్ల పై గాని ఏమైనా కేసులు ఉంటే వాటిని కాంప్రమైజ్ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులు పూర్తిగా క్లోజ్ చేయ బడును. 1. యాక్సిడెంట్ కేసులు, 2.కొట్టుకున్న కేసులు,3.చీటింగ్ కేసుల కు సంబంధించిన కేసులు,4.వివాహ బంధానికి సంబంధించిన కేసులు,5.చిన్నచిన్న దొంగ తనం కేసులు, 6.కరోనా అప్పుడు వేసిన నో మాస్క్ కేసులు ,డ్రంక్ అండ్ డ్రైవ్ ,ఓపెన్ డ్రింకింగ్ కేసులు ఇతర రాజీ పడ దగు కేసులు, మొదలైనవి... ఈ నేషనల్ లోకదాలత్ లో కాంప్రమైజ్ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చు, కాబట్టి ఈ అవకాశాన్ని కేసు ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పోలీసులు కోరారు. దీనికోసం ఫిర్యాదు దారుడు , నేరస్తులు అందరూ తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని నాలుగవ అడిషనల్ జె ఎఫ్ సి ఎం కోర్ట్ హన్మకొండ /ముల్కనూర్ ,వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో నీ వారు హాజరుకావాలని ముల్కనూర్ ఎస్సై సాయి బాబు, వంగర ఎస్సై దివ్య తెలిపారు.

మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

శాయంపేట ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి :
మామునూరు ఎయిర్పోర్ట్ అభివృద్ధికి అనుమతిస్తూ కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల మండలంలోని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ తెలంగాణ అభివృద్ధికి ఎప్పుడు కట్టుబడి ఉంటుందని దానికి నిదర్శనమే ఈ రోజున ఎయిర్పోర్ట్ అభివృద్ధికి అనుమతులు ఇస్తూ 450 కోట్ల రూపాయలను మంజూరు చేయడమని వరంగల్ జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు జరగడం వల్ల ఈ ప్రాంతం అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని అదేవిధంగా ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని ఉపాధి కల్పన దొరుకుతుందని వ్యాపారాలు కూడా పెద్ద ఎత్తున వ్యాపారం కూడా జరుగుతుందని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్

రాయరాకుల మొగిలి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ అధినేతగా దేశానికి ఏ ఏ రాష్ట్రాలకు ఏమేమి అవసరాలు ఉన్నాయో వాటిని గుర్తించి రాష్ట్రాలకు నిధులు కేటాయిస్తారని తెలంగాణ అభివృద్ధికి నరేంద్ర మోడీ ఎప్పుడు కట్టుబడి ఉన్నారని సబ్కా సాత్ సబ్కా వికాస్ అనే నినాదంతోనే కేంద్ర ప్రభుత్వం ఉన్నదని మామునూరు ఎయిర్పోర్టు మంజూరు చేయడం చాలా హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, సీనియర్ నాయకులు భూతం తిరుపతి, కోమటి రాజశేఖర్ భూత అధ్యక్షులు కడారి చంద్రమౌళి, కన్నెబోయిన రమేష్,మునుకుంట్ల చంద్రమౌళి, పున్నం సాంబయ్య, బత్తుల రాజేష్,పైడిమల్ల సుధాకర్, ఎర్ర తిరుపతిరెడ్డి, కొంగరి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

ఓకే తండాలో దుర్గమ్మ బొడ్రాయి ప్రతిష్టాపన

పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఝాన్సీ రెడ్డి

రాయపర్తి, మార్చి 2, ప్రజా జ్యోతి:
రాయపర్తి మండలంలోని ఏకే తండాలో నూతన బొడ్రాయి

పండుగ, నూతన హనుమాన్ విగ్రహ ప్రతిష్టపన, మరియు దుర్గమ్మ పండుగలో ఆదివారం ముఖ్య అతిథిగా పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి .రాయపర్తి మండలంలోని ఏకే తండా గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి పండుగ, దుర్గమ్మ పండుగ, మరియు నూతన హనుమాన్ విగ్రహ ప్రతిష్టపన కార్యక్రమాలలో ఆదివారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా, వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి పండుగలు మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజాన్ని ఏకం చేస్తాయని, సాంస్కృతిక వారసత్వాన్ని కొనసాగించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అదనంగా, వారు గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే మద్దతుతో తన పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఝాన్సి రెడ్డి వెంట బ్లాక్ అధ్యక్షులు హమ్యా నాయక్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మండల పార్టీ నాయకులు, టిపిసిసి మాజీ రాష్ట్ర కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, గ్రామ నాయకులు, తదితరులు, ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ గార్ల టౌన్ అధ్యక్షుడిగా గద్దపాటి నరసింహారావు

గార్ల,మార్చి 2(ప్రజా జ్యోతి)
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మంద కృష్ణ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ జిల్లా,మండల,గ్రామ స్థాయిలో నూతన కమిటీల నియామకం కోసం గార్ల మండలం జీవంచిపల్లి

గ్రామం బొడ్రాయి సెంటర్ లో సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ గార్ల టౌన్ అధ్యక్షుడిగా గద్దపాటి నరసింహారావు మాదిగను నియమిస్తూ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మహబూబాబాద్ జిల్లా ఇంఛార్జి గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ నియమించారు.
శనివారం గార్ల మండలం జీవంచిపల్లి లో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ విస్తృత స్థాయి సమావేశంలో ఈ మేరకు నూతన కార్యవర్గాన్ని నియమించారు ఈ సమావేశానికి ముందుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమ అమరవీరులకి నివాళులర్పించి ఆ తర్వాత ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు గుగ్గిళ్ల పిరయ్య మాదిగ మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ తప్పకుండా అమలు అవుతుంది మన రాష్ట్రం కూడా సుముఖంగా ఉన్నట్లు చెప్పారు. ఉద్యమం చివరి దశ కి చేరుకుంది. కావున ప్రతి ఒక్క మాదిగ బిడ్డ నీ ఉద్యమంలో భాగమై రాబోవు తరాలకు ఆదర్శంగా ఉండాలని అన్నారు. మందకృష్ణ మాదిగ భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాల్లో భాగం కావాలని అలాగే జనాభా దామాషా ప్రకారం మాదిగ కులంకు రావాల్సిన రిజర్వేషన్ 15% వాటా అనేది కచ్చితంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరినామని చెప్పారు. మాదిగ యువత అంతా కూడా చదువుల బాటపట్టి ఉద్యోగ నోటిఫికేషన్లకు సన్నద్ధం కావాలని అలాగే రాజకీయ ఆర్థిక పరమైన విషయాల ఎదగాలని అని అన్నారు లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమం జరుగుతుంది. అని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల ఉద్యమం తుది దశకు వచ్చింది అని అన్నారు. జిల్లా నాయకులు గంట శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకి ఆకర్షితులు కావద్దని కేవలం చదువు ద్వారానే మనకు అందాల్సిన ఫలాలు సరిగ్గా అందుతాయి అని అన్నారు. గార్ల ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షుడిగా గద్దపాటి నరసింహారావు తో పాటు ఉపాధ్యక్షుడుగా సిరిపంగి రంజిత్,ప్రధాన కార్యదర్శిగా వడ్డేపల్లి మహేష్, అధికార ప్రతినిధి రంపే గిరివర్మ, ట్రెజరీగా దుద్దెల పవన్, ప్రచార కార్యదర్శి వంగూరి అజయ్, వల్లపుదాసు చైతన్య, దేశపాక శ్రీకాంత్, ఆర్గనైజర్ దేశపాక సాయినాథ్ కోఆర్గనైజర్ గా తిప్పారపు నాగరాజు,ఏర్పుల విజయ్ గౌరవ సలహాదారులు గిన్నారపు సీతారాములు,జింక రవి,కత్తుల ప్రశాంత్,సలహాదారులు గా మెరుగు క్రాంతి, పెద్దపంగి హనుమంతరావు, తర్రి శ్రీకాంత్ ఈ సందర్భంగా గద్దపాటి నరసింహారావు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు గుగ్గిళ్ల పిరయ్య,గార్ల బయ్యారం కన్వీనర్,జిల్లా నాయకులు గంటా శ్రీను,పోలేపాక ప్రవీణ్,జిల్లా మహిళా నాయకురాలు కత్తుల రేణుకా,రజియా,సావిత్రి, మంగలి స్వర్ణలత,చికూర్తి రవీందర్, పల్లేపంగు నాగరాజు తో పాటు ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మున్ముందు సంఘ బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తా అన్నారు.

ఏడిఎంఎస్‌పై అసత్య ప్రచారాలు చేయకండి

- 1500 షోరూమ్‌లతో దూసుకుపోతున్న సంస్థ

- మరిపెడ డిస్ట్రిబ్యూటర్ రహీమోద్దీన్

మరిపెడ,మార్చి02(ప్రజా జ్యోతి)
ఎడిఎంఎస్ సంస్థపై కావాలని కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని,అలాంటి వారిని సహించేది లేదని ఎడిఎంఎస్ మరిపెడ డిస్ట్రిబ్యూటర్ స్టార్ ఏజెన్సీ రహీమోద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. కాలుష్యాన్ని నియంత్రిస్తూ పర్యావరణాన్ని కాపాడుతూ భారతదేశంలో 1500 షో రూములతో ఏడిఎంఎస్ సంస్థ మార్కెటింగ్ రంగంలో దూసుకెళ్తున్న తరుణంలో,కంపెనీ ఆర్థికంగా బలోపేతం అవుతున్న క్రమంలో మన సంస్థ ఎదుగుదలను ఓర్వలేని ఇతర ఎలక్ట్రిక్ బైక్ కంపెనీలు తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారు. ఏడిఎంఎస్ సంస్థ గవర్నమెంట్ అప్రూవల్ సంస్థ దీనిని ప్రతి ఒక్కరూ గమనించగలరు. ఈ సంస్థ సుమారు రూ.500 కోట్ల టర్నోవర్ తో ఎలక్ట్రిక్ ఈ బైక్ ల రంగంలో దుసుకుపోతుంది. మన సంస్థకు 18 రకాల లైసెన్సులు ఉన్న ఎకైక కంపెనీ ఏడిఎంఎస్,ఎవరు అధైర్య పడొద్దు అని ఇలాంటి తప్పుడు వార్తలను తిప్పి కొట్టాలని మరిపెడ డిస్ట్రిబ్యూటర్ స్టార్ ఏజెన్సీ రహీమోద్దీన్ తెలియచేశారు.

ఘనంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

భీమదేవరపల్లి, మార్చి 2 ప్రజా జ్యోతి:
యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భీమదేవరపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కుల అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర యువజన

కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా జరపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గజ్జల రమేష్ ,చిటుకూరి అనిల్ , బొల్లంపల్లి రాజు ,మాడుగుల చింటూ, అరవింద్ గౌడ్ , దిలీప్, రాజు,బొల్లంపల్లి రంజిత్, చిటుకూరి నితిన్, నిఖిల్, మహేష్ ,సందీప్, ,వేణు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

వివిధ శుభ కార్యాల్లో పాల్గొని ఆశీర్వదించిన ఎమ్మెల్యే..

ఆత్మకూరు, మార్చి 02 (ప్రజాజ్యోతి):
వివిధ శుభ కార్యాల్లో పాల్గొని పరకాల శాసన సభ్యులు ఆశీర్వదించారు. ఆదివారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆత్మకూరు మండలం గూడెప్పాడు గ్రామానికి

చెందిన వంగర సతీష్ కుమార్తె నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణకు హాజరై ఆశీర్వదించినారు. ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన ఎల్లబోయిన రవి యాదవ్ కూతురి వివాహానికి వచ్చి ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, గూడెపాడు గ్రామ కమిటీ అధ్యక్షుడు కందికొండ రఘుపతి, మండల ఉపాధ్యక్షులు చిదురాల శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు తనుగుల సందీప్, ప్రధాన కార్యదర్శి అలువాల రవి, మంతుర్తి రవి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

పీరని ప్రవీణ్ వివాహ వేడుకల్లో పాల్గొన్న ఝాన్సీ రెడ్డి

రాయపర్తి, మార్చి2, ప్రజా జ్యోతి:
రాయపర్తి మండల కేంద్రంలో పట్టణ యువజన నాయకుడు పిరణి ప్రవీణ్, స్వాతి ల వివాహమహోత్సవా వేడుకలో ఆదివారం పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ

ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొని వదువరులకు నూతన వస్త్రాలను బహుకరించి ఆశీర్వదించారు . ఝాన్సి రెడ్డి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్య నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, టిపిసిసి మాజీ రాష్ట్ర కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,మండల పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, తదితరులు, ఉన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ నాయకులు

రాయపర్తి ,మార్చి 2, ప్రజా జ్యోతి:
రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం రాయపర్తి మండలం కేశవపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల పార్టీ యూత్ అధ్యక్షుడు ముత్తడి సాగర్ రెడ్డి సమీప బంధువు శ్వేత రెడ్డి, ప్రమోద్ రెడ్డిల వివాహం



కిష్టపురం క్రాస్ రోడ్డు వద్ద విఆర్ గార్డెన్స్ లో జరుగగా ఈ వివాహ వేడుకలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ ముఖ్య నాయకులు బద్దం వేణుగోపాల్ రెడ్డి, నాగరాజు, ఆర్ఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామి పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు.

ఇకేపేట గ్రామం, ఈకే పేట తండా యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ ఎన్నిక

సంక్షేమ పథకాలను ప్రచారం చేయాలి

నడిగూడెం, మార్చి 2, ప్రజా జ్యోతి:
రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండు

మహేందర్ గౌడ్ కోరారు. ఆదివారం మండలంలోని ఎక్లాసు గాని పేట గ్రామంలో మరియు తండాలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో నూతన గ్రామ శాఖ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిటీ సభ్యులంతా పార్టీ బలోపేతానికి ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియపరిచేందుకు కృషి చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు గెలుపుకు కృషి చేయాలన్నారు. యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బొల్లి కొండ నాగేందర్ తాండ అధ్యక్షుడిగా భూక్య నరేష్ ను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు దేవ బత్తిని రమేష్ గారు మండవ నర్సయ్య గారు పాల్గొన్నారు.

మస్జీద్‌లో రంజాన్ ఉపవాసాల కాలమానిని ఆవిష్కరణ

మిర్యాలగూడ, మార్చి 02,(ప్రజాజ్యోతి): రాష్ట్ర మైనారిటీ ఆశ్రమ పాఠశాలల ఆధ్వర్యంలో ప్రచురించిన రంజాన్ మాసం ఉపవాసాల కాలమానిని ఆదివారం పట్టణంలోని మస్జిద్ సరాయే మీరాలంలో ముసల్లియాన్ లు , జర్నలిస్టులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ మైనారిటీ ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ అరుణ మాట్లాడుతూ పాఠశాలలో ఉపవాసం ఉండే విద్యార్థినిల కోసం సహర్, ఇఫ్తార్ ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. పాఠశాలలో విద్యార్థినిలలో సుమారు 160 మంది ఉపవాసం ఉన్నారని తెలిపారు. మెను ప్రకారం భోజనం ఏర్పాటు

చేశామని ఆమె తెలిపారు. వార్షిక పరీక్షలు ఉన్న విద్యార్థులు ఉపవాసం ఉండటం లేదన్నారు. కాలమానిని ఆవిష్కరించిన వారిలో జర్నలిస్టులు, ముసల్లియాన్ ఖాజా హామీదుద్దిన్, ఎండీ.అస్లం, ఎంఎ. సమీఖాద్రీ, ఎండి.ముజీబ్, ఎంఎ.ఖాదర్, ఎండీ.జహంగీర్, ఎండి.అరిఫ్, ఎండి.మౌలానా, ఎండి. మొయిజ్ లున్నారు.

ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

దామరచర్ల , మార్చి 02,(ప్రజాజ్యోతి): మండలంలోని గణేష్ పహాడ్ గ్రామంలో ఆదివారం జరిగిన ధ్వజస్తంభం బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) పాల్గొన్నారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ హనుమత్, సీతా లక్ష్మణ సమేత రామాలయంలో ధ్వజస్తంభం ప్రతిష్టను, బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవాన్ని పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ కు పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ప్రత్యేక పూజలో

పాల్గొన్నారు. ఆ శ్రీరామచంద్రుని ఆశీస్సులతో గ్రామస్తులు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, రవితేజ నాయక్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గాలం వెంకన్న యాదవ్, ధనావత్ సిద్దు నాయక్, తాజా మాజీ సర్పంచ్ బంటు కిరణ్, కర్ణం మోహన్ రెడ్డి, నాగు నాయక్ కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

గిరిజనుల పట్ల ఉన్న మమకారానికి మంత్రి ఉత్తమ్ కు కృష్ణానాయకు కృతజ్ఞతలు

మఠంపల్లి మార్చి 2 ప్రజా జ్యోతి

గిరిజనుల పట్ల రాష్ట్ర పౌరసరఫరాల,నీటిపారుదల శాఖమంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఉన్న మమకారం మరువలేనిదని హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ భూక్య కృష్ణ నాయక్ అన్నారు. ఆదివారం మంత్రి ఉత్తమ్ ను మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణ నాయక్ మాట్లాడుతూ హుజూర్ నగర్ నియోజకవర్గ ప్రజలతోపాటు గిరిజనులు ఎల్లప్పుడూ ఆయన వెంటే ఉంటారని గిరిజన తండాలు అభివృద్ధి పరచటంలో మంత్రులు ఉత్తమ్ కృషి మరువలేనిది అన్నారు. హుజూర్ నగర్ కోదాడ నియోజకవర్గాలు ఆయనకు ఎల్లప్పుడు కంటికి రెప్పలా ఉంటాయని కృష్ణ నాయక్ అన్నారు. మంచి భవిష్యత్తు ఉంది మరిన్ని పదవులు చేపట్టాలని కృష్ణనాయకుని మంత్రి ఉత్తమ్ అభినందించారు. ఈ సందర్భంగా మరోసారి కృష్ణానాయకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

జర్నలిస్టు రఘు మృతి బాధాకరం

జర్నలిస్టు రఘు కుటుంబానికి అండగా ఉంటాం
జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా ఉండాలి
జర్నలిస్టు రఘు చిత్రపటానికి నివాళులర్పించిన మందకృష్ణ మాదిగ

కోదాడ టౌన్, మార్చి 2 (ప్రజా జ్యోతి):
ఎలక్ట్రానిక్ మీడియా కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు జర్నలిస్టు పడిశాల రఘు మృతి తనకు ఎంతో బాధ కలిగించిందని ఎమ్మార్పీఎస్

వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రఘు కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు ఆదివారం కోదాడ పట్టణం అంబేద్కర్ కాలనీలోని రఘు నివాసానికి వెళ్లి మాదిగ జర్నలిస్టు ఫోరం, ఎంఆర్పీఎస్ నాయకులు తో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మీడియా రంగంలో సుదీర్ఘకాలం అనుభవం ఉన్న రఘు సమాజంలో మార్పునకు, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం నిస్వార్థంగా పనిచేశారని ఆయన సేవలను కొనియాడారు. రఘు కుటుంబానికి మాదిగ జర్నలిస్టు ఫోరం ఎమ్మార్పీఎస్ పక్షాన అండగా ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రభుత్వం జర్నలిస్టులకు అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, ఎం జె ఎఫ్ జిల్లా నాయకులు పిడమర్తి గాంధీ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు యలమర్తి రాము మాదిగ, ఎం జె ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీకాంత్, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, ఎం జె ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు చీమ శేఖర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు, కాంపాటి శ్రీను, గంధం యాదగిరి, గంధం పాండు, బెజవాడ శ్రావణ్, రావి స్నేహాలత చౌదరి, తమలపాకుల లక్ష్మీనారాయణ, వడ్డేపల్లి కోటేష్, గుడిపాటి కనకయ్య, ఏపూరి సునీల్ రత్నాకర్, మిట్ట గడుపుల మోసయ్య, మల్లెపంగు సూరి, మొలుగూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

మార్చ్ 8న ఐద్వా ఆధ్వర్యంలో జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయాలి...!

– ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి

మిర్యాలగూడ, మార్చి 02,(ప్రజాజ్యోతి):
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8న ఐద్వా ఆధ్వర్యంలో జిల్లాలోని మండల, పట్టణ కేంద్రాలలో జరిపే వేడుకలను

విజయవంతం చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు పోలేబోయిన వరలక్ష్మి ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి పిలుపునిచ్చారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో విఫలం చెందుతుందని అన్నారు. ఆర్టీసీ బస్సు మినహాయించి ఏ ఒక్కటి అమలు కావడం లేదని అన్నారు. ప్రతి మహిళకు 2500 ఇస్తామన్నా మాట ఏమైందని ప్రశ్నించారు. కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం అన్నారని అవి నీటి మూటలుగా మిగిలాయన్నారు. రాష్ట్రంలో మహిళలపై దాడులు దౌర్జన్యాలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారం కొరకు మార్చి నెలలో సర్వేలు, రిలే నిరాహార దీక్షలు,ధర్నాలు చేయనున్నట్లు తెలిపారు. పెద్ద ఎత్తున మహిళాలను సమీకరి స్తామని తెలిపారు. విద్యా వైద్యం అందించుటలో ప్రభుత్వాలువెనకబడుతున్నాయని, ప్రభుత్వ దావఖనాల లో సరియైన వైద్యం అందడం లేదని తెలియజేశారు. పెరుగుతున్న ధరలు మరొక పక్క నిరుద్యోగం, పనులు లేకపోవడంతో ప్రజలు దుర్భరమైన జీవితాలు అనుభవిస్తున్నారని అన్నారు. పట్టణ కేంద్రాలలో ఉపాధి పనులు కల్పించుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ అభయ హస్తం భూమిలేని ప్రతి ఒక్క కుటుంబానికి ఇవ్వాలని కోరారు. పోరాటాలకు పెద్ద ఎత్తున మహిళలు కదిలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలోఐద్వా జిల్లా నాయకులు అరుణ, బీబమ్మ, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా స్థాయి యోగాసన పోటీలో విజేతలకు అభినందనలు

మిర్యాలగూడ, మార్చి 02,(ప్రజాజ్యోతి):
మిర్యాలగూడ పట్టణంలోని యోగ క్లబ్ లో ఆదివారం యోగాసన

పోటీలలో విజేతలను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. తెలంగాణ యోగ ప్రచార సమితి ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి యోగాసన పోటీలు సూర్యాపేట బ్రహ్మణ మండపం లో ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో మిర్యాలగూడ యోగా క్లబ్ సాధకులు గుడిపాటి కోటయ్య, కంచర్ల శ్రీనివాసరెడ్డి, బీరవెల్లి సతీష్ రెడ్డి, యన్. దుర్గాప్రసాద్, ఎం అంజిరెడ్డి లు ప్రథమ, ద్వితీయ ,తృతీయ బహుమతులు పొందారు. బహుమతులు పొందిన యోగసాధకులను గురూజీలు అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా యోగా క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు చీదళ్ల వెంకటేశ్వర్లు, కోలా సైదులు గురూజీలు మాట్లాడుతూ నిత్యం యోగా సాధన చేయడం వల్ల ఆరోగ్యం లభిస్తుందని, ఆరోగ్యమే ఈరోజు మనిషికి నిజమైన ఐశ్వర్యమని ప్రతి ఒక్కరూ యోగా సాధన చేయాలని ఈ యోగాను అంతర్జాతీయ స్థాయిలో నిలుపుతూ అందరికీ మిర్యాలగూడ క్లబ్ ఆదర్శంగా ఉండే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యోగా సాధకులు పైడిమర్రి సురేష్, కర్నాటి శేఖర్, ఆలంపల్లి శ్రీనివాస్, బొగ్గరపు శ్రీనివాస్, దోమలపల్లి నాగయ్య, పోలిశెట్టి లక్ష్మయ్య, రాచయ్య, శంకర్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి స్వేరో కుటుంబానికి అండగా ఉంటా

కడుపు చల్ల కార్యక్రమం రేపటి తరానికి దిక్సూచి
స్వేరో ఆత్మీయ పలకరింపులో పాల్గొన్న డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

పెన్ పహాడ్, మార్చి 2, (ప్రజా జ్యోతి)
నాతో అడుగులు అడుగై పేద విద్యార్థుల ఉన్నతమైన చదువుల కోసం పోరాడుతున్న ప్రతి ఒక్కరు స్వేరో నెట్వర్క్ లో భాగమైన గురుకుల తల్లిదండ్రుల

కుటుంబాలకు అండగా ఉంటానని స్వేరో నెట్వర్క్ వ్యవస్థాపకులు సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ (రిటైర్డ్ ఐపీఎస్) అన్నారు. ఆదివారం పెన్ పహాడ్ మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన గురుకుల తల్లిదండ్రుల కమిటీ రాష్ట్ర నాయకురాలు పల్లె పంగు రాణి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా స్వేరో అనుబంధ సంఘమైన గురుకుల తల్లిదండ్రుల సూర్యాపేట జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షుడు బొల్లికొండ వీరస్వామి ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాణి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... రాణి గురుకుల తల్లిదండ్రుల కమిటీలో కొనసాగుతూ గురుకులాల అభివృద్ధికి అనేక ఉద్యమాలు చేశారని పేర్కొన్నారు. ఈ స్వేరో నెట్వర్క్ లోకి ఎంతోమందిని భాగస్వాములు చేయడానికి అహర్నిశలు కృషి చేశారని ఆమె సేవలను గుర్తు చేశారు. అలాంటిది ఈరోజు ఆమె మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని, ఆమె ఇద్దరు బిడ్డలకు స్వేరో నెట్వర్క్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. స్వేరో చరిత్రలో గొప్ప నియమం ఈ కడుపు చల్ల కార్యక్రమమని కళు ళ సీసా లతో,, మందు బాటిల్లతో కాదు పాలు,పండ్ల రసాలతో ఆత్మీయ పలకరింపు కార్యక్రమం చేయడం రేపటి తరానికి చక్కటి దిక్సూచి అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత గొప్పగా ఏర్పాటు చేసిన సూర్యాపేట జిల్లా కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆధ్వర్యంలో సేకరించిన సుప్రీం స్వేరో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సమక్షంలో రాణి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వేరో ఎగ్జిక్యూటివ్ చైర్మన్ మామిడాల ప్రవీణ్ కుమార్, చీఫ్ కన్వీనర్ బల్గూరి దుర్గయ్య, స్వేరో రాష్ట్ర అధ్యక్షుడు చిలక బత్తిని వీరన్న,తల్లిదండ్రుల కమిటీ జిల్లా అధ్యక్షుడు రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ నరసయ్య, రాష్ట్ర నాయకులు దాసరి శ్రీను, మాతంగి రాములు, జాన్ కుమార్, కొండగడుపుల ఎల్లయ్య, ఆకారపు భాస్కర్, చెరుకుపల్లి లక్ష్మణ్,మర్రి శోభ, ఎలిజబెత్, నకిరేకంటి వెంకట్, దారమల్ల ప్రకాష్, చెడుపంగు నాగార్జున, మంద సుజాత,రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి అధిక సంఖ్యలో కమిటీ సభ్యులు పాల్గొని రాణి కి నివాళులర్పించారు.

మిలియన్ మార్చ్ ను విజయవంతం చేయాలి

వలిగొండ,మార్చి 02(ప్రజాజ్యోతి న్యూస్) :
తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో ఈ నెల 10 న హైదరాబాద్లో ట్యాంక్

బండ్ నుండి అమరవీరుల స్తూపం నిర్వహించే మిలియన్ మార్చ్ ను విజయవంతం చేయాలని ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిష్టాఫర్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో జేఏసీ ఆధ్వర్యంలో మిలియన్ మార్చ్ కరపత్రం ఆవిష్కరించి, ఉద్యమకారులు ర్యాలీ నిర్వహించి ముఖ్యమంత్రికి వారి సమస్యలు పరిష్కరించాలని ఉత్తరాలు రాసి పోస్టు బాక్స్లో వేశారు. ఈ కార్యక్రమంలో కళ్లెం లక్ష్మారెడ్డి, శీలం స్వామీ, గాజుల యాదగిరి, మారగోని శ్రీనివాస్, పబ్బు లక్ష్మయ్య, మల్లం వెంకటెష్, మంటి రమేష్, బంతిని రవీందర్,పిట్టల విజయలక్ష్మి, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

భూవిముక్తి పోరాటాల వారసత్వం తోముందుకెళ్లాలి...!

– గాదే శ్రీనివాసరెడ్డి 43 వ వర్ధంతి సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ, మార్చి 02,(ప్రజాజ్యోతి):
తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ

పోరాట వారసత్వంతో భూమి విముక్తి పోరాటాల వారసత్వాన్ని కొనసాగిస్తూ కమ్యూనిస్టు పార్టీలు ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు,మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు . మిర్యాలగూడ పట్టణంలో ఆదివారం కామ్రేడ్ గాదే శ్రీనివాస్ రెడ్డి 43 వ,వర్ధంతి సభలో వారు పాల్గొని మాట్లాడుతూ మిర్యాలగూడ ప్రాంతంలో పేద ప్రజనికానికి భూమి దక్కాలని ఎర్రజెండా నాయకత్వాన ప్రతి పేదవాడీ కోసం జరిగిన మహోత్తర భూ పోరాటంలో పాల్గొని బడుగు బలహీన వర్గాల కోసం తన ప్రాణాన్ని ధారబోసినటువంటి కామ్రేడ్ గాదే శ్రీనివాస్ రెడ్డి వారసత్వాన్ని కొనసాగించడానికి సిపిఎం పార్టీ కార్యకర్తలంతా అహర్నిశలు కృషి చేయాలన్నారు.

పాలకుల విధానాలు చూసి ప్రజలు విసిగిపోయారని రాబోయే కాలమంతా ఎర్రజెండాదేనన్నారు. దోపిడి ఉన్నంతవరకు ఎర్రజెండా ఉంటుందని కమ్యూనిస్టులను అంత%శీ% చేయడం ఎవరి తరం కాదని చెప్పారు. ప్రజా సమస్యలపై ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమాలు చేస్తామన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం మెజార్టీ కోల్పోయిన స్వభావం మాత్రం మార్చుకోలేదని విమర్శించారు సంక్షేమాన్ని రద్దుచేసి రాజ్యాంగాన్ని చట్టాన్ని తన గుప్పెట్లో పెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు. మైనార్టీలపై దాడులు చేస్తూ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని విమర్శించారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా రైతు ఉద్యమాలుజరుగుతున్నాయని భవిష్యత్తులో శ్రామికరంగ ఉద్యమాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ఇచ్చిందని ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్యం స్వేచ్ఛ కల్పిస్తూ నిర్బంధాలను రద్దు చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో అఖిలపక్షాల అభిప్రాయాలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో ప్రజా ఉద్యమాలకు గురికావాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుల రవి నాయక్, మల్లు గౌతమ్ రెడ్డి,శీనన్న సహచరి గాదె పద్మమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పిల్లుట్ల సైదులు, మహిళా సంఘం పట్టణ కార్యదర్శి అరుణ, నాయకులు గాయం వీరారెడ్డి బ్రహ్మచారి, వినోద్ నాయక్,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

నూతన వస్త్రధారణ మహోత్సవానికి

హాజరైన మాజీ డీసీసీబీ పోచారం భాస్కర్ రెడ్డి!

(ప్రజా జ్యోతి) ఆర్ సి మార్చ్ 2 బీర్కూర్. కామారెడ్డి జిల్లా, బీర్కూర్ మండల కేంద్రంలో మాజీ ఎంపిటిసి సందీప్ పటేల్ కుమారుడు శ్రీకర్ కుమార్తె నూతన వస్త్రధారణ మహోత్సవానికి, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి హాజరై ఆశీర్వదించారు. ఒరేయ్ వంట నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌కు పరామర్శించిన

ఎస్సీ ఎస్టీ రాష్ట్ర అధ్యక్షుడు కార్యపురం రంగన్న గంగన్న

(ప్రజా జ్యోతి) మార్చ్ 02 బీర్కూర్. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్ రోడ్డు ప్రమాదంలో ఒక కాలును కోల్పోవడముతో, విషయం తెలుసుకున్న మాజీ ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్ మరియు రాష్ట్ర అధ్యక్షులు కాదే పురం గంగన్న ఆయనను పరామర్శించి సానుభూతిని తెలియజేశారు .ఆరోగ్యపరంగా సలహాలు సూచనలు చేశారని తెలిపారు.

గల్ఫ్ మృతుల కుటుంబాలకు ఎక్స్గ్రేషియా విడుదల

రామారెడ్డి మార్చ్ 02 (ప్రజా జ్యోతి) గల్ఫ్ లో మరణించిన 113 కుటుంబాలకు 5 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా అందజేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

ఎన్నో ఏండ్లుగా గల్ఫ్ కార్మికులను ఏ ప్రభుత్వం ఆదుకోక పోయినప్పటికీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఇచ్చిన మాట ప్రకారం గల్ఫ్ కార్మిక మృతుల కుటుంబాలను ఆదుకోని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుండడం అర్థించదగ్గ విషయం.అని సీఎం రేవంత్ రెడ్డి కి జి డబ్ల్యూ ఏసి రామారెడ్డి మండల ప్రెసిడెంట్ బండ సురేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలుపురు. అలాగే రామారెడ్డి మండల పరిధిలో గల గ్రామాల లోని వారు గల్ఫ్ కి వెళ్లి తప్పిపోయిన వారి కుటుంబాలను కూడా ఆదుకోవాలని కోరడం జరిగింది.గల్ఫ్ లో తప్పిపోయిన వారి కుటుంబాలకు కావాల్సిన సహాయం చేయగలరని సీఎం ని బండ సురేందర్ రెడ్డి కోరుతున్నాట్లు పత్రికా ముఖంగా తెలపడం జరిగింది.

మాజీ ఎమ్మెల్యేకు

ఆహ్వాన పత్రిక అందజేత

రామారెడ్డి మార్చ్ 02 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండలం గొల్లపల్లి గ్రామంలో మల్లన్న పండుగ సందర్భంగా యాదవ సంఘం తరపున ఎల్లారెడ్డి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ లీ కి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. అటికెల పెద్ద మల్లేష్ యాదవ్, రామారెడ్డి మండల మాజీ ఎంపీపీ నా రెడ్డి దశరథ్ రెడ్డి మరికంటి బుచ్చన్న, రామారెడ్డి మండల మాజీ రైతు కమిటీ అధ్యక్షులు గురజాల నారాయణరెడ్డి, గ్రామ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు రెడ్డి మల్లేశ్, పడిగేల శ్రీనివాస్, పోతునూరి ప్రసాద్, గొల్లపల్లి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

వర్గీకరణ లోపాలను సవరించి అమలు చేయాలి

- ఈ నెల 4 నుంచి డప్పులతో ర్యాలీ
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ పీ, అనుబంధ సంఘాల జిల్లా సమావేశం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం 30 ఏండ్లుగా మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలు ఉద్యమాలు చేస్తున్నారన్నారు. ఎందరో మాదిగ అమరవీరుల త్యాగాల వల్ల నేటి వర్గీకరణ అనేది సమాజం గమనించిందని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన వర్గీకరణను స్వాగతిస్తున్నాం కానీ రాష్ట్ర ప్రభుత్వం చేసిన వర్గీకరణలో లోపాలు ఉన్నాయని వాటిని సవరించి శాస్త్రీయంగా రిజర్వేషన్లు అన్ని కులాలకు పంచాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ డిమాండ్ కు తలొగ్గి రాష్ట్ర ప్రభుత్వం మళ్ళీ జస్టిస్ షమీం అక్తర్ గడువును నెల రోజులు పెంచడం జరిగిందని, కానీ మాదిగలు ఈ సమయంలో అప్రమత్తంగా ఉండాలని మంద కృష్ణ మాదిగ ఈ నెల 4 నుంచి 10 వరకు కార్యాచరణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యాచరణను తుచ తప్పకుండా అమలు చేయాలని పిలుపునిచ్చారని, మాదిగ సమాజం కొంత మంది మాదిగ ద్రోహులను గమనించాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం మాదిగలను మోసం చేసే పనిలో ఉందని,జస్టిస్ షమీం అక్తర్ మాదిగ,మాదిగ ఉప కులాలకు ఇచ్చిన 9 శాతం న్యాయమే అని మాదిగలకు మోసం చేసే కుట్రకు తెరలేపిందని,దీని కోసం కొంత మంది మాదిగ ద్రోహులను చేరదీసి మాదిగల మహాత్ముడు అయిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ మీద అవాకులు చెవాకులు పేలేలా ఒత్తిడి చేస్తుందని, దీనిని గమనించి మాదిగలు కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే రోజులలో రాజకీయ సమాధి కట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు సరికెల పోశెట్టి మాదిగ, ఎంఎంఎస్,జాతీయ నాయకులు యమున మాదిగ,గంధమల నాగభూషణం మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి లసింగరీ భూమన్నా మాదిగ,ఉపాధ్యక్షులు రొడ్డ ప్రవీణ్ మాదిగ,ఆకారం రమేష్ మాదిగ, వినోద్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఐవిఎఫ్ తెలంగాణ

రక్తదాన కార్యక్రమాలు అభినందనీయం

- ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు ఐవిఎఫ్ కే గర్వ కారణం
- ఐవిఎఫ్ ఢిల్లీ అధ్యక్షుడు అశోక్ అగర్వాల్

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 2. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషనల్ (ఐవిఎఫ్) మరియు కామారెడ్డి రక్తదాతల సమూహము ఆధ్వర్యంలో సంవత్సరకాలంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం 22 మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించి 2306 యూనిట్ల రక్తాన్ని సేకరించి ఈ ఘనతను సాధించిన మొట్టమొదటి సంస్థగా భారతదేశంలో నిలపడం అభినంద నీయమని హైదరాబాదులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఐవిఎఫ్ ఢిల్లీ అధ్యక్షులు అశోక్ అగర్వాల్ అన్నారు. ఈ విజయానికి కారకులైన తెలంగాణ ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా మరియు సేవాదళ్ చైర్మన్ డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్, ఉపాధ్యక్షులు గంప ప్రసాద్ ఎర్రం చంద్రశేఖర్ లను అభినందించి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ అగర్వాల్ మాట్లాడుతూ దేశంలోనే ఇప్పటివరకు ఏ సంస్థ సాధించినటువంటి రికార్డును తలసేమియా చిన్నారుల కోసం రక్తాన్ని అందజేయడం ద్వారా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ మరియు కామారెడ్డి రక్తదాతల సమూహం జరిగిందని, చిన్నారుల ప్రాణాలను కాపాడు కోసం ఇప్పటివరకు 4500 యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించి తల సేమియా సికిల్ సెల్ సొసైటీ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలకు అందజేయడం సాధారణ విషయం కాదని సకాలంలో రక్తాన్ని అందజేస్తూ చిన్నారుల ప్రాణాలను కాపాడుతున్న రక్తదాతలకు సహకరిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన

కార్యదర్శిగా వరదబట్టు వేణు రాజ్ నియామకం

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వరదబట్టు వేణు రాజ్ నియామయ్యారు. ఎన్ ఎస్ యు ఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న వేణురాజ్ రాష్ట్ర కమిటీలో నియామకమైన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వేణు రాజ్ విలేకరులతో మాట్లాడుతూ ఈ గత 7 సంవత్సరాలుగా జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడిగా అనేక విద్యార్థి నిరుద్యోగ సమస్యలపై పోరాటం చేయడమే కాకుండా జిల్లా, రాష్ట్రస్థాయిలో విద్యార్థి నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషిచేసిన నా కష్టాన్ని గుర్తించి ఈరోజు రాష్ట్ర కమిటీలో చోటు కల్పించిన ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఇంచార్జ్ లు మహమ్మద్ ఫహద్ , ప్రతీక్ సింగ్, రాష్ట్ర అధ్యక్షుడు ఎడవల్లి వెంకటస్వామి, అలాగే నా నియామకానికి కృషి చేసిన జిల్లా కాంగ్రెస్ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నియమించిన జిల్లా ప్రధాన కార్యదర్శిలలో నాకు మొదటి ప్రాధాన్యత కల్పించడంతో నా మీద మరింత బాధ్యత పెరిగిందని జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడిగా ఎలాగైతే విద్యార్థి సంఘం బలోపేతానికి కృషి చేశానో, అలాగే రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కూడా శక్తివంచన లేకుండా అహర్నిశలు విద్యార్థి సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అలాగే నా ఈ ప్రయాణంలో నాకు సంపూర్ణ మద్దతు తెలిపి నాకు సహాయ సహకారాలు అందించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ పెద్దలకు , నాతోటి జిల్లా కమిటీ ఎన్ ఎస్ యు ఐ సభ్యులకు, నాయకులకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో నిజామాబాద్ అదనపు డి.సీ.పీ (అడ్మిన్) బస్వారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతి వేడుకలు నిర్వహించారు. నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ సింధు శర్మ ఆదేశాల మేరకు దుద్దిళ్ల శ్రీపాదరావు ఫోటోకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అదనపు డి.సి.పి (అడ్మిన్) బస్వారెడ్డి మాట్లాడతూ మూడుసార్లు శాసనసభ సభ్యులుగా ఎన్నికై,శాసనసభ స్పీకర్ గా పని చేశారని తెలిపారు. ఆయన ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులను పట్టించుకునే వారన్నారు. 1999 ఏప్రిల్ 13 సంవత్సరంలో మహాదేవపూర్ మండలం అన్నారం కు తన అనుచర వర్గంతో వెళ్ళి వస్తున్న సమయంలో మార్గమధ్యంలోని అడవుల్లో ఆయన వాహనాన్ని నక్సలైట్లు ఆపి ఆయనతో మాట్లాడాలని చెప్పి,లోపలికి తీసుకెళ్లి తుపాకీతో కాల్చి చంపారని తెలిపారు. ఎన్నడు అపకారాన్ని తలపెట్టని నాయకుడిని హతమార్చిన మావోయిస్టులపై విమర్శలు గుప్పుమన్నాయన్నారు. ఇప్పటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డి.సి.పీ (ఏ.ఆర్) రాంచందర్ రావు,ఆఫీసు సూపరింటెండెంట్ శంకర్, ఆర్ఐ (వెల్ఫేర్) శ్రీనివాస్, పోలీస్ కార్యాలయం సిబ్బంది, సి.సి. ఆర్.బి సి.ఐ సతీష్, సిబ్బంది, సి.ఎస్సి, ఆర్.ఎస్.ఐ నిషిత్, ఐటి కోర్, పోలీస్ కంట్రోల్ రూం, సంట్రల్ కంప్లైంట్ సెల్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

- సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ దాసు

ధర్పల్లి(ప్రజా జ్యోతి) 2 మార్చి ఆరు గ్యారంటీల హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో విఫలం అయ్యిందని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ దాసు అన్నారు. ధర్పల్లి మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ముఖ్యుల సమావేశం ఆదివారం రోజు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై దాసు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి ప్రభుత్వం పై ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు గృహ జ్యోతి పథకం మహాలక్ష్మి పథకం రైతుబంధు రైతు బీమా రెండు లక్షల రుణమాఫీ ఇందిరమ్మ ఆత్మీయ భృతి ఇందిరమ్మ ఇల్లు తదితర హామీలను ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచింది. హామీలను పూర్తిస్థా యిలో అమలు అమలు కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలుపరచి అన్ని పార్టీలతో కలుపుగోలుగా ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. కేంద్రంలో బిజెపి సర్కార్ మతోన్మాద ఫాసిస్ట్ విధానాలను అవలంబిస్తుందని ఆయన అన్నారు. మతోన్మాదం రోజు రోజుకి పెరిగి వైరస్లా మారిందని ఆయన అన్నారు. ఇకనైనా రేవంత్ సర్కార్ ఇచ్చిన హామీలను అమలుపరచి మోడీ మతోన్మాద వ్యతిరేక చర్యలకు అడ్డుకట్ట చేయడానికి అన్ని పార్టీలతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. లేదంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వాలకు పడుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి సూర్య శివాజీ. భీంగల్ సబ్ డివిజన్ కార్యదర్శి బాలయ్య. డివిజన్ నాయకులు మార్క్స్. నిమ్మల భూమేష్. సంజీవ్. చిన్న గంగాధర్. శంకర్. పద్మ. వెంకటి. తదితరులు పాల్గొన్నారు.

కురుమ యువ చైతన్య సమితినూతన కమిటీ ఎన్నిక

- పాల మల్లేష్ కురుమ

రామారెడ్డి మార్చ్ 01 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో స్థానిక కురుమ సంఘ భవనంలో ఆదివారం కురుమ చైతన్య సమితి నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు మామిడి సంజీవ్ కురుమ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. గొల్లపల్లి గ్రామ అధ్యక్షులుగా కందూరి నరేష్ కురుమ, ఉపాధ్యక్షులు గా జీర్ల మహేష్ కురుమ,వర్కింగ్ ప్రెసిడెంట్ కందూరి సుమన్ కురుమ, ప్రధాన కార్యదర్శి రెడ్డి మల్లేష్ కురుమ,కోశాధికారి కందూరి మహేష్ కురుమ, ప్రచార కార్యదర్శి జీర్ల నాగరాజు కురుమ,కార్యదర్శి కందూరి సుధాకర్ కురుమ, సలహాదారులు కందూరి లింగం కురుమ, కందూరి నరసింహులు కురుమ, కార్యవర్గ సభ్యులు జేపీ మహేష్ కురుమ, జీర్ల పాల బీరయ్య కురుమ, రెడ్డి బీరయ్య కురుమలను సంఘ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కురుమ యువ చైతన్య సమితి వ్యవస్థాపక సభ్యులు చెలిమేటి గంగాధర్ కురుమ, జిల్లా నాయకులు ఎంకంపల్లి దేవయ్య కురుమ, మండల నాయకులు పర్స మహేష్ కురుమ, గొల్లపల్లి కురుమ కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీని పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్

- మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్

రామారెడ్డి మార్చ్ 02 (ప్రజా జ్యోతి) మాజీ రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ఆదివారం రామారెడ్డి మండలం రెడ్డిపేట గ్రామ మాజీ ఎంపీటీసీ రాజా గౌడ్ ని పరామర్శించడం జరిగింది. గత వ్రారం రోజుల క్రితం గాయాలు తగలడంతో విషయం తెలుసుకుని మాజీ ఎంపీటీసీ రాజ గౌడ్ ను పరామర్శించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రామారెడ్డి మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి, నల్లవెల్లి అశోక్, బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి, మద్దికుంట గ్రామ మాజీ ఎంపీటీసీగ్రాజేందర్, కామారెడ్డి టౌన్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, టౌన్ యూత్ ప్రెసిడెంట్ భాను, సొసైటీ వైస్ చైర్మన్ రమేష్, రామారెడ్డి ఎంపీటీసీ రజిత రాజేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలలో ఘనంగా ఫెవరేల్ డే సెలబ్రేషన్స్

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: ఆర్మూర్ పట్టణంలోని నారాయణ పాఠశాలలో ఫేరవల్ డే సెలబ్రేషన్స్ ఘనంగా జరిగాయని పాఠశాల ప్రిన్సిపల్ రజని కుమారి తెలిపారు. తొమ్మిదవ తరగతి విద్యార్థులు,పదవ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శనలు చేశారని,పదవతరగతి విద్యార్థులకు తమ మనసులోని భావాలను వ్యక్తపరిచారని తెలిపారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. పదవ తరగతి విద్యార్థులు ఎస్సెస్సీ పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జీఎం గోపాల్ రెడ్డి,డీజీఎం రమణ రెడ్డి, ఏజీఎం శివాజీలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్స్ నరేష్,అజీమా, కల్పనా, ఏవో నవీన్,డిన్ సందీప్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కబ్జాకు గురవుతున్న గజ్యా నాయక్ తండ అంగడి బజార్

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి(మాచారెడ్డి) మార్చి 2. మాచారెడ్డి మండల కేంద్రం గాజ్య నాయక్ తండ అంగడి బజార్ లోని గ్రామపంచాయతీ కి చెందిన స్థలం రోజు రోజుకు కబ్జాకు గురవుతుందని మాజీ ఉప సర్పంచ్ తోకల కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. కొన్ని పత్రికలలో ఈ స్థలానికి చెందిన విషయంపై పలు వార్త పత్రికలో ప్రచురితం కావడంతో భూమిని కబ్జా చేస్తున్న వ్యక్తులు ఒక సోషల్ వాట్సాప్ ద్వారా బూతులు తిడుతూ తోకల కిషన్ బెదిరిస్తున్నారని అతను వార్త పత్రికల విలేకరులకు తెలిపారు. ఇట్టి విషయంపై మాజీ ఉపసర్పంచ్ తోకల కిషన్ మాచారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని తెలిపారు. మాచారెడ్డి ఎస్సై అనిల్ కుమార్ ఫిర్యాదును తీసుకోగా అట్టి ఫిర్యాదును దర్యాప్తు చేస్తానని దానిపై పూర్తి విచారణ చేసి మీకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారనీ తోకల కిషన్ తెలిపారు. గ్రామ పంచాయతీకి చెందిన భూములో వేసిన రేకుల షెడ్డును గ్రామపంచాయతీ అధికారులు తీసి వేయని యెడల డి ఎల్ పి ఓ కి ఫిర్యాదు చేస్తానని ఆయన తెలిపారు.

రథోత్సవంలో పాల్గొన్న మేకల కనకయ్య

మర్కుక్ మార్చి 02(ప్రజాజ్యోతి)

సుమారు 500 సం,,లకు పూర్వమే కాకతీయ నిర్మాణ శైలిలో నిర్మితమై నిర్మాణమైన అంగడికిష్టాపురం గ్రామంలో కొలువు దీరిన లయకారుడు, భక్త సులభుడు అయిన శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి పంచాహ్నిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం రథోత్సవంలో బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు ,ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్ ఉమామహేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలకు తన వంతుగా రూ.5116 ఆలయ చైర్మన్ బల్లి శ్రీనివాస్ గుప్తాకు ఆలయ ప్రధాన అర్చకులు గుండం భట్ల వెంకట నరసింహ శర్మ,గ్రామ తాజా మాజీ సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్ జాలని యాదగిరి (సీనియర్ జర్నలిస్ట్)తో కలసి అందజేశారు.

నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం

–మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

తొగుట మార్చ్ 02(ప్రజా జ్యోతి): దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో

నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వెంకట్రావుపేట కు చెందిన కల్లెపు సత్తమ్మ (70) మరణించగా ఆమె పార్టీవ దేహానికి నివాళి అర్పించి కుటుంబకులను పరామర్శించారు.. తనవంతుగా రూ. 3000 ఆర్థిక సహాయం అందించారు. పరామర్శించిన వారిలో గ్రామ పార్టీ అధ్యక్షులు పులిగారి శివయ్య, రైతుబందు మాజీ అధ్యక్షులు బండారు స్వామి గౌడ్, నాయకులు పిట్ల వెంకటయ్య, ఈదుగల్ల పర్శరాములు, ఎర్రోళ్ల చంద్రం, సుతారి రాంబాబు,కల్లెపు సత్తయ్య, నవీన్, నరేష్ తదితరులు ఉన్నారు.

ఉపాధి హామీ కూలీలకు వెంటనే కూలి డబ్బులు చెల్లించాలి

–దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షులు పోతరాజు శంకర్

చిన్నకోడూర్ , మార్చి 1(ప్రజా జ్యోతి):

మండల పరిధి అనంతసాగర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు వెంటనే పెండింగ్

బిల్లులు చెల్లించాలని.ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షులు పోతరాజు శంకర్ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల పని వద్ద సౌకర్యాలు టెంటు .నీరు. పస్టేడ్ బాక్స్. పని వద్ద ఉండాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ మండల నాయకులు రేష్మ ,అశోక్, రాధిక ,మేఘమాల, ఫీల్డ్ అసిస్టెంట్ బాబు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్

రాయపోల్ మార్చి 2 ప్రజా జ్యోతి:

రాయపోల్ మండల కేంద్రానికి చెందిన దుడుక బాలమణి –నర్సింలు దంపతుల కుమారుడు వివాహం హైమద్ నగర్ ఫంక్షన్ లో ఆదివారం జరగగా ఈ వివాహ వేడుకలకు మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి



శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట దౌల్తాబాద్ ఉమ్మడి మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చింతకింది మంజూరు, హనుమంతు రాజు, దుడుక శ్రీనివాస్, దుడుక కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మోహన్ రావు ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్

రాయపోల్ మార్చి 2 ప్రజా జ్యోతి:

ఇటీవల విద్యుత్ ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ విశ్రాంతి తీసుకుంటున్న దొమ్మాట మాజీ సర్పంచ్ మోహన్ రావు ను మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ ఆదివారం దౌల్తాబాద్ మండలం దొమ్మాట గ్రామంలో మోహన్ రావు నివాసంలో మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ పరామర్శించారు. మోహన్ రావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యుత్ ప్రమాదం జరగడానికి కారణం జరిగిన తీరును తెలుసుకొని విచారం వ్యక్తం చేశారు. వైద్యుల సలహా మేరకు చికిత్స కొనసాగిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చింతకింది మంజూరు, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన మిత్రులు

రాయపోల్ మార్చి 2 ప్రజా జ్యోతి

స్నేహితులంటే కలిసి తిరగడం చదువుకోవడమే కాదు స్నేహితులు, స్నేహితుల కుటుంబాలు కష్టాలలో ఉన్నప్పుడు మేమున్నామంటూ చేయూతనివ్వడమే నిజమైన స్నేహానికి నిదర్శనం. రాయపోల్‌మండల పదవ తరగతి 2007- 2008 బ్యాచ్ కి చెందిన స్నేహితులలో ఒకరైన రాయపోల్ గ్రామానికి చెందిన బ్యాగరి రమేష్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. ఆదివారం వారి కుటుంబ సభ్యులను స్నేహితులు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాతోపాటు కలిసి చదువుకున్న బ్యాగరి రమేష్ అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమని, మా స్నేహితుడు రమేష్ లేని లోటు తీర్చలేనిది, కానీ మా స్నేహానికి గుర్తుగా వారి కుటుంబానికి భరోసాను కల్పించడానికి రూ.41 వేలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. రమేష్ కు భార్య కళ్యాణి ఇద్దరు కూతురులు ప్రణతి, ఐశ్వర్య ఉన్నారు. వీరిది అసలే నిరుపేద కుటుంబం తండ్రి లేని ఇద్దరు చిన్న ఆడపిల్లలతో బ్రతుకు పోరాటం సాగించడం కళ్యాణికి తలకు మించిన భారంగా మారింది.వారికి ఇక ముందు కూడా చేదోడు వాదోడుగా ఉంటామని మనోధైర్యం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ 2007-2008

బ్యాచ్ స్నేహితులు పంబాల వెంకటేష్, కొంగరి స్వామి, అరికెల కరుణాకర్, సింగరబోయిన ఆంజనేయులు,లోట్ల మధుసూదన్ రెడ్డి, మాదాస్ నర్సింలు గౌడ్, గ్రామస్తులు పుట్ట కరుణాకర్, బ్యాగరి స్వామి, బ్యాగరి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

బిగ్ టీవీ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం

హుస్నాబాద్, మార్చి 02 (ప్రజా జ్యోతి):

ప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం ఉచిత మెడికల్ క్యాంపులు ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకోవడానికి ఉపయోగపడతాయని జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు.

పట్టణ కేంద్రంలోని శివాజీ నగర్ లోని రైతు బజార్ లో బిగ్ టీవీ ఆధ్వర్యంలో సివిఎం హాస్పిటల్ కరీంనగర్, బాలవికాస సహకారంతో నిర్వహించారు. ఈ మెగా హెల్త్ క్యాంపులో సుమారు 110 మందికి వివిధ రకాలైన ఆరోగ్య సమస్యలకు బిపి, షుగర్ టెస్ట్ చేసి వారికున్న ఆరోగ్య సమస్యలను నివృత్తి చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇతర దేశాల్లో ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్త, మూత్ర, గుండె పరీక్షలు చేసుకుంటారని మన దగ్గర కేవలం అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు మాత్రమే ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ సమయాన్ని, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తారని ఇటువంటి మెగా హెల్త్ క్యాంపు లలో ఆరోగ్య పరీక్షలు చేసుకొని ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో బిగ్ టివి ఆధ్వర్యంలో పేద ప్రజల కోసం 100కు పైగా ఒకే రోజు ఉచిత మెగా మెడికల్ క్యాంపులు నిర్వహించడం అభినందనీయం అన్నారు. తాత్కాలిక ఆరోగ్య సమస్యల కోసం ఇక్కడ మెరుగైన వైద్య సేవలను అందించి ఉచిత మందులు పంపిణీ చేయడం అదేవిధంగా ఏమైనా దీర్ఘకాలిక సమస్యలు ఉన్నట్లయితే వారి హాస్పిటల్ లో సేవలు అందించడానికి ముందుకు రావడం హర్షనీయమన్నారు. అందరికీ ఆరోగ్యమే మహాభాగ్యం అన్నట్లు బిగ్ టీవీ అధ్వర్యంలో పేద ప్రజల కోసం ఇటువంటి సేవా కార్యక్రమాలకు ఎప్పుడు చేయడానికి ముందుంటామని సివిఎం హాస్పిటల్ చైర్మన్ చట్ల శ్రీధర్ అన్నారు. పట్టణంలోని మహిళలకు వివిధ రకాలైన సమస్యల కోసం ప్రత్యేక స్త్రీల వైద్య నిపుణులు వచ్చి పలు సూచనలు, సలహాలు, వైద్య సేవలు అందించడం తోపాటు ఉచితంగా మందులు ఇవ్వడం, ఇటువంటి సేవా కార్యక్రమాలు ముమ్ముందు కూడా చేయాలని హుస్నాబాద్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ రవీందర్ అన్నారు. ఈ మెగా హెల్త్ క్యాంపులో సివిఎం హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ చట్ల శ్రీధర్ ఎండి జనరల్ మెడిసిన్, డాక్టర్ సుస్మిత చట్ల గైనకాలజీ డాక్టర్ చట్ల సుస్మిత, డిఎమ్ఓ డాక్టర్ సువర్ణ డిఎమ్ఓ, సివిఎం హాస్పిటల్ ఇన్చార్జ్ శ్రీధర్ రెడ్డి, సివిఎం హాస్పిటల్ సిబ్బంది శివరాం, రజిత, శిరీష, హుస్నాబాద్ బాలవికాస బాధ్యులు జ్యోతి, నిర్మల, శ్రీమతి, బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు వల్లపు రాజు, భూక్య సరోజన, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి హసన్, పున్నసది, కమల, రాజయ్య, పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

పేద ఇంటి ఆడబిడ్డకు పుస్తె మట్టెల బహుకరణ

కొల్చారం (ప్రజాజ్యోతి) మార్చి 2:

పేదింటి ఆడ బిడ్డల పెళ్లిళ్లకు తన వంతు సహకారం చేస్తున్న

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీరారెడ్డి అని భాజపా కొల్చారం మండల శాఖ అధ్యక్షుడు పంతులు హరీష్ పేర్కొన్నారు. ఆదివారం నాడు కొల్చారం మండల పరిధిలోని సీతారాం తండా గ్రామంలో సరితా బాయ్ రవికుమార్ ల కుమార్తె లావణ్య వివాహానికి తనవంతుగా పుస్తెమెట్టలను బహుకరించారు. అలాగే చిన్న ఘనపూర్ గ్రామంలోని ఎరుకల మరియమ్మ రత్నయ్యల కూతురు వివాహానికి పుస్తె మట్టలను బహుకరించారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ గొప్ప మనసున్న వ్యక్తి రాంరెడ్డి రఘువీరారెడ్డి అని నర్సాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఎందరో పేదింటి ఆడబిడ్డల వివాహానికి పుస్తె మట్టెలు బహుకరిస్తున్న మహానాయకుడు రఘువీరారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు పల్లె రవికాంత్, బాబా గౌడ్, పులబోయిన పెంటయ్య, మల్లేష్ యాదవ్, బిజెపి మండల గిరిజన మోర్చా అధ్యక్షుడు కేతావత్ ఫుల్ సింగ్, సీనియర్ నాయకులు సంతోష్ , లాలా సింగ్, రమేష్ మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

అల్లాదుర్గం మార్చి 01(ప్రజాజ్యోతి)

అల్లాదుర్గంమండల్ 2004-2005 సంవత్సరంలో జడ్పీహెచ్ఎస్ ముస్లాపూర్ పాఠశాలలో పదవ తరగతి చదివిన

విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణంలో కలుసుకున్నారు పూర్వ విద్యార్థులంతా జ్ఞాపకాల గుర్తు చేస్తూ గురువులైన విజయ్ కుమార్ రాజేష్ కుమార్ విజయ్ కుమార్ స్వామి రాంచందర్ రావు ఘనంగా సన్మానించారు 20 ఏళ్ల తర్వాత కలుసుకున్న వారంతా తమ వయసును మరిచి సందడి చేశారు పాఠశాల పరిసరాల నాటి మధుర సంస్మృతులను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు నాటి గురువులు రుణపడి ఉంటామని పేర్కొన్నారు ఈరోజు తమ అనుభవిస్తున్న జీవితమంతా నాటి విద్యా బోధన వలనే సాధ్యమైందని తెలిపారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు , రమేష్ శివకుమార్ మొగులయ్య అనిల్ వెంకటేశం కృష్ణ %అశీ%నర్సింలు వినోద్ ముఖేష్ బీరప్ప మల్లేశం కిష్టయ్య రమేష్ శివరాజ్ రాజు యాదయ్య అమ్మాయిలు వీరమని నరసమ్మ సుజిత సంగీత నవనీత శశికళ నిర్మల మహేశ్వరి శ్రావణి భూలక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా మాజీ స్పీకర్ జయంతి వేడుకలు

మెదక్ (ప్రజాజ్యోతి) మార్చి 2 :

కిశే,దుద్దిల్ల శ్రీపాద రావు, మాజీ స్పీకర్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్న సందర్భంగా ఆదివారం కలెక్టర్ ప్రధాన సమావేశ మందిరంలో యువజన మరియు క్రీడల

అధికారి వై.దామోదర్ రెడ్డితో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేశారు . అనంతరం కలెక్టర్ శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజల కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో క్రీడా సంఘాల నాయకులు, క్రీడాకారులు, విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

అల్లాదుర్గం మార్చి 01 (ప్రజాజ్యోతి):

అల్లాదుర్గం.. గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని ముస్లాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ గుప్తా, ఉపాధ్యక్షులు నాయకిని నర్సింలులు అన్నారు. అల్లాదుర్గం మండలంలోని ముస్లాపూర్ లో 5

లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ఆదివారం సిసి రోడ్ల ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అవేర్నిశలు కృషి చేస్తుందని, గ్రామాల సర్వతోముఖ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. పేద ప్రజల ఆర్థిక అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాడని, రెండు లక్షల రుణమాఫీ, ఒకేసారి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ రాష్ట్ర అభివృద్ధి తో పాటు, అందోల్ నియోజవర్గంలోని అన్ని మండలాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాడని, కొనియాడారు.తన రైతు భరోసా, ఉచిత బస్సు ప్రయా ణం, ఇప్పటికే అమలు చేస్తుందని, ఇందిరమ్మ ఇల్లు, గృహలక్ష్మి పథకాలు త్వరలో అమలుచేసి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడమే కాంగ్రెస్ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ అధ్యక్షులు టేక్మాల్ వెంకట్, నాయకులు చక్రపాణి ,రాజు మైనుద్దీన్, పుండరీకం, రాజ్ కుమార్,, దుర్గయ్య, కిష్టయ్య బాబు తదితరులు పాల్గొన్నారు.

కవి గాయకుడు దరువు అంజన్నను పరమర్శించిన ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సామాజిక ప్రజా సేవకురాలు సుల్తానా ఉమర్

రాయపోల్ మార్చి 2 ప్రజా జ్యోతి

ఓయూ జేఏసీ చైర్మన్, కవి గాయకులు దరువు అంజన్న మాతృమూర్తి మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించారు ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకులు మహమ్మద్ సుల్తానా ఉమర్. ఆదివారం గాజులరామారం హైదరాబాద్ అంజన్న

నివాసంలో వారి కుటుంబాన్ని పరామర్శించి లలితమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుడు ఓయూ జేఏసీ చైర్మన్ కవి గాయకులు దరువు అంజన్న మాతృమూర్తి లలితమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. ఇట్టి విషయం తెలుసుకుని వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగిందన్నారు. లలితమ్మ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. దరువు అంజన్న తెలంగాణ ఉద్యమంలో తన ఆట పాటలతో క్రియాశీలకంగా పోరాటం చేశారని అలాంటి వ్యక్తి తల్లి మృతితో తీవ్ర మనస్థాపన గురయ్యారని, మనోధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఫౌండేషన్ కోశాధికారి మహమ్మద్ ఉమర్,మహమ్మద్ ఇంతియాజ్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి చెందిన వధువు కు పుస్తె మట్టలు అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల రామగౌడ్

రాయపోల్హుమార్చి 2 ప్రజా జ్యోతి

నిరుపేద కుటుంబానికి చెందిన వధువుకి పుస్తే మెట్టెలు అందజేసి మానవత్వం చాటుకున్నారు కాంగ్రెస్ నాయకులు పాల రామా గౌడ్. ఆదివారం రాయపోల్ మండలం మంతూర్ గ్రామంలో నిరుపేద

కుటుంబానికి చెందిన ఇస్తారి రాజమణి– రాజయ్య దంపతుల కూతురు పూజ వివాహానికి పుస్తె మెట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఆడపిల్ల తెలియజేయడం తల్లిదండ్రులకు తలకు మించిన భారంగా మారిందని అలాంటి పరిస్థితులలో మంతూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఇస్తారి రాజమణి రాజయ్య దంపతులు వారి కూతురు పూజా వివాహం చేయడానికి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని వారి కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలవాలని ఉద్దేశంతో పుస్తే మెట్టెలు అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రాయపోల్ కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పట్నం యాదగిరి, గ్రామ ఉపాధ్యక్షులు నర్సింలు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు జనార్ధన్ రెడ్డి, ఈరమైన యాదగిరి, డా.చందు,మాజీ సర్పంచ్ మల్లేశం,కుంటి భిక్షపతి, పెద్ద మల్లేశం,సతీష్,మహేందర్ రెడ్డి,భూషణం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జగదేవపూర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం

జగదేవపూర్:మార్చి02(ప్రజాజ్యోతి)

జగదేవపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈనెల 6వ తేది గురువారం వరకు ఉచిత

కంటి వైద్య శిబిరం కొనసాగుతుందని డాక్టర్ సాయి రతన్ తెలిపారు. ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి 50% రాయితీపై కంటి అద్దాలను అందజేస్తామన్నారు. దూరం చూపు, మెడలు లాగుట,దగ్గర చూపు, తలనొప్పి కళ్ళల్లో నీరు కారుట సమస్యలకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు చూస్తామన్నారు. ఈ అవకాశాన్ని జగదేవపూర్ గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఉచిత వైద్య శిభిరానికి మంచి స్పందన

జహీరాబాద్, మార్చ్ 02(ప్రజా జ్యోతి న్యూస్)

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మానవసేవయే మాధవసేవగా అదొక్కటే కాకుండా ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటున్నటువంటి మీడియా ఇప్పుడు ప్రజలు ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని బిగ్ టీవీ ఆధ్వర్యంలో ఎస్ త్రి (%హా%3) హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం

జహీరాబాద్ పట్టణంలోని శాంతినగర్ కాలనీ హనుమాన్ మందిరం ఆవరణలో ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 2:30 గంటల వరకు మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ పట్టణంతో పాటు నలుమూలల గ్రామాల నుండి ఈ ఉచిత క్యాంపుకు ప్రజలు వచ్చి వారి ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో రోగులకు కావలసిన షుగర్ టెస్ట్, బీపీ, జెనరల్ చెక్కప్స్ వంటి తదితర రోగాలను పరీక్షించి ఉచిత మందులను అందజేశారు. అనంతరం రోగులు మాట్లాడుతూ ఇలాంటి ఉచిత వైద్యం శిబిరాన్ని నిర్మించిన బిగ్ టీవీ యజమాన్యానికి అలాగే ఎస్ త్రి (%హా%3) ఆస్పత్రి డాక్టర్లకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు ఎస్ త్రి హాస్పిటల్ వైద్య సిబ్బంది ప్రజలు భారీగా పాల్గొన్నారు.

మాతృశ్రీ నగర్‌లో 5కె రన్ కార్యక్రమంలో పాల్గొన్న గరికపాటి రామ్మోహన్‌రావు

శేరిలింగంపల్లి, మార్చ్ 02 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాతృశ్రీ నగర్ 5కె రన్ అండ్ ఫన్ కార్యక్రమంలో పాల్గొన్న. మాజీ పార్లమెంట్ సభ్యులు గరికపాటి రామ్మోహనరావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి కంటేస్టెడ్ ఎమ్మెల్యే, అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్. ఆదివారం మాదాపూర్ డివిజన్ ,మాతృశ్రీ నగర్ లో నిర్వహించిన 5కె రన్ అండ్ ఫన్ కార్యక్రమంలో జె.కే ఇన్ఫ్రా ఎలైట్ ఛైర్మెన్ పట్టాభిరాం ఆహ్వానం మేరకు మాజీ పార్లమెంట్ సభ్యులు గరికపాటి రామ్మోహనరావు తో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి కంటేస్టెడ్ ఎమ్మెల్యే, అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, రోజు మనం ఒక గంట రన్నింగ్ లేదా వ్యాయామం చేయడానికి కేటాయించాలని కోరారు, మనం ఎంత ఆరోగ్యం గా ఉంటే అంత చురుకుగా పని చేయగలమని, ఈ కార్యక్రమం గత 4 నాలుగు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న కాలనీ వాసులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ కంటేస్టెడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్, డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, సీనియర్ నాయకులు ప్రభాకర్ రావు, కోటేశ్వర రావు, గుండె గణేష్ ముదిరాజ్, వేణుగోపాల్ రెడ్డి, శ్రీను, విజయేందర్, కిరణ్, ప్రసాద్,కాలనీ వాసులు వేల సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రైవేట్ కాలేజీల ముందస్తు అడ్మిషన్లను అరికట్టాలి: ఏఐఎస్ఎఫ్

శేరిలింగంపల్లి, మార్చ్ 02 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఇజ్జత్ నగర్‌లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ శేరిలింగంపల్లి మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు టి.నితీష్ కార్యదర్శి జె.ధర్మతేజ మాట్లాడుతూ... మండలంలోని, నారాయణ, శ్రీ చైతన్య, మూడులెస, అలిన్, బన్సల్,ఆకాష్, రీజన్స్, శ్రీ వశిష్ట, వంటి కార్పొరేట్ కాలేజీలు రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి నిబంధనలను ఉల్లంఘిస్తూ, పదో తరగతి పరీక్షలు పూర్తికాకముందే ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నాయని. ఈ కార్పొరేట్ కాలేజీలు తల్లిదండ్రులపై ఒత్తిడి తెచ్చి, విద్యార్థులను బలవంతంగా అడ్మిషన్ల కోసం ప్రేరేపిస్తున్నాయని. ప్రభుత్వం అనుమతి ఇవ్వకముందే అడ్మిషన్లు చేపట్టడమే కాకుండా, అధిక ఫీజులు వసూలు చేసి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నాయని వారు అన్నారు. ఈ అక్రమ వ్యవహారాన్ని అరికట్టాలని, నిబంధనలను పాటించకుండా వ్యవహరిస్తున్న కాలేజీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యా రంగంలో పారదర్శకతను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు, తల్లిదండ్రులు అధికారిక ప్రక్రియ ప్రకారమే అడ్మిషన్లు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నితీష్ తోపాటు తదితర నాయకులు పాల్గొన్నారు.

నూతన మహిళా వ్యాపారవేత్తలను తయారుచేయటం లక్ష్యంగా పెట్టుకున్నాం

- మహిళలు సమాజంలో సామాజిక సేవ కార్యక్రమాలలో ప్రముఖ పాత్ర పోషించాలి
- శ్రీరంగం ఫౌండేషన్ కో-చైర్‌పర్సన్ ఇందుమతి శ్రీరంగం

కూకట్ పల్లి, మార్చి 02 (ప్రజా జ్యోతి) : ఉమెన్ ఇంటర్నేషనల్ సమ్మిట్ ఆన్ ఎంట్రప్రెన్యూర్షిప్ (డబ్ల్యూఐఎస్ఇ) & బి2బి ఎక్స్‌పో 2025 హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఓడబ్ల్యూఈ నేషనల్ కాన్ఫరెన్స్‌కు శ్రీరంగం ఫౌండేషన్ కో-చైర్‌పర్సన్ ఇందుమతి శ్రీరంగం హాజరై మహిళా వ్యాపారవేత్తలకు, బి2బి కార్యక్రమాలకు తన కృతజ్ఞతలు తెలిపారు. శ్రీరంగం ఫౌండేషన్ని ఓడబ్ల్యూఈ (కాన్ఫెడరేషన్ అఫ్ ఉమెన్ ఇంట్రెప్రెనేర్స్) మధ్య అవగాహనా ఒప్పందం (ఎంఓయు) కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా భవిష్యత్తులో ఇద్దరు సంస్థలు కలిసి నూతన మహిళా పారిశ్రామిక వేత్తల అభివృద్ధికి మరియు వ్యాపార అవకాశాల విస్తరణకు సహకరించనున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 108 మంది మహిళా వ్యాపారవేత్తలకు శక్తి అవార్డులు ప్రదానం చేయబడ్డాయి.

అలాగే 40 పైగా బయ్యర్లు (ప్రభుత్వ, కార్పొరేట్ సంస్థలు) 70 పైగా సెల్లర్లు పాల్గొన్న బి2బి ఎక్సపో ఈవెంట్ జరిగింది. ఇందుమతి శ్రీరంగం ఈ సమ్మిట్‌లో శ్రీరంగం ఫౌండేషన్ తరఫున రెండు రోజులపాటు పూర్తిగా పాల్గొని మహిళా వ్యాపారవేత్తల అభివృద్ధికి మద్దతుగా ఫౌండేషన్ చేసే కృషిని వివరించారు. శ్రీరంగం ఫౌండేషన్ మహిళా సాధికారత, విద్య, ఆరోగ్య సంరక్షణ, సామాజిక అభివృద్ధిలో విశేష సేవలు అందిస్తున్న సంస్థ అని అన్నారు. మహిళా వ్యాపారవేత్తలను ప్రోత్సహించడంలో శ్రీరంగం ఫౌండేషన్ కీలక పాత్ర పోషిస్తోందని ఇందుమతి శ్రీరంగం తన ప్రసంగంలో తెలిపారు. సిఓడబ్లుఇ తో కలిసి పని చేయడం ద్వారా మరిన్ని మహిళలకు మద్దతు అందించేందుకు శ్రీరంగం ఫౌండేషన్ కట్టుబడి ఉందని ఆమె వెల్లడించారు.

నహీద్ జహాన్‌కు 10000/- రూపాయల ప్రోత్సాహకం

- 10000/- ప్రోత్సాహకం అందజేసిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి
- నహీద్ జహాన్ తెలంగాణ రాష్ట్రం నుండి సౌత్ జోన్‌కు కుంగ్ ఫు పోటీలకు ఎంపిక

మార్చి 2, ఫరూక్నగర్ (ప్రజాజ్యోతి) ప్రతినిధి : మహిళలు, విద్యార్థినులు ఆత్మస్థైర్యంతో బతకాలంటే ఆత్మ రక్షణకు సంబంధించిన విద్యలలో ఆరితేరి తమను తాము రక్షించుకునే విధంగా బలంగా తయారై మానసికంగా శారీరకంగా అత్యంత దృఢంగా తయారవ్వాలని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. కొందుర్గ్ మండల కేంద్రంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నాగర్ కు నవీన్ రెడ్డి కుంగ్ ఫు పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుండి సౌత్ జోన్ కు ఎంపికైన కొందుర్గు మండల కేంద్రానికి చెందిన నహీద్ జహాన్(న్యూ మాంక్స్ కుంగ్ ఫు) కు ప్రోత్సాహకంగా 10000/- రూపాయలను అందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ కుంగ్ ఫు మాస్టర్ రమేష్ ఆధ్వర్యంలో 45 కేజీల జూనియర్ విభాగం నుండి ఎన్నికైనందుకు నహీద్ జహాన్ కు అభినందనలు తెలియజేస్తూ పోటీలలో మరింత ముందు స్థాయికి వెళ్లాలని, తన సహాయం ఎప్పుడూ ఉంటుందని, అధైర్య పడకుండా అన్ని పోటీలలో విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమాలలో కొందుర్గు మండల నాయకులు మాజీ జడ్పీటీసీ రామకృష్ణ, వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మెంత్యాలమాజీ సర్పంచ్ నర్సింలు. చంద్ర శేఖర్, కుంగ్ ఫు రమేష్ మాస్టర్, శ్రీకాంత్, సలీమ్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బలోపేతం బలోపేతం చేయాలి

ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్

కుత్బుల్లాపూర్ మార్చ్ 2(ప్రజా జ్యోతి) : మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం నాలుగో మహాసభలు నేడు జగద్గిరిగుట్ట- ఆన్ బెస్ట్స్ కాలనీ అడ్డా వద్ద నిర్వహించడం జరిగింది. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉజ్జిని రత్నాకర్ రావు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడటం జరిగింది. మహాసభలకు జిల్లాలోని అన్ని మండలాల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు ప్రతినిధులుగా పాల్గొని చర్చల్లో ప్రసంగించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐటియుసి పోరాట ఫలితంగానే నేను భవన నిర్మాణ కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేశారని, నిర్మాణ కార్మికులకు సుమారు 13 రకాల సంబంధించి ప్రభుత్వం నుండి సంక్షేమం పొందవచ్చుని కానీ నేడు బిజెపి మోడీ ప్రభుత్వం సంక్షేమ బోర్డులను నిర్వీర్యం చేసే విధంగా కుట్రలు పన్నుతున్నదని కావున భవన నిర్మాణ కార్మికులు సంఘటితమై ఈనెల 28న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో సుమారు 5000 కోట్లు ఉన్నాయని వాటిని భవనిర్మాణ కార్మికులకు ఉపయోగిస్తే నెలవారిగా ఐదు వేల రూపాయలు పెన్షన్ ఇవ్వవచ్చని అన్నారు. అదేవిధంగా భవన నిర్మాణ అర్హాలు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, 6000 పెన్షన్‌గా ఇవ్వాలని, వేసవిని దృష్టిలో పెట్టుకొని నీ అడ్డాలలో మంచినీటి సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పై అంశాలను తీర్మానాలుగా ఈ మహాసభల సందర్భంగా ప్రవేశపెట్టి వాటి అమలు కోసం పోరాటాల నిర్వహించాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చే గుర్తింపు కార్డుకు కార్మికుల స్వయంగా వచ్చి వేలిముద్రలు వేసే విధానాన్ని రద్దు కొరకు కూడా పోరాటం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ గౌడ్, సిపిఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్, ఏఐటియుసి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్వామి, శ్రీనివాస్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగప్ప, పరమేశ్వర్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, నియోజకవర్గ అధ్యక్షుడు హరినాథ్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సాయిలు, నర్సింగరావు, జంగయ్య, మోహన్ రావు, వెంకటరమణ, సామిల్, ముసలయ్యతోపాటు సుమారు 150 మంది భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

హిమాలయ ముస్కాన్ కార్యక్రమానికి పివి సింధు మద్దతు

శేరిలింగంపల్లి,మార్చి 02 (ప్రజాజ్యోతి): చిరునవ్వు అనేది కేవలం వ్యక్తీకరణ కంటే ఎక్కువ ఇది ఆత్మవిశ్వాసం వైపు పిల్లల మొదటి అడుగు. అయినప్పటికీ, భారతదేశంలో వేలాది మంది పిల్లలు పెదవి చీలిక పరిస్థితులతో జన్మి స్తున్నారు. ఇలాంటి పరిస్థితులు వారు తినడానికి, మాట్లాడటానికి, స్వేచ్ఛగా నవ్వడానికి ఆటంకం కలిగిస్తాయి. 2016 నుండి,హిమాలయ వెల్నెస్ కంపెనీ కార్యక్రమం అయిన ముస్కాన్ దేశవ్యాప్తంగా సమగ్ర క్లెఫ్ట్ (పెదవి చీలిక) సంరక్షణను అందించడం ద్వారా మరియు చీలిక పెదవి ఉచిత శస్త్రచికిత్సలకు మద్దతు ఇవ్వడం ద్వారా జీవితాలను మారుస్తోంది. ఇప్పుడు, ముస్కాన్ ప్రముఖ బ్యాడ్మింటన్ ఛాంపియన్ పివి సింధుతో కలిసి పని చేస్తోంది. హిమాలయ మరియు స్మైల్ ట్రైన్ ఇండియాతో కలిసి ఈ సమస్యపై అవగాహనను విస్తృతం చేయ డానికి, ఎక్కువ మంది పిల్లలు జీవితాన్ని మార్చే చికిత్స పొందేలా వీలు కల్పించడానికి ముస్కాన్ ధైర్యంగా మరో అడుగు ముందుకు వేసింది.సామాజిక ఆశయాల పట్ల నిబద్ధతకు పేరుగాంచిన సింధు, పిల్లల సాధికారత, వారి మొత్తం శ్రేయస్సును నిర్ధారించడం కోసం తీవ్రంగా కృషి చేస్తున్న వ్యక్తి. ముస్కాన్‌తో ఆమె అనుబంధం ఈ కార్యక్రమం పరిధిని మరింత బలోపేతం చేస్తుంది. ఈ గొప్ప కార్యక్రమానికి ప్రజలు తోడ్పడటానికి ప్రేరణనిస్తుంది. ఈ సదాశయం కోసం సింధు ముస్కాన్‌తో చేతులు కలపడం ద్వారా, పెదవి చీలిక చికిత్స అవసరం గురించి మాత్రమే కాకుండా, సరైన పోషకాహారం, మాట్లాడగలగడం మరియు సమగ్ర అభివృద్ధిని పొందడంలో ఇబ్బందులు వంటి పరిస్థితులతో బాధపడుతున్న పిల్లలు ఎదుర్కొంటున్న విస్తృత ఆరోగ్య సవాళ్ల గురించి కూడా అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా, ప్రతి చిన్నారి కూడా ఆరోగ్యకరమైన విధంగా, మరింత నమ్మకంగా జీవితాన్ని గడపడానికి అవసరమైన సమగ్ర సంరక్షణ పొందేలా చూడాలని ఆమె ఆశిస్తున్నారు. హైదరాబాద్‌లోని ఐటీసీ కోహినూర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఒలింపిక్ పతక విజేత పివి సింధు మాట్లాడుతూ, పిల్లల భవిష్యత్తును రూపొందించడంలో ఆత్మవిశ్వాసం ఎలా కీలక పాత్ర పోషిస్తుందో నొక్కి చెప్పారు. ఈ లక్ష్యానికి తన మద్దతును వ్యక్తం చేశారు. "ఆత్మవిశ్వాసం పిల్లల భవిష్యత్తును రూపొందిస్తుంది - ఇది వారి కలలను నిజం చేసుకోడానికి ప్రయత్నించడానికి, సంకోచం లేకుండా ప్రపంచాన్ని ఎదుర్కోవడానికి ధైర్యాన్ని ఇస్తుంది. చిన్నారులంతా కూడా ఈ విధమైన శక్తి పొందేందుకు అరులే. వారు పరిమితులు లేకుండా ఎదగగలరని నిర్ధారిం చడంలో పెదవి చీలిక సంరక్షణకు ప్రాప్యత పొందడం కీలక పాత్ర పోషిస్తుంది. పిల్లలకు అవసరమైన చికిత్సను అందించడం ద్వారా నిజమైన మార్పును తీసుకొస్తున్న హిమాలయ ముస్కాన్ కార్యక్రమానికి మద్దతు ఇవ్వడం నాకు నిజంగా గౌరవంగా ఉంది. అవగాహన పెంచడం ద్వారా, మనం మరింత మంది పిల్లలను వారు వృద్ధి చెంద డానికి వీలుగా ఆత్మవిశ్వాసంతో శక్తివంతం చేయవచ్చు. ఈ విషయాన్ని వ్యాప్తి చేయడంలో, మార్పు తీసుకు రావడంలో మాతో చేరాలని నేను ప్రతి ఒక్కరినీ కోరుతున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో హిమాలయ వెల్నెస్ కంపెనీ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ డివిజన్ బిజినెస్ డైరెక్టర్ రాజేష్ కృష్ణమూర్తి, స్మైల్ ట్రైన్ ఆసియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ %ఇ% రీజినల్ డైరెక్టర్ మమతా కారోల్ లతో అర్థవంతమైన రీతిలో ప్యానెల్ చర్చ జరిగింది. చీలిక పెదవి సమస్య పరిష్కారానికి ప్రారంభ జోక్యం ప్రాముఖ్యతను వారు వివరించారు. సంవత్సరాలుగా ఈ దిశలో ముస్కాన్ యొక్క పెరుగుతున్న ప్రభావాన్ని వారు తెలిపారు. 2016లో ప్రారంభమైనప్పటి నుండి, ఈ కార్యక్రమం భారతదేశంలోని 600ఎ జిల్లాల్లో 2,000 కంటే ఎక్కువ ఉచిత చీలిక శస్త్రచికిత్సలను సులభతరం చేసింది. హిమాలయ వెల్నెస్ కంపెనీ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ డివిజన్ బిజినెస్ డైరెక్టర్ రాజేష్ కృష్ణమూర్తి మాట్లాడుతూ, హిమాలయలో,వెల్నెస్ అనేది ఉత్పత్తులకు అతీతంగా ఉంటుందని మేం నమ్ముతున్నాంఃఇది ప్రజల జీవి తాల్లో అర్థవంతమైన మార్పు తీసుకురావడం గురించి. పివి సింధు మద్దతుతో, ప్రతి చిన్నారి కూడా ఆత్మవిశ్వా సంతో నవ్వే అవకాశం పొందేలా మరిన్ని కుటుంబాలను చేరుకోవడాన్ని మేం లక్ష్యంగా పెట్టుకున్నాం.

'ప్రతి ఇం ట్లో ఆరోగ్యం, ప్రతి హృదయంలో ఆనందం' అనే మా ఆశయం ఈ కార్యక్రమంతో ప్రగాఢంగా అనుసంధానించ బడి ఉంది. శాశ్వత ప్రభావాన్ని చూపడాన్ని కొనసాగించగలగడం మాకు ఆనందదాయకం" అని అన్నారు.సకాలంలో చికిత్స అవసరాన్ని స్మైల్ ట్రైన్ ఆసియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ %ఇ% రీజినల్ డైరెక్టర్ మమతా కారోల్ నొక్కి చెప్పారు.

"సకాలంలో చీలిక చికిత్స పిల్లల చిరునవ్వును పునరుద్ధరించడమే కాకుండా వారు ఆరోగ్య కరమైన, సంతృప్తికరమైన జీవితాన్ని గడపగలరని కూడా నిర్ధారిస్తుంది. ఈ చికిత్స అవసరంలో ఉన్న పిల్లలు మరియు జీవితాన్ని మార్చే పెదవి చీలిక సంరక్షణ మధ్య అంతరాన్ని తగ్గించడంలో అవగాహన కీలక పాత్ర పోషిస్తుంది. హిమాలయ నిరంతర నిబద్ధత, పివి సింధు మద్దతుతో, మరిన్ని కుటుంబాలను చేరుకోవాలని, ఏ చిన్నారి కూడా చికిత్స చేయని చీలికతో జీవించాల్సిన అవసరం లేకుండా ఉండాలని మేం ఆశిస్తున్నాం అని అన్నారు.

రాందేవ్ రావులో జరిగిన ఉచిత మెడికల్ క్యాంపు విశేష స్పందన



కూకట్ పల్లి, మార్చి 02 (ప్రజా జ్యోతి) : ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంట వరకు నిర్వహించడం జరిగిందని రాందేవ్ రావు హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు తెలియజేసారు.

ఈ క్యాంప్‌లో చెవి నొప్పి, వినికిడి నష్టం, చెవి నుంచి ద్రవం విడుదల, తల తిరగడం, ముక్కు ముసుకుపోవడం, ముక్కు నుండి రక్తం కారుట, ముక్కు నొప్పి, గొంతు నొప్పి, దగ్గు, చేదు శ్వస, అలర్జీలకు వైద్య పరీక్షలు చేశారనన్నారు. ఈఎన్ టి సర్జన్స్ డాక్టర్. ఏస్.శ్వేత డాక్టర్ డి లావణ్య లు ఈ వైద్య శిభిరాన్ని పర్యవేక్షించడం జరిగింది. డాక్టర్ల సలహమేరకు అవసరమైన వారికి సిటి స్కాన్ రూ. 1000, ఎం ఆర్ ఐ 2000 లకే చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మొటిమలు, బొల్లి మచ్చలు, మంగు మచ్చలు, గజ్జి, తామర, ఇతర మచ్చలు, దురదలు, దద్దుర్లు, అలర్జీలు, జుట్టు రాలడం, బట్ట తల, చుండ్రు, పెను కొరకడం, గోరు చుట్లు ఇన్ఫెక్షన్ లకు కు కూడా పరీక్షలు చేసామని అన్నారు. వీటిని డాక్టర్ సి. స్వాతి డాక్టర్. కె. శ్రీహర్ష ల పర్యవేక్షణ లో జరిగింది. డాక్టర్ల సలహమేరకు సిబిపి, ఏఈసి, ఐజిఈ, ఎనిమియా ప్రొఫైల్, పిటీఏ, ఐఎంపి, ఓఏఈ పరీక్షలు ఉచితంగా చేశామని తెలిపారు. వినికిడి పరికరాలు మీద ప్రత్యేక రాయితీ ఇవ్వబడం జరిగిందని డాక్టర్ యోబు తెలియజేశారు.

ఈ క్యాంపులో పాల్గొన్న వారందరు కూడా రాందేవ్రావు హాస్పిటల్ అందిస్తున్న సర్వీసెస్ చాలా అద్భుతంగా, చాలా ఉపయోగకరంగా ఉన్నవని తమ హర్షాన్ని వ్యక్తం చేసారు. ఇలాంటి సేవలు ఇతర విభాగలలో కూడా మరిన్ని చేయాలనీ ఈ క్యాంపు కు వచ్చిన వారు మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ ని కోరారు. అందుకు మెడికల్ డైరెక్టర్ కామలాకర్ సానుకూలంగా స్పందించారు. ఈ క్యాంపు ప్రారంభించిన ప్రముఖ రేఖి థెరపీ గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్ మాట్లాడుతూ ఈ క్యాంపు ని ప్రారంభించినందుకు తమ ఆనందాన్ని వ్యక్తం చేసారు. అతి తక్కువ వైద్య ఖర్చులతో సమాజానికి సేవ అందిస్తున్న రాందేవ్రావు హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ క్యాంపు లో డిఎంఓఎస్, అడ్మిన్ మేనేజర్స్,పారా మెడికల్ స్టాఫ్ ని అభినందించారు. ఈ ఉచిత క్యాంప్ డాక్టర్ కమలాకర్ డైరెక్టర్ .విక్రందేవ్ రావు, మీరా రావు, ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన కెవిపిఎస్ మండల అధ్యక్షుడు కర్నెవెంకట్

బషీరాబాద్ మార్చి 2 ప్రజా జ్యోతి : బషీరాబాద్ మండల మైల్వార్ గ్రామానికి చెందిన మండల కేవీపీఎస్ అధ్యక్షుడు కర్నె వెంకట్, బషీరాబాద్ ఎస్ఐ పి.శంకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణ శ్రీకాంత్ అంబదాస్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు..

పరిగి, మార్చి 02 (ప్రజాజ్యోతి) : వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని పుట్టపహాడ్ గ్రామంలో రైతుల పొలాల్లో విద్యుత్ తీగలు చేతులకు తాకేలా వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయని ముది రాజ్ సంగం యువ నాయకులు చిల్ల చంద్రశేఖర్, చిల్ల గోపాల్ అన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ, పుట్టపహాడ్ గ్రామంలో ప్రజలు పొలాల్లో తాత్కాలికంగా కర్రలే విద్యుత్ స్తంభాలుగా మార్చుకొని వ్యవసాయ పనులు చేసుకుంటున్న దుస్థితి నెలకొందని చెప్పారు. గాలి దుమారం వచ్చినప్పుడు విద్యుత్ వైర్లు బాగా కిందకు వేలాడుతూ ఉండడంతో అటు వైపు వ్యవసాయ పనులకు వెళ్లాలంటేనే రైతులు భయపడుతున్నార న్నారు. ఆ వైర్లు వేలాడంతో కర్రలను సపోర్టుగా పెట్టారని, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని రైతులు భహోందోళనల కు గురవుతున్నారన్నారు. స్తంభాల కోసం విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించు కున్న ఫలితం శూన్యమన్నారు. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు విద్యుత్ అధికారుల పనితీరు ఉందని, ఏవో సాకులు చెప్పి కాలం వెళ్లబుచ్చుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ఆయా పొలాల రైతులు వేడుకుంటున్నారని చెప్పారు.

పదవులు ముఖ్యం కాదు.పదవులతో సంబంధం లేకుండా ప్రజల్లో ఉండేవారు నాయకులు

- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ మార్చ్ 2(ప్రజా జ్యోతి : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ ఆధ్వర్యంలో మాజీ బిఆర్ఎస్ కార్పొరేటర్లు, కోఆప్షన్స్ సభ్యుల కుటుంబ సభ్యులతో నిర్వహించిన "ఆత్మీయ సమ్మేళన" కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ...రాజకీయాలలో పదవులు ముఖ్యం కాదని, పదవులు ఉన్నా లేకున్నా ప్రజల సంక్షేమం కోసం పనిచేసే వారే నిజమైన నాయకులన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లీ జాతర ఉత్సవాలలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ మార్చ్ 2(ప్రజా జ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ గ్రామ శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లీ జాతర ఉత్సవాలలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలో పాల్గొని నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ:సంతోషాలతో ఉండాలని కోరిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చెన్నంగి వెంకటేష్ ముదిరాజ్, తలారి రాజ్ కుమార్ ముదిరాజ్, పిట్ల సత్యనారాయణ, చెలుకల అశోక్, పండుగ శ్రీశైలం ముదిరాజ్, టీంకు, లక్ష్మణ్, సంజీవ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శ్రీ చిత్తారమ్మ దేవిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మార్చ్ 2(ప్రజా జ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో జమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ చిత్తారమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గుడి వద్ద నియోజకవర్గం ప్రజలతో కలిసి పలు ఆహ్వానాలు, వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గం ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు..శ్రీ చిత్తారమ్మ తల్లి అనుగ్రహంతో ఈ

జగిత్యాల తారక రామారావు నగర్‌లో ఆటో డ్రైవర్ అనుమానాస్పద మృతి

జగిత్యాల రూరల్ మర్చి 2. ప్రజా జ్యోతి.

జగిత్యాల మండల పరిధిలోని తారక రామారావు నగర్ కి చెందిన షేక్ రఫీ అనే ఆటో

డ్రైవర్ అనుమానాస్పద స్థితిలో మరణించాడు శనివారం సాయంత్రం ఇంట్లో నుండి వెళ్లిన రఫీ ఆదివారం తెల్లవారుజామున టీఆర్ నగర్లోని మీ సేవ కేంద్రం సమీపంలో షేక్ రఫీ మృతదేహాన్ని గుర్తించారు కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

జగిత్యాల బచ్చాన్ ప్లే , అకడమిక్ హైట్స్ స్కూల్ లకు జాతీయ స్థాయి ఫ్రాంచైజీ అవార్డులు

జగిత్యాల, మార్చి2,(ప్రజా జ్యోతి)

జగిత్యాల పట్టణానికి చెందిన బాచ్చాన్ ప్లే స్కూల్, అకడమిక్ హైట్స్ స్కూల్స్ కల్ బ్రాంచీలకు 2024 - 25 విద్యా సంవత్సరానికి గాను జాతీయ స్థాయి ఉత్తమ ఫ్రాంచైజీ అవార్డులు వరించడం జరిగింది.బచ్చాన్ కు ఇన్నోవేటివ్ లెర్నింగ్ స్పేస్

విభాగంలో, ఏ చ్ పి ఎస్ ల కు స్టెల్లార్ స్కూల్ అఫ్ ది ఇయర్ విభాగంలో అవార్డులు దక్కాయి శనివారం న్యూఢిల్లీ లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో ప్రముఖ బాడ్మింటన్ ప్లేయర్ సైనా నెహ్వాల్ ముఖ్య అతిథిగా పాల్గొని స్కూల్ డైరెక్టర్ లు గడ్డం రాణి రెడ్డి, వెల్మ సమత రెడ్డి లకు అవార్డులు అందచేశారు. గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి సారి జాతీయ స్థాయిలో అవార్డులు సాధిస్తూ, పిల్లల నైపుణ్యాలను పెంచడానికి మారుతున్న ప్రపంచంతో పోటీ పడుతూ ముందుకు సాగడానికి కావాల్సిన అన్ని వసతులను, టీచింగ్ పద్ధతులను అవలంబిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని ఈ సందర్భంగా పలువురు అభినందించారు. పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ నిరంతరం నూతన పద్ధతులతో విద్యార్థులు ఎదుగుదలకు కృషి చేయడానికి తమ విద్యార్థులు తల్లి దండ్రుల సహకారం ఎప్పటికి మరువలేనిదని మరియు టీచింగ్ బృందం సమిష్టి కృషి తోనే ఇది సాధ్యపడుతుందని వారందరికీ ధన్యవాదాలు తెలియచేసారు. ఇదే ఉత్సాహంతో భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించడానికి కృషి చేస్తామని తెలియచేసారు.

జగిత్యాలలో ముందస్తు మహిళా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

జగిత్యాల,మార్చి2,(ప్రజాజ్యోతి)

జగిత్యాల పట్టణం లోని కరీంనగర్ రోడ్ లో గల పద్మనాయక కళ్యాణ మంటపం లో వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా

జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిత్యం బిజీ బిజీ గా ఉండే మహిళలు ఆట పాటలతో సరదాగా గడిపారు., పోటీలలో గెలుపొందిన మహిళలకి, బాలికలు కు నిర్వాహకులు బహుమతులు అందజేశారు.

నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

జగిత్యాల , 2మార్చి,(ప్రజా జ్యోతి):

జగిత్యాల జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం రోజున (3/మార్చ్/2025) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కలెక్టర్ వెల్లడించారు.

శ్రీ సిద్ధి వినాయక మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు

కోరుట్ల మార్చి 02 ప్రజాజ్యోతి ప్రతినిధి:

కోరుట్ల పట్టణంలోని శ్రీ సిద్ధి వినాయక మున్నూరు కాపు సంఘ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శాశ్వత గౌరవ అధ్యక్షులుగా పాయికారి రవీందర్, అధ్యక్షునిగా అన్నం యాదగిరి, ఉపాధ్యక్షులుగా టేకుల నరేష్, చింతామణి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా తక్కురి భాస్కర్, సహాయ కార్యదర్శిగా కుంకలగుంట ప్రభాకర్, కోశాధికారిగా దావేరి పురుషోత్తం, కార్యవర్గ సభ్యులుగా సోవినవేని రాములు, సంగెపు శ్రీనివాస్, కూర దేవేందర్, పాము సాయిలు, గోనెల రాజశేఖర్, గంధ్ర మహేదర్, గందె వినోద్, గంధ్ర మల్లేశం, గౌరవ సలహాదారులుగా పుప్పాల ప్రభాకర్, తుంగూరి లక్ష్మీనారాయణలు ఎన్నికయ్యారు.

పేదవారి కష్టాలను తన కష్టంగా భావించి వాటి పరిష్కారంలో శ్రీ పాద రావు ఎప్పుడు ముందుండేవారు

ధర్మపురి (మార్చి 02)ప్రజా జ్యోతి :

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అసెంబ్లీ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాద రావు 88 వ జయంతి సందర్భంగా ధర్మపురి మండల

కేంద్రంలోని స్థానిక నంది విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని శ్రీపాద రావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సంధర్భంగా విప్ మాట్లాడుతూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్గీయ శ్రీపాద రావు జయంతి వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని,ఒక సర్పంచ్ స్థాయి నుండి తన ప్రస్థానాన్ని ప్రారంభించి మంథని నియోజక వర్గ ప్రజల ఆశీస్సులతో ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో అసెంబ్లీ స్పీకర్ వరకు ఎదిగిన మహోన్నతమైన వ్యక్తి అని,పేదవారి కష్టాలను తన కష్టంగా భావించి వాటి పరిష్కారంలో ఎప్పుడు ముందుండే వారని,వారి కుమారుడు రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కూడా తండ్రికి తగ్గ తనయుడిగా వారు చూపిన బాటలో నడుస్తూ రాష్ట్రానికి సేవ చేస్తూ ముఖ్యమంత్రి ని వెన్నుదండగ అంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని,శ్రీపాద రావు జయంతి వేడుకలను కూడా ప్రభుత్వ పరంగా నిర్వహించడం జరుగుతుందని,వారు చేసిన సేవలు మరువలేనివని,పెద ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోతారని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి శ్రీపాద రావు కృషి మరువలేనివి

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్ మార్చి 2 (ప్రజా జ్యోతి)

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ

స్పీకర్స్వర్గీయ శ్రీ.దుద్దిళ్ల శ్రీపాద రావు 88 వ జయంతిని పురస్కరించుకొని సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి స్థానిక నాయకులతో కలిసి నివాళులు అర్పించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ... రాజకీయాల్లో హుందాతనానికి శ్రీపాదరావు నిలువుటద్దమన్నారు. ఉమ్మడి ఏపీ శాసనసభ స్పీకర్ గా పనిచేసి ఆ పదవికే వన్నె తీసుకువచ్చారని చెప్పారు. అన్ని వర్గాల ప్రజల నాయకునిగా, అజాతశత్రువుగా శ్రీపాదరావు ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారని విజయరమణ రావు పేర్కొన్నారు. శ్రీపాదరావు రాజకీయ జీవితం భావితరాలకు ఆదర్శమన్నారు. మంత్రి శ్రీధర్ బాబు తన తండ్రి శ్రీపాదరావు బాటలో నడుస్తూ ప్రజల కోసం, ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్నారని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిలోనూ కీలకంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డి. దామోదర్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, నాయకులు సాయిరి మహేందర్, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, మండల రమేష్ పలువురు నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అవొపా నూతన అధ్యక్షునిగా అకినపల్లి శ్రీనివాస్ ఎన్నిక...

జమ్మికుంట, మార్చి2, (ప్రజాజ్యోతి):

జమ్మికుంట పట్టణంలో అవొపా సర్వసభ్య సమావేశం అధ్యక్షులు కే. ఆర్. వి నర్సన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అవొపా రాష్ట్ర, జిల్లా ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే రెండు సంవత్సరాల గాను నూతన

అధ్యక్షున్ని కి ఎన్నికలు నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమంలో అకినపల్లి శ్రీనివాస్ ని స్థానిక అవొపా నాయకుల, సభ్యుల అభిప్రాయం మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా అకినపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే రెండు సంవత్సరాలకు అధ్యక్షులుగా ఎన్నుకున్న అవొపా నాయకులకు, సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే కాలంలో అవొపా సంఘ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహాదారు గంజి స్వరాజ్ బాబు ,రాష్ట్ర ఉపాధ్యక్షులు సామ నారాయణ, జోనల్ ట్రెజరర్ బచ్చు రమేష్, కరీంనగర్ జిల్లా అవొపా అధ్యక్షులు కొమురవెల్లి వెంకటేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత ఈశ్వర్ ప్రసాద్, జమ్మికుంట అవొపా సభ్యులు పాల్గొన్నారు..

కొనసాగుతున్న శివకేశవ ఆలయ బ్రహ్మోత్సవాలు

చొప్పదండి, మార్చి 2 (ప్రజా జ్యోతి):

శివకేశవ ఆలయ బ్రహ్మోత్సవాలలో బాగంగా సాయి మహిళా సేవా సమితి ప్రధాన సభ్యులు దండె లావణ్య ఆద్వర్యంలో లలితా సహస్ర, శివచాలీసా, హనుమాన్ చాలీసా పారాయణములు నిర్వహించారు.

బ్రహ్మోత్సవాల సందర్భంగా రోజు ఆలయ ఆవరణలో తిరిగే షామియాలో పాల్గొని అనంతరం శివునికి పుష్పాభిషేకం లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు జనగామ సత్యనారాయణ, సింహాచలం మురళి, రాఘవులు సాయి మహిళా సేవా సమితి బృందాన్ని అభినందించి ఆశీర్వదాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు దండె రమాదేవి, దండె జమున, కొత్తూరి స్వతంత్ర భారతి, సిరిపురం సుజాత,దూస శారధ,అరుణ, కొంజర్ల లీలా, దండె కావ్య, సిరిపురం లక్ష్మి, మంద విజయ, గుర్రం విజయలక్ష్మి, చంద్రకళ, రమా, తదితరులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెనెక్స్ మధురానుభవాలతో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక

కరీంనగర్ బ్యూరో, మార్చి 02, (ప్రజాజ్యోతి)

పాఠశాల విద్య మధురానుభూతులను మిగులుస్తాయని చాలా కీలకంగా వ్యవహరిస్తూన్నాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి రేకుర్తిలోని స్వాగత్ ఫంక్షన్హాల్ అల్ఫోర్స్ వావిలాలపల్లి 10వ తరగతి విద్యార్థుల "ఫన్ అండ్ ప్రోలిక్" పేరుతో నిర్వహించిన వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు చదువుల తల్లి సరస్వతిమాత విగ్రహానికి పూలమాల వేసి జ్యోతిప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు నిర్దేశించినటువంటి మార్గదర్శకాలను చక్కగా పాటించాలని, లక్ష్యాలు సాధించే విధంగా శ్రమించాలని వారు చెప్పారు. తరగతి గదుల్లో బోధించిన విషయాలు విద్యార్థుల జీవితాలపై చాలా ప్రభావం చూపుతుందని, వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తాయని చెప్పారు. 10వ తరగతిలో అత్యుత్తమ మార్కులను సాధించి విద్యార్థి జీవితంలో పొందేటువంటి మొట్టమొదటి పట్టాను చాలా ప్రశంసనీయంగా చేసుకోవాలని సూచించారు. ఎంతో మంది మహానుభావులు వారి ఉపాధ్యాయుల మార్గాలను పాటించి, అవలంభించిన విధానాలను చాలా బాగా అమలుపర్చి ఉత్తమంగా ఉండాలని చెప్పారు.విద్యార్థులకు పాఠశాలలో చదువుకున్న రోజులు చాలా మధుర జ్ఞాపకాలను మిగిలుస్తాయని వారు చెప్పారు. ప్రత్యేకంగా విద్యార్థులకు లక్ష్యాలను సాధించే విదానాలను సమగ్రంగా సముచితంగా తెలియపర్చాలని చెప్పారు. ఉపాధ్యాయ వృత్తి చాలా సవాళ్ళతో కూడుకున్నదని, అంతటి సవాళ్ళను సులభంగా ఎదురుకునేటట్టు సందేశాలను ఇస్తున్నామని ప్రత్యేకంగా విద్యార్థులకు వినోదాత్మక కార్యక్రమాలను నిర్వహిస్తూ వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తూ పారితోషికాలను అందజేస్తున్నామని

వారు చెప్పారు.విద్యార్థులకు విద్యతో పాటు చదువులు చదవాలని ఆశయాల సాధనతో "ఉన్నత చదువులు ఉన్నత ఆశయాలను నెరవేరుస్తాయని" విద్యార్థులకు సూచించారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ఉత్తమంగా విద్యను అందించినందుకు, ఎప్పటికప్పుడు మార్గదర్శకం చేసిన విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి ని, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడంతో పాటు జ్ఞాపికలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జగిత్యాల లో అలరించిన గుడ్ లక్ పార్టీ

జగిత్యాల, మార్చి2,(ప్రజాజ్యోతి)

జగిత్యాల పట్టణం లోని కరింనగర్ రోడ్ లో గల మానస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ స్కూల్ 9వ తరగతి విద్యార్థుల ఆధ్వర్యంలో "గుడ్ లక్ పార్టీ" పేరుతో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు., ఈ కార్యక్రమంలో 9వ తరగతి విద్యార్థులు సీనియర్లకు శుభాకాంక్షలు

తెలుపుతూ, రాబోయే బోర్డు పరీక్షల్లో అత్యుత్తమ విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.ఈ వేడుకలొ విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు,నృత్యాలు స్కిట్స్, ప్రసంగాలు, వినోదాత్మక ఆటలు నిర్వహించి అందరిని అలరించాయి. కార్యక్రమం చివర్లో 10వ తరగతి విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుని, ఉపాధ్యాయులకు మరియు సీనియర్లుగా గౌరవించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని వేడుకను మరింత అందంగా తీర్చిదిద్దారు. పాఠశాల ప్రిన్సిపాల్ రజిత రావు తమ మాటల్లో 10వ తరగతి విద్యార్థులకు ఉత్తేజభరితమైన ఉపదేశం అందించి, వారికి భవిష్యత్తులో మంచి విజయాలు సాధించాలని ఆశించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన 9వ తరగతి విద్యార్థులు, టీచర్లను పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ రావు ,హరిచరణ్ రావు ,మౌనిక రావు లు ప్రశంసించారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

కొడిమ్యాల,మార్చి 02,(ప్రజాజ్యోతి):

మండలం నాచుపల్లి గ్రామంలో పలువురు మృతుల కుటుంబాలను

ఆదివారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించారు.ఇటీవల మస్కట్ లో చనిపోయిన ఆకునూరి నర్సయ్య కుటుంబాన్ని పరామర్శించి,గల్ఫ్ ఎన్నారై పథకం కింద 5లక్షల ఆర్థిక సాయం అందేలా చూస్తామన్నారు.అలాగే ప్రమాదవశాత్తు మరణించిన చిర్ర పౌల్ కుటుంబాన్ని పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు.ఆయన వెంట ప్యాక్స్ చైర్మన్ మేనేని రాజనర్సింగరావు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి,డైరెక్టర్ బర్ల లింగయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్,మండల అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్లపెల్లి అంజయ్య గౌడ్,గాజుల శంకర్ గౌడ్,అంబటి తిరుమలేష్,అంతడుపుల జలెందర్,చిర్ర చింటు,చిర్ర నవీన్,గోల్కొండ రాజు తదితరులున్నారు.

కళ్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్

ధర్మపురి (మార్చి 02)ప్రజా జ్యోతి : ధర్మపురి పట్టణంలోని స్థానిక శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయంలో

నిర్వహించిన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబ వార్ల కళ్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసి,శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చాయ్ కేఫ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా.

సత్తుపల్లి మార్చి2 ప్రజా జ్యోతి.
పట్టణంలోని వేంసూర్ రోడ్ లో గల 9టీ చాయ్ కేఫ్ ను సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రారంభించిన అనంతరం టీ తాగి షాపు యజమానులకు సంతోషం వ్యక్తం చేశారు.

అనంతరం ఆమె మాట్లాడుతూ యువకులు వారి అభిప్రాయాలు మేరకు ఇష్టమైన వ్యాపారం చేసుకొని,తన కాళ్ళ మీద తాను నిలబడే విధంగా, కొందరికైనా ఉపాధి చూపే విధంగా వ్యాపార ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం పైనే ఆధారపడకుండా,ఉపాధి చూపే ఏదైనా మార్గం ఒకటి ఉండాలని తెలియజేశారు. వినియోగదారులకు క్వాలిటీ పదార్థాలు అందించి,మంచి పేరు తెచ్చుకోవాలని అభినందించారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మట్టా చెన్నారావు,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,రఫీ,కమల్ పాషా,కొప్పుల నరేందర్ రెడ్డి, దూదిపాళ్ల రాంబాబు, తోట సుజలరాణి, గండ్ర విజయసారథి రెడ్డి,కాంగ్రెస్ నాయకులు అభిమానులు ఉన్నారు.

బెటాలియన్ లో శ్రీపాదరావు జయంతి వేడుకలు

సత్తుపల్లి మార్చి2 ప్రజా జ్యోతి.
మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల15వ బెటాలియన్ లొ ఘనంగా దుద్దిల్ల

శ్రీపాదరావు జయంతి వేడుకలుఆదివారం నాడు 15వ ప్రత్యేక పోలీసు పటాలము లో ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ శ్రీ ఎస్. శ్రీధర్ రాజా పాల్గొన్నారు. ముందుగా శ్రీ దుద్దిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ దుద్దిల్ల శ్రీపాదరావు 1984 వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ నుండి తన రాజకీయ ప్రస్తానము ప్రారంబించి, మూడుసార్లు ఎంఎల్ఏ గా ఎన్నికై,స్పీకర్ భాద్యతలను నిర్వహించారని, స్పీకర్ పదవీకే వన్నె తెచ్చారని కొనియాడరు. అటువంటి మహనీయుని జయంతిని జరుపుకోవటం ఎంతగానో సంతోషాన్నిచ్చిందని వివరించారు. అటువంటి మహనీయురాలి ఆశయ సదనకై మనమందరము కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు, ఆర్ఎస్ఐ లు పటాలపు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:
ఆదివారం ఎదులాపురం మున్సిపాలిటీ, ఎదులాపురం మరియు ఖమ్మం రూరల్

మండలం,పోలేపల్లి గ్రామాల్లో పలు వివాహాది శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ కార్యక్రమంలో వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి,ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు రాయల.కృష్ణవేణి,ఎదులాపురం మున్సిపల్ నాయకులు కొక్కు.రాజు,కిషన్ ఖమ్మం రూరల్ మండల నాయకులు ఆడేపు.ఆంజనేయులు,చారి,తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ భాగంగా చెట్లను తొలగిస్తే చర్యలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో 10 వ డివిజన్ లో చెట్టు నరికినందుకు సంబంధించి, సదరు ఇంటి యజమానిపై రూ. 5000 జరిమానా విధించారు. ఈ చర్యను మున్సిపాలిటీ అధికారుల ఆధ్వర్యంలో అమలు చేశారు. ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సానిటరీ ఇన్స్పెక్టర్, ఆ డివిజన్ జవాన్ ఈ చర్యలో పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ లో భాగంగా చెట్లను నరకడం వంటి చర్యలు పర్యావరణం కు నష్టం కలిగించే కారణంగా, చెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ మరియు హార్టికల్చర్ ఆఫీసర్ తెలియజేశారు.

ఆధ్యాత్మిక శోభలతో అంగ రంగ రంగ వైభవంగా ముగిసిన కరుణగిరి పుణ్యక్షేత్ర యాత్ర మహోత్సవాలు

తెలుగు రాష్ట్రాల నుండి హాజరైన వేలాదిమంది భక్తులు.
ఆదివారం కిటకిటలాడిన కరుణగిరి చుట్టుపక్కల ప్రాంతాలు.
ఖమ్మం బైపాస్ రోడ్డులో ట్రాఫిక్ ను కంట్రోల్ చేసిన పోలీసులు సిబ్బంది.

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :
ఉదయం 9 గంటలకు ప్రార్థన యోధులు ఫాదర్ బెన్నీ ఉపవాస ప్రార్థన, ప్రసారాన్ని అందజేసిన హైదరాబాద్ దివ్యవాణి , యావే మరియా ఛానల్, సహకరించిన జాతీయ, రాష్ట్ర, జిల్లా ,మీడియా, పలువురు ప్రముఖులు

దివ్య సప్రసాద మందస ఆరాధన.ప్రార్థనలు . ఈనాటి ప్రత్యేక ఆహ్వానితులు కర్నూలు పీఠాధిపతులు బిషప్ శ్రీశ్రీశ్రీ గోరంట్ల జర్మీన్ ఖమ్మం పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ సగిలి ప్రకాష్, ఖమ్మం పీఠానికి చెందిన పలువురు గురువులు సమిష్టి దివ్య ప్రార్థన బలి పూజ. కొరివి థామస్ ఆధ్వర్యంలో ప్రత్యేక గాయక బృందం ఆధ్వర్యంలో గీతాలు ఆలాపన. అనంతరం కోలాట పోటీలు ప్రథమ ద్వితీయ ద్వితీయ కన్సోలేషన్ బహుమతులు అందజేత. 10 , వేలు 5000 వై లు, 3000 అందజేత.ఎక్కడ చూసినా ఆధ్యాత్మిక శోభ వివిధ చిత్రపటాలు బైబిల్ సూక్తులు ప్రార్థనలు కీర్తనలు వేద ప్రధాన నుంచి విరివిగా పాల్గొన్న భక్తులు. భక్తుల ఏర్పాటుకు 32 కమిటీల విశేష కృషి. నూతన వరవడిని సృష్టించిన నూతన బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ . సహకరించిన వికార్ జనరల్ శౌరీ , ప్రొక్రాటర్. ఐజక్, డైరెక్టర్ ఫాదర్ మాథ్యూ రాజు, ఛాన్సర్ జర్మీన్. సిస్టర్లు, ఫాదర్లు , సంగ పెద్దలు, ఉపదేశీయులు వేద అధిపతులు, వివిధ సంస్థల అధిపతులు. ప్రత్యక్ష రాజకీయ నాయకులు హాజరు.

గిట్టుబాటు ధరలు లేక అల్లాడుతున్న మిర్చి రైతన్నలు

మిర్చి క్వింటాను రూ.25 వేలకు కొనాలి : సీపీఐ(ఎం) డిమాండ్
మార్క్ఫెడ్, నాఫెడ్ ద్వారా మిర్చి కొనుగోలు చేయాలి.

రఘునాథపాలెం: ప్రజా జ్యోతి
గిట్టుబాటు ధరలు లేక అల్లాడుతున్న మిర్చి రైతులను ఆదుకునేందుకు వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నాఫెడ్, మార్కెఫెడ్ ద్వారా క్వింటాలు 25 వేలకు కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా

శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం డిమాండ్ చేశారు. రఘునాథపాలెం మండల పరిధిలోని చింతగుర్తి గ్రామంలో మిర్చి పంట కల్లాలను సీపీఐ(ఎం) నాయకులు ఆదివారం ఉదయం సందర్శించి రైతులతో మాట్లాడారు. రైతులు సీపీఐ(ఎం) నాయకులతో మాట్లాడుతూ... తమకు గిట్టుబాటు ధరలు రావడం లేదని గత ఏడాది కన్నా ఈ ఏడాది ధరలు సగానికి సగం పడిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత ఏడాది గరిష్టంగా క్వింటాలకు 20 వేలు లభించగా ఈ ఏడాది గరిష్టంగా రూ.13 వేల 5 వందలు మాత్రమే వస్తుందన్నారు. ఎకరాకు 2 లక్షలకు పైగా పెట్టుబడి పెట్టామని తెగుళ్ల వల్ల దిగుబడులు తగ్గాయని క్వింటాలు ధర 25 వేలకు తగ్గితే తమకు ఆత్మహత్యలే శరణ్యమన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్చి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే నాఫెడ్, మార్కెఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలన్నారు. రైతులు ధైర్యంగా వుండాలని అందరం కలసి పోరాటం చేద్దామని వారు రైతులకు తెలియజేశారు. రైతు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం 3 వ తేదీన జరిగే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి రైతులంతా పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్ నవీన్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు, ఎంఏ జబ్బార్, దొంగల తిరుపతిరావు, షేక్ మీరా సాహెబ్, రఘునాథపాలెం మండల కమిటీ సభ్యులు పటాన్ రహీం ఖాన్,నల్లమోతు నాగయ్య, కనగంటి తిరపయ్య, గుగులోత్ కుమార్, బానోత్ నాగేశ్వరరావు, కూచిపూడి నరేష్, షేక్ అబ్దుల్, హరి నాయక్, చింతగుర్తి గ్రామ సర్పంచ్ మెంటెం రామారావు, మాజీ సొసైటీ సభ్యులు తాతా వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

మార్గదర్శినిలో ఘనంగా ఫేర్ వేల్ డే వేడుకలు

-విద్యార్థి జీవితంలో 10వ తరగతి కీలకం

ఇల్లందు, మార్చి 2, ప్రజాజ్యోతి:
విద్యార్థి జీవితంలో 10వ తరగతి కీలకమని మాజీ మున్సిపల్ చైర్మన్, మార్గదర్శిని గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రతి సబ్జెక్టులో మంచి మార్కులు వచ్చే విధంగా కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశయాల సాధనకు విద్యార్థులు తమ లక్ష్యాన్ని

యాదగిరి రాంబాబు, అర్వపల్లి రాధాకృష్ణలు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని మార్గదర్శిని గ్రూప్ అఫ్ స్కూల్స్ 10వ తరగతి విద్యార్థులకు ఫేర్ వెల్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా వారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రతి విద్యార్థి జీవితంలో పాఠశాల విద్య భవిష్యత్తుకు పునాది లాంటిదని స్పష్టం చేశారు. విద్యార్థి జీవితంలో పాఠశాల విద్య ప్రతి అంశాన్ని విద్యార్థికి చదువుతో పాటుగా సమాజంలోని మంచి చెడులను బోధిస్తుందన్నారు. పది సంవత్సరాలు కష్టపడి చదివిన 10 విద్యార్థులు మరో 20 రోజుల్లో పరీక్షలు ఉన్నందున సమయాన్ని వృధా చేయకుండా

చేరుకునేందుకు ఈ ఉన్న కొద్ది సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మార్గదర్శిని విద్యార్థులు భవిష్యత్తులోనూ ఉన్నత స్థాయిలో నిలిచి అందరికీ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాలలో విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థులు నృత్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓ. వెంకన్న, ఆవుల భాస్కర్ రావు, శ్రీనివాసరావు, కంది గోపి, సతీష్, భగవాన్ దాస్, రాము, అజిత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ప్రజా సేవకు అంకితమైన స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు సమాజానికి

ఆదర్శప్రాయుడని అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్, అడిషన్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ హెడ్ క్వార్టర్స్ గ్రౌండ్స్ లో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీలు మాట్లాడుతూ ..ఒక సామాన్య కుటుంబం నుండి ఎదిగి రాజకీయ నాయకుడై పదివికే వన్నె తెచ్చిన, ప్రజల కష్ట, సుఖాలు తెలిసిన మహా మేధావి అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చెదరని ముద్ర వేసుకున్నారని అన్నారు.సమాజ సేవలో భాగంగా నక్సల్స్ ప్రభావిత మారుమూల ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి సారించి ముందుకు కదిలిన శ్రీపాదరావును 1999 ఏప్రిల్ 13న మహదేవపూర్ మండలం అన్నారం సమీపంలో అప్పటి పీపుల్స్ వార్ నక్సలైట్లు ఆయనను హత్య చేయడం విషాదకరమైన ఘటన అని అన్నారు. కార్యక్రమంలో అడిషన్ డీసీపీ ఏఆర్ కుమారస్వామి, ఆర్ ఐలు అప్పలనాయుడు, శ్రీశైలం, సురేష్ పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :
బోనకల్ మండలం ఆలపాడు గ్రామానికి చెందిన బుంగ లక్ష్మయ్య కుమారుని వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను

ఆశీర్వదించిన మాజీ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు అనంతరం ఎర్రుపాలెం మండలం గుంటుపల్లి గోపారం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మందడపు మురళి కుమార్తె అన్నప్రాసన కార్యక్రమానికి హాజరై చిరంజీవిని ఆశీర్వదించినారు. అనంతరం భీమవరం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోట సంజీవరావు కుమారుడు ప్రమాదవశాత్తు గాయపడగ పరామర్శించడం జరిగినది మరియు కోట సుధాకర్ గారి తండ్రిగారి దశదినకర్మకు హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించటం జరిగినది.ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ సర్పంచ్ కోటా శ్రీనివాసరావు మాజీ ఎంపీటీసీ సంక్రాంతి కృష్ణారావు పారా ప్రసాదు తెల్లబోయిన నాగేశ్వరరావు గద్దల వెంకటేశ్వర్లు టిఆర్ఎస్ గ్రామస్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు అంబులెన్సు డ్రైవర్లకు అండగా ఐఎన్టియుసి

ఇల్లందు, మార్చి 2, ప్రజాజ్యోతి:
సింగరేణి సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్టు అంబులెన్సు డ్రైవర్లకు ఐఎన్టియుసి అండగా ఉంటుందని ఐఎన్టియుసి ఇల్లందు ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, ఇల్లందు ఏరియా సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్

అండ్ ఔట్ సోర్సింగ్ లేబర్ యూనియన్ ఇంచార్జ్, ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ జనరల్ సెక్రటరీ గోచికొండ సత్యనారాయణలు స్పష్టం చేశారు. ఆదివారం ఇల్లందు ఏరియా హాస్పిటల్ లో కాంట్రాక్టు అంబులెన్స్ డ్రైవర్లు సుమారు 8 మంది ఐఎన్టియుసి లో చేరగా వారికి కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్, కనీస వేతనాల సలహా బోర్డు చైర్మన్ బి. జనక్ ప్రసాద్ కార్మికులకు చేస్తున్న మంచి పనులు, వారికి రావాల్సిన హక్కులు, జీతభత్యాలు, సీఎంపీఎఫ్ డబ్బులు కటింగ్ వంటి పనులను కాంట్రాక్టు కార్మికులకు చేస్తున్నారని, వీటికి ఆకర్షితులై సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్సింగ్ లేబర్ యూనియన్ లో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మయ్య, దినేష్, వేణుగోపాల్, మహేష్, రాజు, రాజేష్, రవి, హాస్పిటల్ పిట్ సెక్రటరీ పి. కృష్ణ మూర్తి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్

భద్రాచలం, మార్చి 2 (ప్రజాజ్యోతి) :
భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం తెలిపారు. ఈ గిరిజన దర్బార్ 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో జరుగుతుందని, అన్నిశాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు.

గిరిజనులు వారి సమస్యలకు సంబంధించి అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందజేయాలని తెలిపారు.

వధూవరులను ఆశీర్వదించిన యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పిప్పరి గణేష్

రామారెడ్డి మార్చ్ 02 (ప్రజా జ్యోతి):

మండల కేంద్రంలో వివాహ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు పిప్పరీ గణేష్ , రామారెడ్డి మండల ఏఈఓ రాకేష్ , భానుప్రసాద్ , వంశీ , లక్ష్మణ్ తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

సిటీ బస్సుల్లో క్యూ ఆర్ కోడ్ స్కానింగ్‌తో ప్రయాణం

మొదటిపేజీ తరువాయి..

ప్రాబ్లెమ్స్ వస్తూ ఉంటాయి. వీటన్నింటికీ విరుగుడుగా సిటీ ఆర్టీసీ బస్సుల్లో ఆన్లైన్ టికెటింగ్ విధానాన్ని తీసుకొస్తున్నట్లు ఆర్టీసీ ప్రకటించింది.ప్యాసింజర్లకు, కండక్టర్లకు మధ్య చిల్లర గొడవలకు స్వస్తి పలికేందుకు ఈ కీలక నిర్ణయం తీసుకుంది. సిటీ బస్సుల్లో క్యూ ఆర్ కోడ్ స్కానింగ్ తో ప్రయాణం చేయవచ్చునని తాజా ప్రకటనలో

తెలిపింది. ఇక నుంచి యూపీఐ పేమెంట్స్ ద్వారా ఆర్టీసీ బస్సుల్లో టికెట్ తీసుకునే వెసులుబాటు కల్పిస్తున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఆటోమేటిక్ ఫేర్ కలెక్షన్ సిస్టంలో భాగంగా ఆన్లైన్ టికెటింగ్ తీసుకొచ్చామంటున్నారు. త్వరలోనే మరిన్ని ఆన్లైన్ సేవలు అందుబాటులోకి వస్తాయనీ అధికారులు తెలిపారు. చేతిలో చిల్లి గవ్వ లేకుండా కూడా ఇక నుంచి ఆర్టీసీ బస్సుల్లో తిరగొచ్చని తెలిపింది. అలా అని అకౌంట్లో డబ్బులు ఉండాల్సిందే. దీంతో చిల్లర లేదని ప్రయాణం మధ్యలో బస్సు నుంచి దింపే పరిస్థితి నుంచి ప్రయాణికులకు విముక్తి లభించనుంది.

ఉగాది నుంచి గద్దర్ అవార్డులు

మొదటిపేజీ తరువాయి..

ఇవ్వాలని సంకల్పించిదని ఆయన తెలిపారు. అనంతరం తెలంగాణ సంగీత నాటక అకాడమీ వారు మల్లు భట్టివిక్రమార్కతో సహా మంత్రులను సన్మానించారు. ఫిలిం అవార్డులతో పాటు సంగీత నాటక అకాడమీలో ఉన్నటువంటి వారందిరినీ ప్రోత్సహించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా నాటక పోటీలను పెట్టి వారికి కూడా అవార్డులను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆ భగవంతుడు మీకు ప్రసాదించినటువంటి ఈ గొప్పకళను ప్రజలకు అందిస్తూ మీరు ప్రముఖంగా వెలుగొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.

మయావతి సంచలన నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

రాజకీయాల్లో కూడా చర్చనీయాంశంగా మారింది. ఆదివారం లక్నోలో జరిగిన అఖిల భారత పార్టీ సమావేశంలో బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి మాట్లాడుతూ.. తాను బతికి ఉన్నంత వరకు పార్టీలో తన వారసుడు ఎవరూ ఉండరని ప్రకటించారు.

అలాగే తన మేనల్లుడు ఆకాష్ ఆనంద్‌ను బీఎస్పీ జాతీయ సమన్వయకర్త పదవి నుంచి తప్పిస్తున్నట్లు ప్రకటించారు. పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ రాజ్యసభ ఎంపీ, ఆకాష్ ఆనంద్ మామ అయిన అశోక్ సిద్ధార్థ్‌ను పార్టీ నుంచి బహిష్కరించిన కొద్ది రోజులకే ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆకాష్ ఆనంద్ రాజకీయ జీవితాన్ని అతని మామ ప్రభావితం చేశారని, అతను ఇప్పటికీ తన కుమార్తె, ఆకాష్ ఆనంద్ భార్య ప్రగ్య ద్వారా అతనిపై ప్రభావం చూపుతున్నాడని ఆమె పేర్కొన్నారు. ఆకాశ్ ఆనంద్‌ను తొలగించి ఆ స్థానంలో.. రాజ్యసభ ఎంపీ రాంజీ గౌతమ్‌ను బీఎస్పీ జాతీయ సమన్వయకర్తగా తిరిగి నియమించారు, ఆయన 2019 వరకు ఆ పదవిలో కొనసాగిన విషయం తెలిసిందే. ఆయనతో పాటు మాయావతి తమ్ముడు ఆనంద్ కుమార్ కూడా పార్టీ జాతీయ సమన్వయకర్తగా నియమితులయ్యారు. ఈ నిర్ణయాన్ని కూడా మాయావతి ప్రకటించారు.ఆకాష్ ఆనంద్‌ను తన బాధ్యతల నుండి తొలగించడం ఇది రెండోసారి. మొదటి సారి గత ఏడాది మేలో, లోక్‌సభ ఎన్నికల సమయంలో తొలగిస్తే, ఇప్పుడు మరోసారి తప్పించారు. మాయావతి మాట్లాడుతూ.. ఉత్తరప్రదేశ్ బహుజన సమాజం అభివృద్ధి, రాష్ట్ర పురోగతికే కాకుండా మొత్తం దేశ పురోగతికి అవసరమని మాయావతి నొక్కిచెప్పారు. బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్ జయంతి వేడుకల ప్రణాళికలను కూడా ఆమె వివరించారు. కాన్షీరామ్ సూత్రాల గురించి మాట్లాడుతూ, కుటుంబ సభ్యులు పార్టీలో పనిచేయడాన్ని ఆయన ఎప్పుడూ వ్యతిరేకించలేదని, పార్టీకి లేదా ఉద్యమానికి హాని కలిగించడానికి వారిలో ఎవరైనా తన పేరును దుర్వినియోగం చేస్తే, వారిని వెంటనే తొలగిస్తానని ఆయన స్పష్టంగా చెప్పారని పేర్కొన్నారు.అశోక్ సిద్ధార్థ్ పార్టీలోనే విభజనకు కారణమయ్యారని, బీఎస్పీ సంస్థాగత బలాన్ని బలహీనపరిచే వర్గాలను సృష్టించారని మాయావతి ఆరోపించారు. ఇక ఆకాష్ ఆనంద్ పై అతని మామ ప్రభావం చూపే అవకాశం ఉన్నందున, అతని తొలగింపు తప్పనిసరి చర్య అని ఆమె వివరించింది. పార్టీ నాయకత్వాన్ని స్థిరీకరించడానికి, బీఎస్పీ జాతీయ ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్న ఆనంద్ కుమార్ ఇప్పుడు జాతీయ సమన్వయకర్త పాత్రను కూడా చేపడతారని మాయావతి ప్రకటించారు. అదనంగా, పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడానికి రాజ్యసభ ఎంపీ రాంజీ గౌతమ్‌ను జాతీయ సమన్వయకర్తగా నియమించారు. పార్టీ వ్యవహారాలను నిర్వహించడంలో ఆనంద్ కుమార్ సామర్థ్యంపై మాయావతి విశ్వాసం వ్యక్తం చేశారు, ఆయన తనను ఎప్పుడూ నిరాశపరచలేదని, బీఎస్పీ లక్ష్యానికి విధేయుడిగా ఉన్నారని అన్నారు.

ఎట్టి పరిస్థితుల్లోనూ రెస్క్యూ ఆపరేషన్ ఆపకండి

మొదటిపేజీ తరువాయి..

సొరంగంలో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా చర్యలు చేపట్టాలని బృందాలకు తెలిపారు. అదేవిధంగా టిబిఎం మెషిన్ పూర్తిగా ధ్వంసం అయిందా, దాని విడిభాగాలను ఎలా బయటికి తెస్తున్నారు, కన్వేరా బెల్టు రిపేర్ త్వర తగిన చేయాలని సహాయక చర్యలు ఏ విధంగా చేస్తున్నారు. రెస్యూలో పురోగతి

సాధించాలన్నారు. ఈ రిస్క్ ఆపరేషన్లలో నిపుణులు కలిగి ఉన్న ఏజెన్సీలను పిలిపించుకోవాలని ఉన్నత అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మంత్రులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలకు నాలుగువేల క్యూసెక్కులతో నీళ్లతో సొరంగం మార్గాన 30 టీఎంసీల గ్రావిటీ ద్వారా వచ్చే విధంగా త్వరగా సొరంగం పనులు పూర్తి చేసి చేసి నల్గొండ ఉమ్మడి జిల్లాకు త్రాగునీళ్లు సాగునీళ్లు అందించడమే ఏకైక లక్ష్యంగా, ఫ్లోరైడ్ భూతాన్ని తరిమికొట్టే విధంగా పనులు ప్రారంభించగా విపత్తు వల్ల సొరంగం కూలిపోవడం దురదృష్టకరమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కానీ విపత్తు సమయంలో రాజకీయాలకు అతీతంగా ప్రతిపక్షాలు సూచనలు ఇవ్వకుండా, ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నాలు మానుకోవాలని ఆయన హితవు పలికారు. సొరంగంలోపల మృతదేహాల గుర్తింపు పూర్తిగా కొలిక్కి రాలేదని, సొరంగం లోపల రిస్క్ కొనసాగుతుందని పూర్తి సమాచారం మేరకు ప్రభుత్వ పరంగా ప్రకటిస్తామని సీఎం రేవంత్ రెడ్డి మీడియా ద్వారా తెలిపారు. దేశం నుంచి తెలంగాణ రాష్ట్రంలో వచ్చిన కార్మికులకు ఉన్నత ఉద్యోగులకు మృతుల కుటుంబాలకు, సమయ సందర్భం బట్టి అన్ని విధాలుగా ప్రభుత్వపరంగా ఆదుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఘటన జరిగి 11 రోజులు అయితున్న కేవలం పనుల్లో అంతరాయం ఏర్పడుతుందని సెక్యూరిటీ పరంగా ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తుందని తద్వారా సంఘటన స్థలానికి రాలేదని పేర్కొన్నారు. దానికి ప్రతిపక్షాల నాయకులు ముఖ్యమంత్రి రాలేదని రాద్ధాంతం చేయడం సరైనది కాదని దుయ్యబట్టారు, ఇదే ఎస్ఎల్బీసి విద్యుత్ లెఫ్ట్ కెనాల్ లో సంఘటన జరిగినప్పుడు హరీష్ రావు ఎక్కడ ఉన్నాడని సీఎం రేవంత్ రెడ్డి మీడియా ద్వారా ప్రశ్నించారు. భవిష్యత్తులో టన్నెల్లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా దేశంలోని రెస్క్ ఏజెన్సీల ద్వారా సహాయ సహకారాలు తీసుకుంటామని, సొరంగంలో మళ్ళీ ఎలాంటి ప్రాణహాని జరగకుండా, చర్యలు చేపట్టి ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆర్మీలో పనిచేశారని ఆయన నాకన్నా ఎక్స్పర్ట్ అని దేశంలోనే అన్ని ఏజెన్సీలలో మాట్లాడి ఘటన జరిగిన వెంబడి సొరంగంలో సహాయక చర్యలు చేపట్టారని ఈ సందర్భంగా వివరించారు. ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఏజెన్సీ లో ఉన్న అధికారులు నిపుణులు కలెక్టర్, ఎస్పీ తదితరులు ఉన్నారు

ఈనెల 6న మంత్రివర్గ సమావేశం

మొదటిపేజీ తరువాయి..

కూడా ఈ సమావేశంలో సమీక్షించనున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసిన తర్వాత ఇందిరమ్మ ఇండ్లకు ఆర్థిక సాయం, కొత్త రేషన్ కార్డుల పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలపై కూడా కేబినెట్ చర్చించనుంది. ఈ నెలలోనే లబ్దిదారులను ఫైనల్ చేయాలని రేవంత్ సర్కార్ యోచిస్తోంది.ప్రస్తుత రాజకీయ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర బడ్జెట్ సమావేశాలను ఈ నెల రెండో వారంలో నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోంది. పార్లమెంట్ సమావేశాలు ఈ నెల 10న ప్రారంభం కానుండటంతో, అసెంబ్లీ సమావేశాలను అంతకు ముందే నిర్వహించాలా లేదా అదే సమయంలో ప్రారంభించాలా అనే అంశంపై నిర్ణయం తీసుకోనున్నారు.అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల బిల్లులను ఆమోదించిన తర్వాత, ప్రధాని మోదీని కలిసి రాజ్యాంగంలోని షెడ్యూల్ 9లో తెలంగాణ బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని చేర్చాలని కోరేలా ప్రణాళిక సిద్ధమవుతోంది.ఈ ప్రక్రియలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా భాగస్వామ్యం కావచ్చనే సమాచారం. కేంద్ర ప్రభుత్వంతో చర్చల అనంతరం, ఈ నెల రెండో వారంలో రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ కేబినెట్ సమావేశం ద్వారా తెలంగాణ రాజకీయ భవిష్యత్తుపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

వీహెచ్ ఇంట్లో మీటింగ్!

కాంగ్రెస్ హై కమండ్ సీరియస్

కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ ఇంట్లో మున్నూరు కాపు నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో మున్నూరు కాపు నేతలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదనే అసంతృప్తి వ్యక్తం చేశారు. వీహెచ్ ఇంట్లో భేటీకి కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ కీలక నేతలు హాజరయ్యారు. కులగణన చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతగా సభ పెడదామని విప్ ఆది శ్రీనివాస్ ప్రతిపాదించారు. కుల గణన సరిగ్గా చేయలేదు.. మన సంఖ్యను తగ్గించారు అనే అభిప్రాయాన్ని కొందరు నేతలు వ్యక్తం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్‌లో కాపులకు దక్కిన ప్రాధాన్యత కాంగ్రెస్‌లో కరువైందని అన్నారు. మున్నూరు కాపులు మంత్రి వర్గంలో లేక పోవడం ఇదే మొదటి సారి. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ మున్నూరుకాపు నేతలకు కీలక పదవులు ఇచ్చింది. అంతే విధేయతతో పనిచేశామని నేతలు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత కేసీఆర్ కూడా మున్నూరు కాపులు అవసరాన్ని గుర్తించారని, రెండు సార్లు మంత్రి వర్గంలో తీసుకున్నారని తెలిపారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలుగా నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించారని పేర్కొన్నారు. బీజేపీ కూడా మున్నూరు కాపు నేతలకు ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ నుండి దక్కినన్ని ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లు.. కాంగ్రెస్ నుండి రాలేదు. నామినేటెడ్ పోస్టుల్లో అన్యాయం జరుగుతోందని నేతలు అసహనం వ్యక్తం చేశారు. మున్నూరు కాపులను అసలు పరిగణనలోకి తీసుకోవడం లేదనే అభిప్రాయం నేతలు వ్యక్తం చేశారు. డి.శ్రీనివాస్, కేకే, వీహెచ్, పొన్నాలకు దక్కిన స్థాయి నేడు కాంగ్రెస్‌లో లేదని అసంతృప్తిగా ఉన్నారు. ఓ సామాజిక వర్గం మన మీద కుట్రలే కాదు.. దాడి చేసినంత పని చేస్తోందన్నారు. మన ప్రాధాన్యత తగ్గిస్తే.. మనం కూడా తగ్గించడం అనివార్యమన్నారు నేతలు. మరోవైపు.. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సస్పెండ్ అంశం పై కూడా చర్చ జరిగింది. ఎమ్మెల్సీ మల్లన్న ఎత్తుకున్న నినాదం కరక్టే కానీ పార్టీ లైన్‌కు కట్టుబడి ఉండాలి, ఒక బీసీ నేతపైనే కాదు, పార్టీ లైన్ దాటిన ఇతర నేతలపై కూడా ఇదే రకమైన చర్యలు ఉండాలని నేతలు అభిప్రాయపడ్డారు. కృతజ్ఞత సభకు బదులు.. మున్నూరు కాపుల భారీ బహిరంగ సభ నిర్వహించాలని నేతలు నిర్ణయం తీసుకున్నారు.అయితే ఈ మీటింగ్ పై కాంగ్రెస్ హైకమండ్ సీరియస్ అయింది.

ఉత్తరాఖండ్‌లో సంభవించిన హిమపాతం

మొదటిపేజీ తరువాయి..

కాపాడేందుకు %ఖూ%లు, రాడార్లను రంగంలోకి దించారు. అయితే ప్రతికూల వాతావరణం అడ్డంకిగా మారింది.మంచుదిబ్బల్లో చిక్కుకుపోయిన 55 మంది కార్మికుల్లో ఇప్పటి వరకు 50 మందిని కాపాడారు. మిగిలిన ఐదుగురిలో ఒకరు లీవ్‌లో ఉన్నారని అతను క్షేమంగా ఇంటి వద్దే ఉన్నట్టుగా తెలిసింది. దీంతో గల్లంతైన వారి సంఖ్య నాలుగుకి చేరింది. వారికోసం రెస్యూ బృందాలు సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. అవలాంచ్ వచ్చిన ప్రాంతంలో భారీగా మంచు చరియలు విరిగిపడుతుండటంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోంది. ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి ఘటనాస్థలంలో సహాయకచర్యలను పర్యవేక్షిస్తున్నారు. మరో ఐదుగురిని కాపాడేందుకు విశ్వప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇండో టిబెటన్ బార్డర్ పోలీసులు, సైనిక దళాలు రెస్యూ కార్యకలాపాల్లో నిమగ్నమయ్యాయి. మంచులో చిక్కుకుపోయిన కార్మికులను బయటకు తీసుకొచ్చిన వెంటనే వారిని హెలికాప్టర్లలో రిషికేశ్ ఎయిమ్స్ ఆస్పత్రికి తరలిస్తున్నారు. సహాయ చర్యలు జరుగుతున్న తీరును ప్రధాని మోదీ కూడా అడిగి తెలుసుకున్నారు. సీఎం పుష్కర్ సింగ్ ధామితో ఆయన మాట్లాడారు. కార్మికులను కాపాడేందుకు కేంద్రం నుంచి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

పుట్టినిల్లు మనుగడకై కార్మిక సంఘాల ఆరాటం!

మొదటిపేజీ తరువాయి..

అనుమతి రావడం జరిగింది. అప్పటి నుంచి ఇప్పటివరకు ఎలాంటి అనుమతులు, కనీసం ప్రస్తావన కూడా రాని పరిస్థితి. దీనిని బట్టి చూస్తే ఇల్లందు ఏరియా మనుగడ పట్ల సింగరేణి అధికారులకు పట్టింపు లేకపోవడం వల్లనే ఆ దిశగా ముందుకు సాగడం లేదని కార్మికులు ఆరోపిస్తున్నారు. ఇక ఇల్లందు ఏరియా కనుమరుగు కావద్దని ఇటు గుర్తింపు, అటు ప్రాతినిధ్య

సంఘాలు ఆరాటంగా ఉన్నాయి. ఎలాగైనా సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లందుకు పూర్వ వైభవం తీసుకురావాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఈ నెల 1న ఇల్లందుకు వచ్చిన సింగరేణి డైరెక్టర్ (పి అండ్ పి) కు వేర్వేరుగా వినతి పత్రాలను ఇవ్వడం జరిగింది. ఎలాగైనా ఇల్లందు ఏరియాను కాపాడాలని, జెకె 5 ఓసిని బంద్ చేస్తే కార్మికులు ఇబ్బందులు పడే పరిస్థితులు ఉన్నాయని, జెకె 5 ఓసిలో మరికొంత బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని, వాటిని సైతం వెలికి తీయాలని కోరుతున్నారు. అదేవిదంగా పూసపల్లి ఓసి ప్రాజెక్ట్ పనులను కాలయాపన చేయకుండా త్వరితగతిన ప్రారంభించాలని పేర్కొంటున్నారు. అలా కాకుండా ఇదే వైఖరి అవలంబిస్తే తమ సంఘాల అగ్ర నాయకులతో కలిసి సంస్థ సి అండ్ యండి, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులను కలిసేందుకు సిద్ధమైనట్లు సమాచారం. జెకె 5 ఓసీని బంద్ చేసి అందులో పని చేస్తున్న కార్మికులను ఇతర ఏరియాలకు బదిలీ చేయాలని యాజమాన్యం చూస్తుందని, అలా చేస్తే ఊరుకోమని ఆ సంఘ నేతలు స్పష్టం చేస్తున్నారు. ఎలాగైనా సరే ఎన్ని ఆందోళనలు, పోరాటాలు చేసైనా సరే ఇల్లందు ఏరియాను కాపాడుకుంటామని సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తుంది. సింగరేణిలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు ఇల్లందు ఏరియా మనుగడ కాపాడుతూ, పూర్వ వైభవం కోసం కృషి చేయడం కొంత శుభపరిణామం అయినప్పటికీ మిగిలిన కార్మిక సంఘాలు సైతం వారి కార్యాచరణ రూపొందించి ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కార్మికులు కోరుతున్నారు. సింగరేణి భవిష్యత్ కోసం యాజమాన్యం ఎలా స్పందిస్తుందో, ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనన్న ఉత్కంఠ కార్మికుల్లో నెలకొంది. ఇల్లందు మనుగడ ఉంటుందా లేక కనుమరుగు అవుతుందా అనేది తెలియాలంటే మరి కొన్ని రోజులు వేచి ఉండాల్సిందే.

రెండున్నర సంవత్సరాల్లో మామునూరు విమానాశ్రయం పూర్తి చేస్తాం

మొదటిపేజీ తరువాయి..

1981 వరకూ అక్కడ ఏదో ఒక కార్యకలాపం జరుగుతూ ఉండేది అని ఆయన అన్నారు. చిన్న చిన్న నగరాల్లోనూ విమానాశ్రయాలు ఏర్పాటు చేశామని, నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక విమానయాన రంగంలో ఓ విప్లవం మొదలైందని తెలిపారు. గత పదేళ్లలో దేశంలో విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి 150కి పెరిగిందని చెప్పారు. చిన్న నగరాల్లోనూ విమానాశ్రయాలు ఏర్పాటు చేశామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. మామునూరు విమానాశ్రయం క్లియరెన్స్ రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ అని తెలిపారు. వరంగల్ వంటి పెద్ద నగరంలో విమానాశ్రయం విషయంలో గతంలో అడుగులు ముందుకు పడలేదని, ఇప్పుడది నెరవేరిందని అన్నారు. విమానాశ్రయం ఏర్పాటుకు 2800 మీటర్ల రన్వే అవసరం. 280 ఎకరాలు అదనంగా భూసేకరణ అవసరమని కేంద్రం నుంచి ప్రతిపాదనలు పంపాం. రాష్ట్ర ప్రభుత్వం త్వరగా భూసేకరణ చేస్తే విమానాశ్రయం పనులు వేగవంతం అవుతాయి. శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఎన్వోసీ తీసుకొని క్లియరెన్స్ ఇచ్చాం. భద్రాద్రి విమానాశ్రయం విషయంలో గతంలో ఒక స్థలాన్ని ప్రతిపాదించారు. గతంలో సూచించిన స్థలం అనువుగా లేదని , మరో స్థలం ప్రతిపాదించారు. భద్రాద్రి విషయంలో కొత్త స్థలంపై ఫీజిబులిటీని పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం" అని రామ్మోహన్ నాయుడు తెలిపారు. విమానాశ్రయం ఏర్పాటు వల్ల ఆ ప్రాంత రూపురేఖలు మారిపోతాయి. వరంగల్ లో టెక్టైల్స్ కి, విద్యా రంగం కి అపారమైన అవకాశాలు ఉన్నాయి. విమానశ్రేయ ఏర్పాటుతో ఆ ప్రాంత అభివృద్ధి వేగవంతం అవ్వనుందని మంత్రి అన్నారు.

వరంగల్ విమానాశ్రయాన్ని ఉడాన్ స్కీమ్ తో అనుసంధానం చేస్తూ.. కమర్షియల్ ఆపరేషన్స్ కు సంబంధించి అన్నిరకాలుగా సహాయ సహకారాలు అందించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి అన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, చరిత్రాత్మకమైన ఓరుగల్లు పట్టణానికి విమాన సేవలను ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందని, ఇందులో భాగంగానే.. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న వరంగల్ శివారులోని మామునూరు బ్రౌన్ ఫీల్డ్ విమానాశ్రయానికి కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపిందని అన్నారు. విమానాశ్రయం ఏర్పాటు వల్ల వరంగల్ లో ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని, వరంగల్ విమానాశ్రయం ఏర్పాటు తెలంగాణ ప్రజలకు ఉన్న చిరకాల కోరిక అని ఆయన అన్నారు. స్వాతంత్ర్యానికి ముందు దేశంలోనే అతిపెద్ద విమానాశ్రయంగా వరంగల్ (మామునూరు) ఎయిర్ పోర్టుకు గుర్తింపు ఉంది. అంతటి పురాతనమైన ఈ విమానాశ్రయానికి పునర్వైభవం కల్పించడం ద్వారా ఈ ప్రాంతంలో అభివృద్ధికి బాటలు వేయాలని కేంద్రప్రభుత్వం భావిస్తోంది. వరంగల్లుకు కాకతీయుల నాటి వైభవాన్ని కల్పించేందుకు చిత్తశుద్ధితో కృషిచేస్తోంది. ఇందుకు గాను గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ గారికి, విమానయాన శాఖ మంత్రి శ్రీ రామ్మోహన్ నాయుడు గారికి హృదయపూర్వకంగా ధన్యవాదములు తెలియజేస్తున్నాను.తెలంగాణలోని వరంగల్, భద్రాచలం, నిజామాబాద్, ఆదిలాబాద్ వంటి ద్వితీయశ్రేణి నగరాల్లో విమాన సదుపాయాలను కల్పించేందుకు మోదీ ప్రభుత్వం కృషిచేస్తోంది. పర్యాటకం, వాణిజ్యం కోసం వరంగల్‌తో అనుసంధానత కోసం వివిధ ఎయిర్‌లైన్స్ తోనూ చర్చలు ప్రారంభిస్తాం. ఈ మామునూరు విమానాశ్రయం పునర్వినియోగంలోకి తీసుకురావడం ద్వారా.. వరంగల్ చుట్టుపక్కల ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడనున్నాయని శ్రీ కిషన్ రెడ్డి అన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967